

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-5-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 92 పేజీలు: 12 వెల: 8.00


## డ్రాగన్ రహస్యాలు చెప్పండి

జిన్‌పింగ్ అసంతృప్తులకు యుఎస్‌ఎ ఆహ్వానం

## ఖండాంతర క్షిపణిని పరీక్షించిన పాక్

5లో

# అభివృద్ధిని అడ్డుకోలేరు




## అమరావతిని మూడేళ్లలో పూర్తి చేస్తాం

## అడ్డంకులు సృష్టించే వారు భంగపడాల్సిందే: సీఎం చంద్రబాబు

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి ఎవ్వరెన్ని అడ్డంకులు పెట్టేందుకు ప్రయత్నించిన వారు భంగపడాల్సిందేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిని ఎవ్వరు అడ్డుకోలేరన్నారు. సామాజిక మాధ్యమాలు వేదికగా ఆయన ప్రజలకు పలు అంశాలను వెల్లడించారు. అమరావతి పునర్ నిర్మాణ పనులకు ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేసారన్నారు. ఇక ఈ కార్యక్రమాలు ముందుకు సాగిపోతా యన్నారు. కచ్చితంగా మూడేళ్ళలో అమరావతి నిర్మాణం తొలిదశ పనులు పూర్తవుతాయన్నారు. ఏపీ అంటే ఆంధ్రప్రదేశ్, పోలవరం అన్నారు. వీటితో రాష్ట్రమం తటా అభివృద్ధికి కేంద్రీకరించి పనులు చేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభమయ్యాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సహకారంతో, కేంద్ర ప్రభుత్వ మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి చేస్తామన్నారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పామని గుర్తు చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నందున ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభించటంతో పాటు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. ప్రపంచం మెచ్చే నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. దశాబ్దం క్రితం ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతికి శంకుస్థాపన జరిగిం దన్న ఆయన గత ఐదేళ్ల విధ్వంస పాలనలో

>>2



శనివారం న్యూఢిల్లీలో అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో భేటీ అయిన ప్రధాని మోడీ

# మానవాళిని పీడిస్తున్న ఉగ్రవాదం

## అంగోలా అధ్యక్షుడితో భేటీలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 3:** ఉగ్రవాదం మానవాళిని పీడిస్తున్న అతిపెద్ద ముప్పు అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధానిమోడీ భేటీ అయ్యారు. తర్వాత వీరిద్దరూ కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోడీ ప్రస్తావించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడినేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆదేశానికి కృతజ్ఞతలు చెపుతున్నట్లు మోడీ చెప్పారు. ఉగ్రవాదులు వారికి మద్దతు ఇచ్చేవారిపైనా కఠినమైననిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నామని మోడీ పునరుద్ఘాటించారు. ఇటీవలే బీహార్‌లో కూడా మోడీ పహల్గాం దాడిప్రస్తావిస్తూ తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేసారు. ఉగ్రదాడి వెనక ఉన్నవారు, కుట్రలోభాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తామని అన్నారు. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి ట్రాక్‌చేసి శిక్షిస్తామని యావత్‌భారతీయులకు హామీ ఇస్తున్నట్లు చెప్పారు. గతనెల 22న జమ్ము కాశ్మీర్‌లోని అనంతనాగ్‌జిల్లా పహల్గాంవ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనికదుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతిసమీపంనుంచి కాల్పులుజరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు ఒక కాశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

### పాక్ దిగుమతులకు భారత్ ఝలక్

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌ను ఆర్థికంగా దెబ్బకొచ్చే చర్యలను భారత్ మరింత ముమ్మరం చేసింది. ఇప్పటికే

>>2

# అమరావతికి ఉజ్వల భవిష్యత్తు: ప్రధాని మోడీ

## రాష్ట్రానికి చోదక శక్తిగా రాజధానిని నిర్మిస్తాం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పునఃప్రారంభంపై ప్రధాని నరేంద్రమోడీ, ఏపీ సిఎం చంద్రబాబులు "ఎక్స్" వేదికగా ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోనేఇ నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగుపరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు. ఇక, ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సిఎం చంద్రబాబు ఎక్స్‌వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రం

>>2





## ప్రారంభమైన గ్రూప్-1 పరీక్షలు

**విజయవాడ, మే 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1(2023) ప్రధాన పరీక్షలు ప్రారంభమయ్యాయి. విశాఖ, విజయవాడ, తిరుపతి, అనంతపురంలోని 13 పరీక్షాకేంద్రాల్లో మొత్తం 4,496మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు. ఈ నెల 9 వరకు ప్రధాన పరీక్షలు జరుగుతాయి. పరీక్షా కేంద్రాలను ఏపీపీఎస్సీ చైర్మన్ అనూరాధ, కార్యదర్శి రాజాబాబు తనిఖీ చేశారు. ట్యాబ్ ద్వారా అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు అందచేస్తున్నట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి రాజాబాబు తెలిపారు. 87 శాతం మంది అభ్యర్థులు హాల్ టిక్కెట్లు డౌన్‌లోను చేసుకున్నారని చెప్పారు. విశాఖలో 1190, విజయవాడలో 1801, తిరుపతిలో 911, అనంతపురంలో 594 మంది చొప్పున అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. రోజూ ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇవి ఉంటాయి. పరీక్ష నిర్వహణ సమయం ముగిసే వరకు అభ్యర్థులను బయటకు పంపించరు. ఉదయం 8.30 నుండి

>>2

# త్వరలో ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైమెంట్ సిటీ



## రాష్ట్రానికి రావడంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్

### పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం: టూరిజం ఎండి ఆమ్రపాలి

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్2025లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా తమ సహకారాన్ని ప్రకటించినట్లు మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు తొలిసారి ఇండియాలో ప్రత్యేకించి ముంబయిలో జరుగుతున్న ప్రతిష్టాత్మక వేవ్స్ (ది వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్ టైన్‌మెంట్ సమ్మిట్) సమ్మిట్ 2025 లో ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ జరిగిందని తెలిపారు. ఈ ఎంవోయూ ద్వారా ఏపీకి వచ్చే సందర్శకులు లీనమయ్యేలా థీమ్ పార్క్ లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కోప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు కానున్నాయని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అంతేకాక ఉద్యోగ సృష్టి, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం మరియు డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు.

ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేష్ వియత్నాంలో ఉండటంతో పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు మరియు క్రియేటర్స్ ఇంక్ లండన్ చైర్మన్ సాజన్ రాజ్ కురుప్, హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ బోర్డు ప్రతినిధులు డేవిడ్ ఉంగర్, సీఈవో ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్, గ్లోబల్‌గేట్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం ఫైఫర్, నికోలస్ గ్రానాటినో చైర్మన్ నోవాక్వార్క్ లు ఈ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇటీవలే క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ప్రతినిధులు కొందరు వెలగపూడి సెక్రటేరియట్ లోని మంత్రి పేషీలో ఈ విషయంపై చర్చించారు. మంత్రి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలు మార్చు కున్నారు. వేవ్స్ రౌండ్‌టేబుల్ ను సందర్శించిన పలువురు ప్రముఖులు మరియు హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ నుండి కొంతమంది ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ రంగాల్లో ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే రూ. 300 కోట్ల కేంద్ర నిధులను రాబట్టారు.. పర్యాటక రంగంలో రూ. 1200 కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టి 8 ఎంవోయూలు కుదుర్చుకున్నారు. తద్వారా వేలాది సంఖ్యలో యువతకు ఉపాధి దక్కనుంది. తాజా ఒప్పందంతో మరింత మంది యువతకు ఉపాధి కలిగే అవకాశం ఉంది..

వియత్నాం పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ ఈ అంశంపై మాట్లాడుతూ క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో భాగస్వామ్యం అనేది రాష్ట్రాన్ని చలనచిత్ర, వినోద పర్యాటకం అభివృద్ధికి తాము చేసిన ప్రయత్నాలలో ఒక ఉత్తేజకరమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఈ అవగాహన ఒప్పందం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కంటే మించినదని పేర్కొన్నారు. ప్రతిభ, ఆవిష్కరణ, పర్యాటక అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించేందుకు ఇది దోహదపడనుందన్నారు. క్రియేటర్‌ల్యాండ్ ఏర్పాటు చేసే ప్రపంచ స్థాయి ప్రొడక్షన్ హబ్ ద్వారా వినోద ఆర్థిక వ్యవస్థ పెరగడమే గాక, థీమ్ పార్కులు, ప్రేక్షకులు లీనమయ్యేలా జోన్‌లు, ప్రపంచ ఉత్పత్తి కేంద్రాల ద్వారా సందర్శకుల అనుభవాలను కూడా మారుస్తుందన్నారు. ఈ సాంస్కృతిక, ఆర్థిక పరివర్తనకు నాయకత్వం వహిస్తుందన్నందుకు గర్వపడుతున్నా మన్నారు. ఈ సహకారం వైవిధ్యమైన, అధికనాణ్యత ఉత్పత్తికి తమ నిబద్ధతకు మద్దతు ఇస్తుందన్నారు. అత్యాధునిక సాంకేతికత మరియు అసాధారణమైన కంటెంట్‌తో నడిచే ఏవీజీసీ, వీఎఫ్‌ఎక్స్ సహా మీడియా మరియు వినోద రంగానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు.. డిజిటల్ వినోదంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడం, పరిశ్రమ మరియు వినియోగదారులతో మరింత అర్థవంతమైన మార్గాల్లో కనెక్ట్ అవ్వడం లక్ష్యంగా ఈ ఎంవోయూ కుదుర్చుకున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. వివరాలు పరిశీలిస్తే క్రియేటర్‌ల్యాండ్ 56 ఏళ్లల్లో రూ. 8000, 10,000 కోట్ల మధ్య పెట్టుబడులను ఆకర్షిస్తుందని అంచనా వేయబడింది. ఇది ఏఐ ఆధారిత రియల్ టైమ్ రెండరింగ్ మరియు వాల్యూమెట్రిక్ క్యాప్చర్ టెక్నాలజీ


>>2



## వంశీ బెయిల్ పిటీషన్ కొట్టి వేసిన హైకోర్టు

**విజయవాడ,మే 3,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీనేత వల్లభనేని వంశీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి, ధ్వంసం, కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్‌ను కులం పేరుతో దూషించిన కేసులో బెయిలు కోసం వంశీ దాఖలు చేసిన పిటీషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్‌ను అపహరించిన కేసులో వంశీ పాత్రపై ప్రాథమిక ఆధారాలున్నాయని స్పష్టం చేసింది. హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జున రావు తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించే ఆలోచన

>>2



## మూడు రోజుల్లో వర్షాలు

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల్లో వాతావరణ అనిశ్చితితో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని వాతావరణ విభాగం పేర్కొంది. పిడుగులతో పాటు గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇవాళ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వానలు పడొచ్చని చెప్పింది. మరోవైపు శుక్రవారం నాడు వైఎస్సార్ జిల్లా కమలాపురంలో 42, నంద్యాల జిల్లా గుల్లదుర్తిలో 41.7, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 41.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు శుక్రవారం పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని పలుచోట్ల శుక్రవారం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. తెల్లవారు జామున 3 నుంచి 5 గంటల వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతోపాటు బలమైన గాలులు వీయడంతో విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలాయి. పల్నాడు జిల్లా బెల్లంకొండలోని పలు వీధుల్లో చెట్లు కూలి కరెంట్

>>2



## రెండో రోజు కస్టడీకి రాజ్ కెసిరెడ్డి

**విజయవాడ, మే 3,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరపున అన్నీ తానై వ్యవహరించిన ప్రధాన నిందితుడు(ఎ1) రాజ్ కెసిరెడ్డిని సిట్ అధికారులు రెండో రోజు కస్టడీకి తీసుకున్నారు. వైద్యపరీక్షల నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయనను వారం రోజుల పాటు సిట్ కస్టడీకివ్వడంతో తొలి రోజైన శుక్రవారం 7 గంటల పాటు విచారించారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ప్రశ్నించారు. దర్యాప్తులో తేలిన అంశాల ఆధారం

>>2

# లడ్డూలకు జ్యూట్ బ్యాగ్‌ల భారం

## అధిక ధరలకు సంచులు కొనలేక భక్తుల అవస్థలు

## కొండపై ప్లాస్టిక్ రహిత కవర్లు నో స్టాక్





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** భక్తుల రద్దీకి అనుగుణంగా తిరుమలలో సౌకర్యాలు మెరుగు పడుతున్నా, శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత పవిత్రమైన లడ్డూలను భక్తులు సులభంగా తీసుకెళ్ళేందుకు అవసరమైన సంచులు అందుబాటులో లేకపోతున్నాయి. టిటిడి లడ్డూలకు కేవలం ఒక్క జనపనారతో తయారైన సంచులను మాత్రమే భక్తులకు అందుబాటులో ఉంచింది. ఈ సంచుల ధరలు అమాంతం సామాన్యభక్తులకు భారంగా మారింది. నాలుగురకాల ధరలతో లడ్డూలు పట్టేలా వివిధ సైజుల్లో బ్యాగ్‌లు విక్రయి స్తున్నారు. అయితే గత వారంరోజులుగా తిరు మలలో 10 లడ్డూలు సరిపడే, 15లడ్డూలు తీసు కెళ్ళే జనపనార సంచులు స్టాక్ లేకపోయాయి. దీంతో సామాన్యభక్తులు రెండు లడ్డూలకు కూడా 5లడ్డూలు పట్టే బ్యాగ్‌ను 28రూపాయలకు కొనుగోలుచేయాల్సి వస్తోంది. 10లడ్డూలు బ్యాగ్ 33 రూపాయలు, 15 లడ్డూలు పట్టే బ్యాగ్ 40 రూపాయలు, 25లడ్డూలు పట్టే బ్యాగ్ 55 రూపాయలు ధరగా నిర్ణయించి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం వారంరోజులుగా 10,15లడ్డూలు పట్టే బ్యాగ్‌లు నోస్టాక్ పేరుతో 10లడ్డూలకు కూడా 55రూపాయలు విలువైన బ్యాగ్‌లను భక్తులు తప్పనిసరిగా కొనుగోలుచేయడం భారంగా మారింది. అసలే వేసవిసెలవులు, తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. రోజుకు 70వేలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటున్నారు. ఒక్కో భక్తుడు 5లడ్డూలనుండి 10లడ్డూల వరకు కొనుగోలుచేసి తమవెంట తీసుకెళుతున్నారు. ఇప్పుడు బ్యాగ్‌లు భారంగా మారడంతో సామాన్యభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్లాస్టిక్ రహిత కవర్లు నోస్టాక్:** నాలుగు

>>2

4-5pg2exHMNWJQE.qxd:4-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1





శనివారం న్యూఢిల్లీలోని గాంధీ సమాధివద్ద నివాళి అర్పిస్తున్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సో దంపతులు

# మానవాళిని పీడిస్తున్న ఉగ్రవాదం

>> అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో గట్టి షాకిచ్చింది. ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొంది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతి ఉండదు. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర వాణిజ్య వెల్లడించింది. అయితే భారత్‌పాక్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ వాఘా సరిహద్దు. ఇప్పటికే దానిని భారత్ మూసివేసింది. 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి పాక్ నుంచి చాలావరకు దిగుమతులు తగ్గించుకుంది. పాక్ ఉత్పత్తులపై 200శాతం సుంకాన్ని భారత్ విధిస్తోంది. ఇక అప్పటి నుంచి కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దిగుమతి చేసుకుంటోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి పాక్‌కు 447.65 మిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అయ్యాయి. కానీ పాక్ నుంచి కేవలం 0.42 మిలియన్ డాలర్ల ఉత్పత్తులను మాత్రమే భారత్‌కు దిగుమతి అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్ జరుపుతున్న వాణిజ్యంలో ఇది కేవలం 0.1శాతం మాత్రమే. అయితే పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి భారత్ దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించగా పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది. దిగుమతులు, దిగుమతులపై ఆంక్షలు విధించిన గంటల్లో భారత్ ఆ దేశ మెయిల్స్, పార్శిళ్లపై కూడా నిషేధం విధించింది. పొరుగు దేశానికి మెయిల్, పార్శిళ్ల సేవలను భారత్ నిలిపివేసింది. వాయు, రోడ్డు మార్గాల ద్వారా జరిగే మెయిల్, పార్శిళ్ల సేవలను నిలిపివేసినట్లు ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర కమ్యూనికేషన్ పరిధిలోని తపాలా శాఖ ఈ ఉత్తర్వులను జారీ చేసింది భారత్ పాకిస్థాన్‌లమధ్య ఉన్న ఏకైక రవాణా మార్గం అట్టారి వాఘా సరిహద్దు. ఇప్పటికే మూసివేసారు. 2019లో కూడా పుల్వామా దాడితర్వాతనుంచి దాయాదినుంచి మనం చాలావరకూ దిగుమతులు తగ్గించాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు పండ్లు, నూనెగింజలు వంటివాటిని మాత్రమే దాయాదినుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దిగుమతులు స్వల్పమే అయినా పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతుల పైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహాలు, ఖనిజ ఇంధనాలు, నూనె ఉత్పత్తులు కొన్ని రకాల పిండిపదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతిచేసుకుంటోంది. ఇపుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతోపాక్‌లో అన్నిరంగాల పరిశ్రమలు కుదేలవుతాయి.అలాగే పాకిస్థాన్‌తో సముద్రరవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆదేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విదించింది. మర్చంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ పరిధిలో ఈనిర్ణయం ప్రకటించింది. ఈ ఆంక్షలు తక్షణమే అమలులోకి వస్తాయని వెల్లడించింది.అటు భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని ఆదేశించింది. ఇప్పటికే పాక్ విమానాలకు మనగగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

# వంశీ బెయిల్ పిటీషన్ కొట్టిన వేసిన హైకోర్టు

>> లో ఉన్నట్లు వంశీ న్యాయవాది తానికొండ చిరంజీవి ఈ రోజు తెలిపారు. వైకాంగ్రెస్‌పార్టీ నేత అప్పటి ఎంఎల్‌ఏ వంశీ అనుచరులు 2023 ఫిబ్రవరి20న గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి చేసి పలువురిని గాయపర్చి విధ్వంసం సృష్టించారు. పార్టీ కార్యాలయంలో విధుల్లో ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్‌ను కులం పేరుతో దుర్భాషలాడారు. పార్టీ కార్యాలయాన్ని అక్కడ ఉన్న వాహనాలను తగులబెట్టారు. ఈ ఘటనపై సత్యవర్ధనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండులో ఉన ్న వంశ్ర...విజయవాడ కోర్టులో వేసిన రెగ్యులర్ బెయిలు పిటీషన్‌ను న్యాయస్థానం కొట్టేసింది. దీంతో హైకోర్టులో బెయిలు పిటీషన్‌ను దాఖలు చేశారు. ఇటీవల ఇరువైపు వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేసిన న్యాయమూర్తి నిర్ణయం ప్రకటించారు. రికార్డులను పరిశీలిస్తూ సత్యవర్ధన్‌ను వంశీ,ఆయన అనుచరులు భయపెట్టి బ లవంతంగా కోర్టుకు తీసుకెళ్ళి కేసును ఉపసంహారించుకునేలా వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు స్పష్టమవుతోంది. వంశీపై ఆరోపణలకు బలం చేకూరేలా దర్యాప్తు సంస్థ ప్రాథమిక ఆధారాలను సేకరించింది. మరోవైపు దిగువ కోర్టు బెయిలు పిటీషన్‌ను కొట్టివేస్తూ, సాక్షులు ఇచ్చిన వాంగ్యూలాలను పరిశీలిస్తూ సత్యవర్ధన్‌ను అపహరించిన వ్యవహారంలో వంశీ పాత్ర ఉన్నట్లు ప్రాథమికంగా నిరూపణ అయిందని పేర్కొంది. సహ నిందితుల వాంగ్యూలాలు పోలీసు వాదనలకు బలం చేకూరుస్తున్నాయి. దర్యాప్తు కీలక దశలో ఉంది. అభియోగపత్రం దాఖలు చేయబోతున్నారు. ఈ దశలో వంశీకి బెయిలిస్తే దర్యాప్తుపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మళ్ళీ ఇదే తరహా నేరానికి పాల్పడే అవకాశం లేకపోలేదు. వంశీకి బెయిలిస్తే సాక్షులను ప్రభావితం చేయడం,సాక్ష్యాలను తారుమారు చేస్తారనే పోలీసుల వాదన సమర్థనీయంగా ఉంది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని బెయిలు పిటీషన్ కొట్టేస్తున్నాం.పరిస్థితుల్లో మార్పు చోటుచేసుకుంటే విజయవాడ సెషన్స్ కోర్టును వంశ్ర ఆశ్రయించవచ్చు అని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.మరో వైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న కైలా ఆదిలక్ష్మి, శివకుమార్, నీలం ప్రవీణ్‌కుమార్, రూతమ్మ, మహ్మద్ మౌలానా, జానీలకు షరతులతో కూడిన బెయిలును హైకోర్టు మంజూరు చేసింది.



# తొమ్మిదో రోజూ సరిహద్దుల్లో పాక్ కాల్పులు

**శ్రీనగర్, మే 3:** పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ సరిహద్దు వెంబడి మరోసారి కాల్పుల కలకలం కొనసాగుతోంది. పాకిస్థాన్ సైన్యం వరుసగా తొమ్మిదో రోజు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కవ్వింపులకు దిగింది. నియంత్రణ రేఖ వెంబడి మూడు సరిహద్దు జిల్లాల్లో పలు సెక్టార్లలో భారత సైన్యం పైకి కాల్పులు జరిపింది. దీనిని భారత్ సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టినట్లు సైనిక వర్గాలు తెలిపాయి.మే2 అర్ధరాత్రి జమ్ముకశ్మీర్‌లోని మూడు సరిహద్దు జిల్లాల్లో పలు సెక్టార్లలో పాకిస్థాన్ కాల్పులు జరిపింది. కుప్వారా, ఉరి, అఖ్నూర్ ఎదురుగా ఉన్న పాకిస్థాన్ ఆర్మీ పోస్టుల నుంచి కాల్పులు జరిపినట్లు సైనిక వర్గాలు పేర్కొన్నాయి. వీటికి భారత్ ఆర్మీ దళాలు వేగంగా స్పందించాయని ఓ అధికారి పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఏప్రిల్ 24 అర్ధరాత్రి నుంచి వరుసగా ప్రతిరోజూ పాక్ సైన్యం భారత దళాలపై ఎల్‌ఓసీ వెంబడి కాల్పులు జరుపుతున్నాయి. దీటుగా భారత్ ఆర్మీ బదులిస్తోంది. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలోనే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, పాక్ పౌరులు భారత్‌ను విడిచి వెళ్లాలని గడువు విధించడం వంటి చేసింది. ఈ చర్యలతో పాకిస్థాన్ అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేసింది. దీనిపై భారత్ కూడా దీటుగా స్పందించింది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని తాజాగా మూసివేసింది.

# అభివృద్ధిని అడ్డుకోలేరు

>> నలిగిపోయిందన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ ఆక్సి జన్ అందించారని కొనియాడారు. మరికొన్ని రోజులు సహ కారం అందిస్తే బలమైన ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీయే విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు హైదరాబద్, కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోందని తెలిపారు. మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని అందుకే అమరావతిని నిర్మిస్తున్నట్లు సీఎం వివరించారు రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడతామని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అనకాపల్లిలో ఆర్సె లార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీలు లక్ష కోట్లతో, ఎరైన్‌కో రామాయపట్నంలో పెట్టుబడులు పెడుతున్నాయని అన్నారు. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. విధ్వంస పాలన ముగిసి 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చింది. ప్రజలు ఏకపక్షంగా ఇచ్చిన తీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. ప్రజల ఆశీస్సు లతో నాలుగోసారి సీఎం అయ్యాను. కానీ ఆర్థికపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ఎలా బయటకు తీసుకురావాలన్న ఆలోచనలో ఉన్నప్పుడు కేంద్రం, వ్యక్తిగతంగా మోదీ ముందుకొచ్చి ఆపన్నహస్తం అందించారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని అక్కడి నుంచి బయటకు తీసుకొచ్చారు. కేంద్రం సహకారంతో 10 నెలల్లో అమరావతిని గాడినపెట్టాం. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం. ఈ రోజు వర్షం వస్తుందని అనుకున్నాం. మోదీ రావడంతో వర్షం కూడా వెనక్కి తగ్గింది. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో వాతావరణం అనుకూలించక ఏ ఒక్క కార్యక్రమం కూడా రద్దు అయిన దాఖలా లేదని మోదీ చెప్పారు. మంచి సంకల్పం ఉంటే ప్రకృతి కూడా సహకరిస్తుందనడానికి ఇదే నిదర్శనం. ప్రపంచస్థాయి సంస్థల ఏర్పాటుతో అమరావతి హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా ఉండబోతోంది.రాజధానిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం. ప్రతి పౌరుడూ ౼నా రాజధాని అమరావత్తి అని గర్వంగా చెప్పుకొనేలా నిర్మిస్తాం. రాజధానిలో 30 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు రూపొందించాం. నవ నగరాలు.. భూగర్భంలోనే విద్యుత్ ఇతరత్రా పైపులు వెళ్లేలా డిజైన్ చేశాం. ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని ప్రధాన నగరాలను అమరావతికి అనుసంధానం చేస్తాం. 5లక్షల మంది విద్యార్థులు అమరావతిలో చదువుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రధాని మోదీ ఇదే కోరారు.రాజధానిలో మంచివిద్యాసంస్థలను ఏర్పాటుచేసి భావితరాలను తీర్చిదిద్దండని సూచన చేశారు. దాన్ని ఆచరణలోపెడుతున్నాం.ఇప్పటికే చాలావిద్యాసంస్థలు వచ్చాయి. త్వరలో బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ ఆర్ఐ బిజినెస్ స్కూల్, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్,రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నాం. జపాన్ మియావాకీని ఆదర్శంగాతీసుకుని రాజధానిని పచ్చదనంతో ఆహ్లాదంగా తీర్చిదిద్దుతాం.

## అమరావతికి ఉజ్వల భవిష్యత్తు: ప్రధాని మోడీ

>> లోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజలకు,రాజధాని రైతులకు,కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి,అధికారులకు,మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళిన మీడియా,సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియచేస్తున్నానన్నారు. కాగా,ప్రజల సహకారంతో,కేంద్రం మద్దతుతో,పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా,రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజ ధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీనిచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నాని చంద్రబాబు వెల్లడించారు. మరో వైపు రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపి ప్రభుత్వం వేగవంతం చేస్తుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పున:ప్రారంభ కార్యక్రమం పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసిది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు కొనసా గిస్తున్నారు.ఇప్పటికే డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ మాట్లాడుతున్నారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్,హాఫీజ్ కాంట్రాక్టర్స్,ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేస్తున్నారు. ఆయా భవనాల డిజైన్లు మంత్రి,అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు.

## త్వరలో ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైమెంట్ సిటీ

>> లు, ఇమ్మర్సి వ్ థీమ్ పార్కులు, గేమింగ్ జోన్‌లు, ఎస్పోర్ట్స్ అరీనాలు, గ్లోబల్ సినిమా కో ప్రొడక్షన్ జోన్‌లు, వీఎఫ్ఎక్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, గేమింగ్ మరియు ఇమ్మర్సి వ్ స్టోరీ టెల్లింగ్‌లో యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్ ల్యాండ్ అకాడమీ ద్వారా ఆధారితమైన వర్చువల్ స్టూడియో కాంప్లెక్స్ ను రూపొందించడానికి ఉపయోగపడుతుంది.అంతేగాక ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని మిగిలిన ప్రాంతాల నుండి సృజనాత్మక మరియు సాంకేతిక డొమైన్‌లలో నైపుణ్యం, ఉపాధి అవకాశాలకు మార్గం కానుంది. అంతేగాక ఏఐ, ఆర్ అండ్ డీ, వీఎఫ్ఎక్స్, గేమింగ్ , వినోదం, టెక్, పర్యాటక రంగాలలో 1,50,000కు పైగా కొత్త ఉద్యోగాలను కల్పించేందుకు అవకాశం ఉంది. భారతదేశాన్ని తమ నిర్మాణ కేంద్రంగా మార్చుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా 20కి పైగా స్టూడియోలు నిర్మించేందుకు క్రియేటివ్ ల్యాండ్ చర్చలు జరుపుతోంది.

పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తున్నామన్నారు. తద్వారా రాష్ట్ర భవిష్యత్ కు పాటుపడుతున్నామన్నారు. వినోద మోలిక సదుపాయాలు, ప్రతిభ నైపుణ్యాలు, పర్యాటకం కలిసి జీవనోపాధిని సృష్టించడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంచడానికి , ప్రపంచ సృజనాత్మక పటంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫైల్‌ను పెంచడానికి ఇది ఒక సమగ్ర దృక్పథాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మోలిక సదుపాయాలు సమ్మిళిత వృద్ధిని ఎలా నడిపిస్తాయో చెప్పడానికి ఇది ఒక బ్లూప్రింట్‌గా తాము భావిస్తున్నామని ఆమె వివరించారు.

క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా వ్యవస్థాపకుడు, ఛైర్మన్ సాజన్ రాజ్ కురుప్ మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ అనేది ఒక గమ్యస్థానం మాత్రమే కాదు, ఇది ఒక సృజనాత్మక ఉద్యమంగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ యొక్క దార్శనిక నాయకత్వంతో చేతులు కలపడం ద్వారా తాము వినోదం, విద్య మరియు ఆవిష్కరణల భవిష్యత్తును నిర్మిస్తున్నామన్నారు. సందర్శకులు లీనమయ్యే అనుభవాల నుండి ఏఐ నేతృత్వంలోని కథ చెప్పడం వరకు, క్రియేటర్‌ల్యాండ్ సాంకేతికతను సంస్కృతితో, ప్రపంచ ప్రతిభను భారతీయ ఊహతో మిళితం చేస్తుందన్నారు. భారతదేశాన్ని వినోద మోలిక సదుపాయాలు మరియు ఐపీ సృష్టి యొక్క ప్రపంచ పటంలో ఉంచే దిశగా ఇది మా సమిష్టి అడుగన్నారు. ప్రపంచ కం టెంట్ పవర్‌హౌస్‌గా మారేదిశగా భారతదేశం ప్రయాణంలో ఈ సహకారం ఒక మైలు రాయిగా పేర్కొన్నారు. సాంకేతికత, సృజనాత్మకత,మోలిక సదుపాయాలను సమగ్రపరచడం ద్వారా వినోద మోలిక సదుపాయాలలో ప్రపంచ నాయకుడి స్థానంలో భారతదేశాన్ని నిలిపేందుకు ఇది ఒక అడుగు అన్నారు. భారతదేశాన్ని డిజిటల్ సృజనాత్మకత, ఉపాధి మరియు సాంస్కృతిక దౌత్యానికి కేంద్రంగా మార్చాలనే తమ ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ నాయకత్వం దోహదపడటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# లడ్డూలకు జ్యూట్ బ్యాగ్‌ల భారం

>> నెలల క్రిందట తిరుమలలో భక్తుల నుండి వచ్చిన అభిప్రాయాలు, ఫిర్యాదులతో జనపనార బ్యాగులు ధరలు అమాంతం అధికంగా ఉండటంతో మళ్ళీ భక్తులు ప్లాస్టిక్ రహిత సంచులు కోసం విజ్ఞప్తిచేశారు. ఈ ప్లాస్టిక్ రహిత సంచులు తీసుకెళ్ళేందుకు సులభంగా తక్కువ ధర ఉండటంతో అందరూ వాటిపై సుముఖంగానే ఉన్నారు. సామాన్యభక్తులకు కూడా అందుబాటు లో ఉండేలా ఈ ఒక్కోసంచి ధర 5రూపాయలుగా నిర్ణయించి విక్రయించారు. ఇప్పటికే లడ్డూలకోసం టిటిడి పలు రకాలుగా ప్రయోగాలను చేసింది. అయితే ఏవీ కూడా భక్తుల నుండి తగిన స్పందన లేకపోయింది. గతంలో లడ్డూప్రసాదాలకు జనపనార సంచులు 10రూపాయలు, 25రూపాయలవి విక్రయించేవారు. అయితే ఇవేవీ లడ్డూలకు అంత సంతృప్తికరంగా లేదనే అసంతృప్తి భక్తులు వ్యక్తంచేశారు. దీంతో మళ్ళీ టిటిడి ప్లాస్టిక్ రహిత కవర్లను వినియోగించేలా చర్యలు తీసుకుంది. పర్యావరణ హితంకోసం ప్రత్యేకంగా టిటిడి ఈ ప్లాస్టిక్ రహిత కవర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కవర్లు లడ్డూవితరణశాలలోని కౌంటర్లలో 5రూపాయలకే విక్రయించేవారు. గత నాలుగేళ్ళ క్రిందటే ప్లాస్టిక్ సంచుల నిషేధంలో లడ్డూలకు టిటిడి వినియోగించిన కవర్లను పూర్తిస్థాయిలో ఆపేశారు. అంతేగాక ఆ స్థానంలో కాగితపు సంచులను 5,10 లడ్డూలు పట్టేలా అందుబాటులో తీసుకువచ్చారు. ఈ సంచులు లడ్డూలు బరువు ఎక్కువ కావడంతో చిరిగిపోయి ,నీళ్ళతో తడిస్తే నాని లడ్డూలను తీసుకెళ్ళేందుకు భక్తులకు కష్టంగా మారింది. దీంతో వీటి సరఫరాను మూ డేళ్ళ క్రిందటే నిలిపివేసిన టిటిడి ,జనపనారతో తయారైన కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జ్యూట్ సంచులను లడ్డూ వితరణశాలలో భక్తులకు విక్ర౼యించారు. వీటి ధరలు అమాంతం 5లడ్డూ లసంచి 28 రూపాయలు,10లడ్డూల సంచి 33రూపాయలు, 15లడ్డూలు పట్టే సంచి 40రూపాయలు, 25 లడ్డూలు పట్టే సంచి ఏకంగా 55రూపాయలు ధరగా ఉంది.దీంతో సామాన్యభక్తులు 5లడ్డూలకు అంత ధరవెచ్చించి కొనలేకపోతున్నారు. భక్తులు లడ్డూలు తీసుకెళ్ళేందుకు తంటాలు పడుతున్నా ప్రస్తుత టిటిడి అధికారులు ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ పోటు విభాగం అధికారులు ప్లాస్టిక్ రహిత కవర్లను అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

## రెండో రోజు కస్టడీకి రాజ్ కెసిరెడ్డి

>> గా వివరాలు రాబట్టారు. చాలా ప్రశ్నలకు ఆయన తప్పించుకునే రీతిలో సమాధానా లిచ్చినా, తమ వద్దనున్న ఆధారాలు,కాల్‌డేటా రికార్డులు, సాక్షుల వాంగ్మూలాలు చూపించి ప్రశ్నించారు. అయితే తొలి రోజు విచారణకు రాజ్ కెసిరెడ్డి పూర్తి స్థాయిలో సహకరించనట్లు సమాచారం. ఇవాల్టి నుండి ఎ8గా ఉన్న చాణక్యను సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు.



# పహాల్గాంవ్ దాడిపై కేంద్రానికి ఎన్‌ఐఎ నివేదిక

**న్యూఢిల్లీ, మే 3:** జమ్ముకశ్మీర్‌లో ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ తన ప్రాథమిక నివేదికను కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించింది. దక్షిణ కశ్మీర్‌లోని అత్యంత సుందరమైన పర్యాటక ప్రదేశాల్లో ఒకటైన పహల్గాంను చూడడానికి వచ్చిన పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులు చేశారు. దీని వెనుక ఉన్నది పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అని భారత్ భావిస్తోంది. దీనికి పాకిస్థాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ పాక్ సైన్యం నుంచి పూర్తి మద్దతు ఉన్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. ఎన్ ఐఎ డైరెక్టర్ జనరల్ సదానంద్ ప్రత్యక్ష పర్యవేక్షణలో పహల్గాం ఉగ్రదాడి నివేదిక రూపొందించారు. దాదాపు 150 మంది సాక్షులు చెప్పిన సాక్ష్యాలు, దాడి జరిగిన రీతిని వివరించే త్రీడీ రీక్రియేషన్, ఘటనా స్థలంలో దొరికిన కాట్రిడ్జెస్, బాలిస్టిక్ విశ్లేషణలు సహా పలు ఆధారాలతో ఈ నివేదిక రూపొందించినట్లు, దీనిని అతిత్వరలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖను సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇది సరిహద్దు అవతల నుంచి సమన్వయంతో, పక్కా ప్రణాళికతో, చాలా జాగ్రత్తగా చేసిన ఉగ్రదాడి. ఉగ్రవాదులు బేతాబ్ లోయలో ముందుగానే ఆయుధాలను మోహరించారు. ఆ ప్రాంతంలోని ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చారు. వారికి నిఘా సమాచారాన్ని కూడా అందించారని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ సీనియర్ అధికారి తెలిపారు. పహల్గాం దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు పాక్ ఆక్రమిత కశ్మీర్ పీఓకేలో ఉన్న హ్యాండ్లర్స్‌తో సంప్రదింపులు కొనసాగించారు. అంతేకాదు ఇప్పటికీ వాళ్లు దక్షిణ కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాల్లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులకు సహకరిస్తున్న జాబితాను ఎన్ఐఏ రూపొంచింది. వారి నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేయడమే లక్ష్యంగా చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోంది.ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్ ఈ వారం స్వయంగా బైసరన్‌కు వెళ్లారు. దర్యాప్తు పరోగతి గురించి స్వయంగా పర్యవేక్షించారు. ఎన్‌ఏఐ బృందాలు ఫోరెన్సి క్ నిపుణుల సహాయంతో మరిన్ని సాక్ష్యాల కోసం ప్రయత్నిస్తోంది. అలాగే మరింత మంది సాక్ష్యాలను సేకరించేందుకు ప్రయత్నిస్తోంది.ఉగ్రదాడి జరిగిన విధానాన్ని , ఆ సంఘటనల క్రమాన్ని తెలుసుకునేందుకు ఎన్ఐఏ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ఉగ్రదాడి నుంచి బతికి బయటపడిన వ్యక్తుల వాగ్మూలాలను సేకరించడానికి అదనపు బృందాలను పంపించింది. అలాగే స్థానికులు, కీలక ప్రత్యక్ష సాక్షులను, ఫొటోగ్రాఫర్‌లను కూడా ఎన్ఐఏ ప్రశ్నిస్తోంది. పహల్గాం ఉగ్రదాడులకు పాల్పడినట్లు భావిస్తున్న ముగ్గురు అనుమానితుల స్కెచ్‌లను అధికారులు విడుదల చేశారు. వారిలో ఇద్దరు పాకిస్థానీయుల కాగా, ఒకరు భారత్‌లోని అనంత్‌నాగ్ జిల్లాకు చెందినవాడు. తల్హా భాయ్ అలీ భాయ్, హాషీమ్ ముసా పాక్‌కు చెందినవారు కాగా, ఆదిల్ హుస్సేన్ థోకర్ స్థానిక ఉగ్రవాది. ఈ ముగ్గురికి లష్కరే తోయిబాతో అనుబంధం ఉంది.ఈ ఉగ్రదాడికి సంబంధించి ప్రశ్నించేందుకు కశ్మీర్ లోయలో దాదాపు 2000 మందికి పైగా వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అంతేకాదు ఈ ఉగ్రవాదుల ఆచూకీ తెలిపిన వారికి రూ.20 లక్షల రివార్డ్‌ను పోలీసులు ప్రకటించారు.



# ఆస్ట్రేలియాలో సార్వత్రిక ఎన్నికలు

## స్విమ్‌సూట్ ఆఫర్‌తో పోటెత్తిన ఓటర్లు

**సిడ్నీ, మే 3:** ఆస్ట్రేలియాలో శనివారం సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఆదేశ ప్రజలను ద్రవ్యోల్బణం, ఇళ్లకొరత, వడ్డీరేట్లలో పెరుగుదల వంటి సమస్యలు వేధిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ వార్‌తో అవి తీవ్రం అయ్యాయి. ఈ తరుణంలో అక్కడిప్రజలు ఓటింగ్‌లోపాల్గొన్నారు. ప్రస్తుతం కౌంటింగ్ జరుగుతోంది. ప్రస్తుత ప్రధాని లేబర్‌పార్టీ నేత ఆంథోని అల్బనీస్‌వైపే మొగ్గుచూపిస్తోంది. అయితే ఎన్నికల వేళ స్విమ్‌సూట్స్, సాసేజ్‌ట్రండ్ అవుతున్నాయి. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన పలు వురు స్విమ్‌సూట్స్ ధరించిన దృశ్యాలు నెట్‌లో హాల్‌చల్‌చేసాయి. ఓటింగ్‌రోజున పాటించాల్సి న డ్రెస్‌కోడ్‌పై అక్కడ ఎలాంటి నిబంధనలు లేవు. గతంలో ఒడ్జీ స్మగ్లర్స్ అనే సంస్థ ఇచ్చిన ఆఫరే స్విమ్‌సూట్స్ ధరించడానికి కారణమైంది. అండర్‌వేర్‌లో ఓటేస్తూ ఫోటోదిగి సోషల్‌మీడియాలో షేర్‌చేస్తే తమ బ్రాండెడ్ స్విమ్‌వేర్‌ను ఉచితంగా ఇస్తామని గడచిన ఎన్నికల్లో ఆ సంస్థ ప్రకటించింది.ఈ ఆఫర్‌కోసం అనేకమంది రంగురంగుల అండర్‌వేర్‌లలో పోలింగ్‌కేంద్రాలకు వెళ్లి ఓటేసి ఆఫోటోలను హ్యాష్‌ట్యాగ్ స్మగ్లర్స్ డిసైడ్ అన్న ట్యాగ్‌తో పోస్టుచేసారు. ఈసారి కూడా పలువురు ఫాలో అయ్యారు. ఇక అక్కడ ఎన్నికల రోజు పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ఓటర్లకు సాసేజ్ ఇస్తారు. దానిని డెమొక్రసీ సాసేజ్‌గా పిలుస్తారు. గ్రిల్‌చేసిన సాసేజ్‌ను ఒకబ్రెడ్‌ముక్కలో చుట్టి ఆనియన్స్, కెచప్‌తో గార్నిష్‌చేస్తారు. ఆస్ట్రేలియాతోపాటు విదేశాల్లో ఈ పోలింగ్‌లో పాల్గొనేవారికి వాటిని సర్వ్‌చేస్తారు. ఆదేశ ఎంబసీలతోపాటు అంటార్కిటి కాలోని రీసెర్చ్ స్టేషన్‌లోకూడా అందిసానతరు. ఈ ప్రక్రియ కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నారు. దేశంలోని పర్యాటకులు విదేశీ విద్యార్థులు ఎన్నికల రోజుల్లో సాసేజ్‌లను కొం టుంటారు. అది ఆస్ట్రేలియా సంస్కృతిలో గొప్ప అంశం అని భావిస్తున్నట్లు ఒక వెబ్‌సైట్ యాజ మాన్యం ప్రకటించింది. ఆదేశ దిగువసభకు 151స్థానాలుంటే ఓటర్ల సంఖ్య 18 మిలియన్లు, సెంటర్‌లెఫ్ట్ లేబర్‌పార్టీకి చెందిన అల్బనీస్ 2022నుంచి అధికారంలో ఉన్నారు. ప్రతిపక్షకూటమి నుంచి పీటర్‌డటన్ బరిలో నిలిచారు.

## ప్రారంభమైన గ్రూప్-1 పరీక్షలు

>> 9.30 గంటల్లోగా నిర్ధేశించిన పరీక్షా కేంద్రా ల్లోకి అభ్యర్థులు వెళ్ళాలి. ఆలస్యమైతే సహేతుక కారణాలు చూపితే 9.45 వరకు అనుమతిస్తారు. ఆ తర్వాత వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరు. గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాల్సి ఉంది.

## మూడు రోజుల్లో వర్షాలు

>> తీగలపై పడటంతో స్తంభాలు నేలకొరిగాయి. బెల్లంకొండ మండల వ్యాప్తంగా కరెంట్ సరఫరా నిలిచింది. రాజుపాలెం మండలంలోని పిడుగురాళ్ల సత్తెన పల్లి మధ్య ప్రధాన రహదారిపై చెట్లు విరిగి పడ్డాయి. సుమారు 3 గంటల పాటు రాకపోకలు నిలిచాయి. మాచాయపాలెం, కొత్తపాలెం మార్గాల్లోనూ చెట్లు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్నిచోట్ల ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది.

## వారం - వర్జ్యం

తేది : 04-05-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
సప్తమి ఉ.7.20
పుష్యమి మ.12.58
వర్జ్యం రా.2.22- తె.4.02
దు.సా.4.42-5.33
శుభసమయం : ఉ.6.40-7.20
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం:** ఇంటా బయటా కొద్దిపాటి సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వాహనసౌఖ్యం.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. బంధువుల తాకిడి పెరుగుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** ఉద్యోగాలు సామాన్యంగా ఉంటాయి.ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**సింహం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కన్య :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**తుల :** ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. సన్నిహితుల నుండి శుభఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** పనులలో విజయం సాధిస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తుసేకరణ.

**ధనుస్సు:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలతో హోదాలు, పదోన్నతులు పొందుతారు.

**మకరం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** కొన్ని పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి రావు.

**మీనం:** కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఉద్యోగాలలో స్థానమార్పులు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

04-05Pg3fS.qxd:04-05Pg3fS.qxd 1/1/02 8:03 AM Page 1



## అమరావతి అభివృద్ధి చెందడం తథ్యం: బిజెపి ఎమ్మెల్యేలు

**విజయవాడ మే3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐదేళ్ల వైకాపా పాలనలో అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని భాజపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి స్పష్టం చేశారు. మరో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజుతో కలిసి ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. అమరావతి పునఃప్రారంభ వేడుక విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఏపీని అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అమరావతి అభివృద్ధి చెందడం తథ్యమని విష్ణుకుమార్ రాజు తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు.

## అమరావతి పునర్నిర్మాణానికి నాంది పలకడం శుభపరిణామం: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,మే3 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేసిన ప్రజలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. అమరావతి పునర్నిర్మాణానికి నాంది పలకడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర విభజనతో రాజధాని విషయంలో వెనకబడి ఉన్నామని చెప్పారు. గత వైకాపా పాలకులు రాజధానిని నిర్వీర్యం చేశారని విమర్శించారు. అమరావతి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని రాజధానితో పాటు ప్రతి జిల్లా అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని వివరించారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లలా చూస్తున్నారు. రాష్ట్రంలో 11 ఎంఎస్‌ఎంఈ పార్కులు ప్రారంభించినట్లు చెప్పారు. మరో 39 పార్కుల ఏర్పాటుకు నిధులు సిద్ధం చేసినట్లు తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే కూటమి లక్ష్యమన్నారు. అమరావతి పునర్నిర్మాణం తెలుగుజాతికి ఆత్మవిశ్వాసాన్ని అందించిందని తెదేపా నేత ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాజధానికి అండగా ఉంటామన్న ప్రధాని వ్యాఖ్యలపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయని పేర్కొన్నారు. అమరావతిలో ఇకపై రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల హోరు వినిపిస్తుందని తెలిపారు. వచ్చే మూడేళ్లలో ప్రయోజనాలు ప్రజలకు దక్కుతాయని వివరించారు. రైతుల ఆనందబాష్పాల సాక్షిగా సభ విజయవంతమైందని పేర్కొన్నారు. జగన్ తన అహంకారం, దురుద్దేశంతో అమరావతిని విధ్వంసం చేశారని విమర్శించారు.



## జగన్ అమరావతిని అభివృద్ధి చేద్దామంటే కోర్టులకెళ్లి అడ్డుకున్నారు : అంబటి

### - గత ఐదేళ్ల చంద్రబాబు పాలనలో అమరావతి భ్రమరావతి అయింది

**విజయవాడ.మే3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పునః ప్రారంభ సభలో సిఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ అసత్యాలు చెప్పారని మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. అమరావతి ఒక అంతులేని కథ. అమరావతి నిర్మించడంలో చంద్రబాబు అట్టర్ ప్లాప్ అయ్యారని మండిపడ్డారు.అమరావతి కోసం గత చంద్రబాబు ప్రభుత్వంలో 41 వేల కోట్లకు పైగా టెండర్లు పిల్చి 5500 కోట్లు ఖర్చు చేశారు. గత ఐదు సంవత్సరాల చంద్రబాబు పాలనలో అమరావతి భ్రమరావతి అయింది...అందుకే చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడించారు అని ఆయన తెలిపారు. 10 సంవత్సరాలు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా విభజన చట్టంలో అవకాశం కల్పించారు. చంద్రబాబును అక్కడ తంతే ఇక్కడికి వచ్చి పడ్డాడు. లక్ష కోట్లతో అద్భుతమైన నగరాన్ని నిర్మించడానికి మన రాష్ట్రంలో ఆర్థిక వనరులు ఉన్నాయా అని ప్రశ్నించారు. చంద్రబాబు అమరావతి పేరుతో అందిరిని ముంచేశారని అంబటి రాంబాబు అన్నారు.ఇక భూములు ఇచ్చిన రైతులకు చంద్రబాబు అభివృద్ధి చేసిన ప్లాట్లు కూడ ఇవ్వలేకపోయారు అన్నారు. అమరావతి విధ్వంసం చేసిన వ్యక్తి చంద్రబాబు.మేము అన్ని వాస్తవాలు చెబుతున్నాం.జగన్ అమరావతిని అభివృద్ధి చేద్దామంటే కోర్టులకు వెళ్ళి అడ్డుకునేన్నారు. చంద్రబాబు అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ నగరం అని చెప్తున్నారు...సెల్ఫ్ సస్టైనబుల్ నగరానికి 52 వేల కోట్లు ఎందుకు అప్పు చేశారు. జగన్ అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని తప్పుడు ప్రచారం ఏశారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో అమరావతిలో శాసనసభకు రూ.2271 కోట్లు టెండరు పిలిస్తే ఇప్పుడు దాని అంచనాలు పెంచారు. ఇప్పుడు శాసనసభ నిర్మాణానికి రూ.4689 కోట్లు అంచనాలు పెంచి టెండర్లు పెంచుతున్నారు. అమరావతి పేరుతో అప్పులు తెచ్చి చంద్రబాబు దోచుకుంటున్నారు. ఒక కిలోమీటర్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్లు ఖర్చు చేస్తున్నారు.వర్షం పడితే అమరావతి పరిస్థితి ఏంటో అందరికీ తెలుసని ఆయన వ్యాఖ్యానించారు.



## వ్యవసాయ భూములు, స్థిరాస్తులు, లీజులు, లైసెన్స్‌లు నియామకాలు 2003 సవరణలతో జిఒ 139 విడుదల

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయశాఖకు చెందిన వ్యవసాయ భూములు, స్థిరాస్తులు, లీజులు, లైసెన్స్‌లు నియామకాలు2003కు సవరణలు చేస్తూ ప్రభుత్వం జిఒ ఎంఎస్ నెంబరు 139ని విడుదల చేసింది.

20 ఏళ్ల ఏ సంస్థ, సేవా ట్రస్టులు ఆయా ఆలయాలకు సేవలందిస్తున్నట్లు గుర్తిస్తే ఆయా సంస్థలకు భూములు వేలం పాట ద్వారా కాకుండా ప్రభుత్వం నేరుగా లీజుకు ఇచ్చే అవకాశం ఈ సవరణ

ద్వారా కలుగుతుంది. ఇప్పటి వరకు మూడేళ్ల పాటు దేవాదాయశాఖ తమ ఆస్తులను లీజుకు ఇచ్చే అవకాశం

ఉండేది. ప్రభుత్వం ప్రస్తుతం తీసుకొచ్చిన సవరణ ద్వారా 20 ఏళ్ల సేవ పేరుతో ఆయా ఆస్తులను వేలం పాట ద్వారా కాకుండా, నేరుగా లీజుకు ఇవ్వనుంది.

## మాజీ మంత్రిపెద్దిరెడ్డి ఇంటివద్ద హైటెన్షన్

### - బుగ్గమఠం భూముల సర్వేలో నెలకొన్న ఉద్రిక్తత

**తిరుపతిరూరల్, మే03 ప్రభాతవార్త:** బుగ్గమఠం భూముల సర్వేలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటి వద్ద హై టెన్షన్ నెలకుంది. అధికారులు, పెద్దిరెడ్డి అనుచరుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో భారీగా పోలీసులు మోహరించారు. బుగ్గమఠం భూముల హద్దులు చూపించాలని బుగ్గ మఠం కమీషనర్ తిరుపతి ఆర్డీఓ, అర్బన్ తహాశీల్దార్స్‌కు కోరగా, బుగ్గమఠం భూమిని సర్వే చేసినట్లు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే చిట్టిబాబు తెలిపారు. బుగ్గమఠానికి చెందిన సర్వేనెంబర్ 314/1బి, 315/1, 261/2, 314/3ఎ, 314/2లలో 14.49 ఎకరాలు భూము ఉన్నాయని తెలిపారు. అందులో సర్వేనెంబర్ 261/1,261/2 వున్న 3.8 ఎకరాల భూమి ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. బుగ్గ మఠానికి చెందిన రికార్డు సరిగా లేనందున అధికారులు సర్వే అధికారులు కూడా ఏమి చేయలేని దుస్థితి నెలకుంది. ఈనెల 24న నలుగురికి నోటీసులు జారీ చేసామని అధికారులు తెలపగా, నిన్న సాయంత్రం ఇచ్చారని అక్కడ స్థానికులు తెలిపారు. బుగ్గ మఠం భూములను ఎక్కడా ఆక్రమించలేదని పెద్దిరెడ్డి వర్గీయులు తెలిపారు. ఐఓఎస్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కృపాకర్, బుగ్గమఠం అసిస్టెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మఠం అధికారులు బాలాజీ, ఎండోమెంట్ సర్వేయర్ సురేష్, సతీష్, మండల సర్వేయర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజధానికి గ్రాంట్‌ఏది? -ప్రత్యేక హోదా ఊసేలేదు

### - ప్రధాని మోదీ ప్రసంగంపై సిపిఐ నారాయణ విమర్శలు

**తిరుపతి,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పున:నిర్మాణానికి ,పలు ప్రాజెక్టుల ప్రారంభానికి విచ్చేసిన ప్రధాని నరేంద్రమోదీ ఊకదంపుడు ఉపన్యాసాలతో సరిపెట్టుకున్నారని, రాజధానికి గ్రాంట్,ప్రత్యేక హోదా ఊసేలేదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. అమరావతి పర్యటనకు విచ్చేసిన మోదీ రాష్ట్రప్రయోజనాలు, అభివృద్ధి,స్టీల్‌ప్లాంట్ తదితర అంశాలపై ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. పదేళ్ళక్రిందట వేసిన శంకుస్థాపన రాయి గురించి కూడా గుర్తుచేసుకోలేకపోయారని మండిపడ్డారు. శనివారం తిరుపతిలోని సిపిఐ కార్యాలయంలో కె.నారాయణ మీడియాతో మాట్లాడారు. పదేళ్ళనాడు అమరావతి రాజధాని ప్రారంభమై ఉంటే నేడు బ్రహ్మాండంగా ఉండేదని, అప్పుడు సిఎం చంద్రబాబునాయుడు సహకరించక,ఆ తరువాత జగన్మోహన్‌రెడ్డికి సూచంచకపోయాడని ఎద్దేవాచేశారు. కనీసం రాజధాని పున:ప్రారంభానికి మలిసారి వచ్చిన సందర్భంలో స్పష్టమైన గ్రాంట్ ప్రకటించలేదని, కేవలం ఉపన్యాసం ఇచ్చిపోవడానికే వచ్చాడని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రయోజనాలు, కావలసిన అభివృద్ధి, నిధులను, ప్రత్యేక హోదా అంశాన్ని లెవనెత్తి తీసుకోవాల్సిన బాధ్యత సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్‌కు ఉందన్నారు.భిక్షం కాదని ప్రత్యేక హోదా సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రప్రయోజనాలతో సంబంధం లేకుంఆడ ప్రదాని పర్యటన కేవలం షోచేసి వెళ్ళాడని, పాలకులు ప్రయోజనాలు అడిగి తీసుకోలేకపోయారని నారాయణ అన్నారు. రాష్ట్రంలో అవినీతి ఏరులై పారుతోందని, కేవలం ప్రభుత్వంలో పాలకులు మారారే తప్ప అవినీతి, విదానాలులో మార్పురాలేదని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎక్కడవిఅక్కడే ఉన్నాయన్నారు. అటవీశాఖ నిద్రావస్థలో ఉందన్నారు. ఏనుగులబారినుండి జిల్లారైతులను కాపాడి, ఏనుగులదాడిలో ప్రాణాలు కోల్పోయిన, పంటనష్టంరైతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ నాయకులు రామానాయుడు, పి.మురళి, చిన్నంపెంచలయ్య పాల్గొన్నారు.




## భవిష్యత్తులో ఎఐ, ఐటీ, కంప్యూటింగ్‌లకు కేరాఫ్ గా అమరావతి

### - సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ,మే3,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి పునః ప్రారంభ సభ చాలా గొప్పగా విజయవంతం అయ్యిందని అందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంతోషించారని సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ ల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బందరు రోడ్డులో గల మంత్రి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిని దేవతల రాజధాని అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారన్నారు. దేవతలు సంచరించే చోట రాక్షసులు కూడా ఉండటం సహజమన్నారు. 5 కోట్ల మంది తెలుగువారు మద్దతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉందని మంత్రి తెలిపారు. అమరావతిని భవిష్యత్తులో ఏఐ, ఐటీ, క్వంటం కంప్యూంటింగ్ లకు కేంద్రంగా వర్థిల్లే ముఖ్యమంత్రి చేస్తారన్నారు. రూ. 58,000 కోట్ల అభివృద్ధి పనులకు నిన్న ప్రధాన మంత్రి వేదిక నుంచి ప్రారంభించారన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తమ అనుభవంతో గాడిలో పెట్టగలరని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు.గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రాజధాని ప్రజలను నానా రకాలు గా ఇబ్బంది పెట్టి, అమరావతి ప్రజలను భయపెట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ను చూసి స్ఫూర్తి పొందానని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ అనటం ముఖ్యమంత్రి గొప్ప పనితనానికి నిదర్శనమన్నారు. దేశాన్ని గాడిలో పెట్టిన ఏకైక ప్రధాని మోదీ అని అన్నారు. పహల్గామ్ ఉగ్రమూకల దాడి విషయంలో ముఖ్యమంత్రి ప్రధాన మంత్రికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. అమరావతిని భ్రమరావతి అని గత పాలకులు విమర్శలు చేశారన్నారు. అమరావతి పునః ప్రారంభానికి ఆహ్వానించినా గత పాలకులు రాలేదన్నారు. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటికైనా గుర్తించాలన్నారు. అమరావతి పునః ప్రారంభ పనులు చాలా గొప్పగా మొదలయ్యాయన్నారు. అమరావతి పై విషం చిమ్మిన గత పాలకులు, స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలన్నారు. అలా చేస్తే తెలుగు ప్రజలు క్షమించక పోయినా దేవుడు అయినా వారిని క్షమిస్తాడేమోనన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తితోపాటు, పోలవరం బనకచర్ల నదుల అనుసంధాన ప్రాజెక్టు కూడా సాధ్యమేనని ముఖ్యమంత్రి నిరూపించారన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరాకు నీళ్ల అందిస్తారన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి కల్పించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అమరావతి పునః ప్రారంభ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలాదిమంది ప్రజలు గ్రామాల్లో ఉండిపోయారన్నారు. సభలో మోడీ చంద్రబాబు పనితీరుపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర అభివృద్ధి పై ఆయనకు ఉన్న కమిట్ మెంట్ ను తెలియజేస్తుందన్నారు. అమరావతి శక్తిని సాక్ష్యాత్తు ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించి కీర్తించారన్నారు. అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసుల విచారణలో బయటపడుతుందన్నారు. ఇప్పటి వరకు అమరావతి రాజధాని పై ఉన్న అనుమానాలు పటాపంచలు అయిపోయాయని దీన్ని రాష్ట్ర ప్రజలతోపాటు అందరూ గుర్తించారన్నారు. అమరావతి అంటే గత ప్రభుత్వానికి కడుపు మంట అని ఎద్దేవ చేశారు. అమరావతికి చట్ట బద్ధత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



## స్వర్ణ వాసవి ఆవిష్కరించిన మంత్రి భరత్ ప్రతిరోజు గోమాతను పూజిస్తానన్న మంత్రి

**హిందూపురం మే 3 ప్రభాతవార్త** దక్షిణ భారతదేశంలో తొలిసారిగా శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రెండున్నర కేజీల స్వర్ణ వాసవి మాత విగ్రహాన్ని రూపొందించగా రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ శనివారం ఆవిష్కరించారు. బెంగళూరు నుంచి ఆయన ఇక్కడికి ఉదయం 11:30 గంటల సమయంలో చిన్న మార్కెట్ సర్కిల్ కు చేరుకోగా పూర్ణకుంభ స్వాగతం లభించింది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము, కార్యదర్శి కేపీ శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి నివాళులర్పించారు. తదుపరి శ్రీ కనకా పరమేశ్వరి ఆలయం వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన నూతన స్వర్ణ వాసవి మాత విగ్రహాన్ని లాంఛనంగా మంత్రి ఆవిష్కరించి ప్రత్యేక పూజలు మంగళహారతి నిర్వహించారు.

## ప్రధాని సభలో పోర్ మెన్ షో తప్ప ఏముంది - సిపి జాతీయ కార్యదర్శి నారాయణ

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పర్యటనకు విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఊకదంపుడు ఉపన్యాసాలతో సరిపెట్టుకున్నారని, ఆత్మస్తుతి పరనిందలా సాగిందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాలనారాయణ ఆరోపించారు.సామాజిక మాధ్యమం ఎఫ్‌బీ మేసేజర్‌లో ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారు అమరావతి పర్యటనకు విచ్చేసిన నరేంద్ర మోడీ ఉపన్యాసంతో మభ్యపెట్టి మారేడుకాయ చేసేలా వ్యవహరించారని, రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి, స్టీల్ ప్లాంట్ తదితర అంశాలపై ఎలాంటి ప్రకటనా చేయలేదన్నారు. ఆఖరికి పదేళ్ల కిందట వేసిన శంకుస్థాపన రాయి గురించి కూడా గుర్తు చేసుకోలేకపోయారని తెలిపారు. కనీసం రాజధాని శంకుస్థాపనకు మలిసారి వచ్చిన సందర్భంలో స్పష్టమైన గ్రాంట్ ప్రకటించలేదని, కేవలం ఉపన్యాసం ఇచ్చిపోవడానికి మాత్రమే వచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి, నిధులు, ప్రత్యేక హోదా అంశాన్ని లేవనెత్తలేదన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో ఈదురు గాలులు పాపవినాశనంలో కూలిన చెట్లు

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా బలమైన ఈదురుగాలులు వీచాయి. వాతావరణంలో మార్పుతో ఆకాశం మేఘావృతమైనా చిరుజల్లులు కూడా కరువయ్యాయి. అయితే సాయంత్రం బలమైన ఈదురుగాలులు వీయడంతో పాపవినాశనంలో చెట్లు కూకటివ్రేళ్ళతో నేలకొరిగాయి. అక్కడే ఉన్న దుకాణాలు, భక్తులకు ఎలాంటి ప్రమాదం లేదు. దీంతో సమాచారం అందుకున్న టిటిడి అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని చెట్లను తొలగించారు. ఇప్పటికే తిరుమలలో కూడా ఉష్ణోగ్రత విపరీతంగా ఉంది. 41డిగ్రీలు నమోదుకావడంతో ఎండ వేడికి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టిటిడి అధికారులు ఆలయం పరిసరాల్లో, తిరుమలలో భక్తులసంచారం ఉన్నచోట్ల చలువపందిళ్ళు వేసి కాస్త ఉపశమనం కల్పిస్తున్నారు. ఆలయం మాఢవీధుల్లో కూల్‌పెయింట్, నీళ్లట్యాంకర్లతో చల్లడం చేస్తుండటంతో భక్తులకు కాస్త ఉపశమనంగా మారింది.



## వెంకన్న ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచిజరగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు కుటుంబంతో, సినీగాయని ఉష,రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యశాఖ కార్యదర్శి యువరాజ్ విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వారాంతం, వేసవి సెలవుల్లో భారీగా భక్తులు

### - శ్రీవారి దర్శనానికి 20 గంటలు

**తిరుమల,మే 3 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులకు తోడు వారాంతపుకావడం,శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరుతున్నారు. శనివారం ఉదయానికి అనూహ్యంగా టోకెన్‌లేని సర్వదర్శనం కోసం భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివస్తున్నారు. శనివారం మధ్యాహ్నానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. స్వామివారి సర్వదర్శనానికి శనివారం మధ్యాహ్నానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 46వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. సాధారణంగా శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. తిరుమలేశునికి ఎంతో ముఖ్యమైన శనివారంరోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.

శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు లడ్డూలకోసం వితరణశాలలో క్యూలైన్లలో బారులు తీరారు. ఉదయం వేళ సర్వదర్శనం భక్తులు దర్శనానికి వస్తుండటంతో లడ్డూకౌంటర్లు కిటకిట లాడుతున్నాయి.

## వేడుకగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

### మూడురోజులు ఘాట్ రోడ్డు మూసివేత

**ఇంద్రకీలాద్రి, మే 3, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో వైశాఖమాసం శుద్ధ షష్ఠి సందర్భంగా శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కల్యాణోత్సవం శనివారం వేడుకగా నిర్వహించారు. కళావేదికపై ముందుగా వేంచేపు చేసిన శ్రీ స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవంలో భాగంగా వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయజయ నాదాల నడుమ మంగళసూత్రధారణ గావించారు. అనంతరం శ్రీ స్వామివార్లకు అమ్మవార్లకు ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఈనెల 6 నుండి 8 వరకు ఘాట్‌రోడ్డు మూసివేస్తున్నట్లు ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఘాట్‌రోడ్డుపై కొండచరియలకు మెష్ వేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని కనకదుర్గానగర్ నుండి దుర్గమ్మవారి ఆలయానికి చేరుకోవాలన్నారు.

దుర్గమ్మవారి ఆలయంలో కళావేదికపై శనివారం సాయంత్రం తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన బృందం శ్రీ రామ కంజిర కథ సంస్థకు చెందిన ప్రఖ్యాత జానపద కళాకారుడు విభూతి రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో శివలీలలు, మల్లేశ్వరుని మహిమలు, కిరాతార్జునీయం, అర్జునునికి పాశుపతాస్త్రం అనుగ్రహించడం వంటి ఘటనలను హృద్యంగా, రాగరంజితంగా గానం చేసి భక్తులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారికి శ్రీ దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసి, ప్రసాదం, మెమొంటోలు అందించారు. వేదాశీర్వ చనాలందించారు.



## ఘనంగా బారువ బీచ్ ఫెస్టివల్స్ : లాంఛనంగా ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**నాయుడు : ఇచ్ఛాపురం ప్రోంపేట : మే 3 (ప్రభాతవార్త )** : శ్రీకాకుళం జిల్లాలోని బారువా బీచ్ ఫెస్టివల్స్ ను కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం లాంఛ నంగా ప్రారంభించారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బారువా బీచ్ ఫెస్టివల్స్ లో మొదటి రోజు వాటర్ స్పోర్ట్స్ లో బాపట్ల, గుంటూరు, ఏలూరు, కర్నూలు, నంద్యాల, యన్ టి ఆర్, తిరుపతి, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుండి విచ్చేసిన క్రీడాకారులను కేంద మంత్రికి స్పోర్ట్స్ నిర్వాహకులు బలరాం నాయుడు పరిచయం చేశారు. సీ కయాకింగ్ (స్ప్రింట్ ఈవెంట్) పోటీల్లో 200 మీటర్లు లో సబ్ జూనియర్ బాలురు, 200 మీటర్ల లో సీనియర్ బాలురు, 500 మీటర్స్ లో సీనియర్స్ బాయ్స్, బనానా బోట్, పలు సాహస క్రీడలను మంత్రి రామ్మోహన్ ప్రారంభించారు.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : VIZIANAGARAM
Extended Open Tender Notice No.12/24-25
Sealed tenders are invited from the registered contractors of APEPDCL for the work of "Engaging of 9 Nos various types of vehicles ie., 8 Nos Cars of Model 2021 or later, 1 No Utility vehicle of model 2019 or later on hire basis to the various officers in Operation Circle, Vizianagaram for the period from 01.04.2025 to 31.03.2026" vide Tender Specification No: 36 to 44/2024-25. Last date & Time for receipt of Tenders through offline is 14.05.2025 upto 12:00Hrs. For further details please visit our website www.apeasternpower.com or contact Phone No. 9490610848
Advt-20 Sd/- SUPERINTENDING ENGINEER

4-5Pg6exHMNWJQE.qxd:4-5Pg6exHMNWJQE.qxd 1/1/02 6:58 AM Page 1



## నేటితో ముగియనున్న ఎప్ సెట్ పరీక్షలు

### శనివారం పరీక్షలకు 93.8 శాతం హాజరు

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎప్(ఈఏపి) సెట్-2025 పరీక్షలు నేటి(ఆదివారం)తో ముగియనున్నాయి. ఏప్రిల్ 29, 30 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసి పరీక్షలు జరగగా.. మే 2 నుంచి ఇంజనీరింగ్ పరీక్షలు జరుగుతున్నాయి. నేటితో ఇంజనీరింగ్ పరీక్షలు కూడా ముగియనున్నాయి. రెండోరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎప్ సెట్- 2025 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్‌టియూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం జరిగిన పరీక్షలకి 93.87 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏపీ సెట్-2025కి 3,06,796 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఇంజనీరింగ్‌కి 2,20,049 దరఖాస్తులు వచ్చాయి. పరీక్షల నిర్వహణ కోసం 124 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. శనివారం ఇంజనీరింగ్ పరీక్షకి ఉదయం సెషన్‌లో 36,892 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 34,607 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 93.81 శాతం మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో 36,885 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 34,620 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 93.86 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.




అవార్డు స్వీకరిస్తున్న స్పోర్ట్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండి ఐఎఫ్ఎస్ అధికారి సోనిబాలదేవి

## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి ఫుట్‌బాల్ ప్రోత్సాహక అవార్డు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ క్రీడను ప్రోత్స హించడంలో విశేషకృషి, సహకారం అందించినందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణను అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఎఐఎఫ్ఎఫ్) ఎఐఎఫ్ఎఫ్ వార్షిక అవార్డుల దినోత్సవం సందర్భంగా సత్కరించింది. ఈ మేరకు భువనేశ్వర్‌లో జరిగిన వార్షికోత్సవాల్లో తెలంగాణకు ఈ అవార్డు అందజేయగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాలాదేవి ఐఎఫ్ఎస్ ఈ అవార్డును అందు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్ఎఫ్ అధ్యక్షుడు కల్యాణ్‌చౌబే, ఒడిశా గౌరవ ఉపముఖ్యమంత్రి కనక్‌వర్ధన్ సింగ్‌దేవ్, ఒడియా భాషా సాహి త్యం, సాంస్కృతిక శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, ఐఎఎస్, ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండి సోనిబాలదేవి మాట్లాడుతూ ఇది తెలంగాణ ఫుట్ బాల్‌కు దక్కిన గౌరవమని, రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని పెంపొం దించడానికి తెలంగాణ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఎఐఎఫ్ఎఫ్‌కు తెలంగాణ ప్రభుత్వం తరఫున ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## బలహీనవర్గాల అభివృద్ధికి కృషిచేసిన దామోదర సంజీవయ్య

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విహెచ్

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** బలహీనవర్గాల అభివృద్ధికి కృషిచేసిన నాయకుడు దామోదర సంజీవయ్య అని ఆయన వర్థంతిని జరుపుకొని ఘనంగా నివాళ్ళు అర్పించాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన దామోదర సంజీవయ్య వర్థంతి మే 7 వ జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించాడానికి పార్టీ ముఖ్య నేతలంతా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.. దామోదర సంజీవయ్య వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహా ఆవిష్కరణ కోసం అదే రోజు వారి గ్రామానికి వెళ్తున్నా అని తెలిపారు. సొంత ఇల్లు లేని ఏకైక ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని గుర్తుచేసుకొన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పిరియడ్ లో బలహీన వర్గాల కోసం దామోదర సంజీవయ్య ఎనలేని కృషి చేశారు . నెక్లెస్ రోడ్డులో ఉన్న సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పించడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు భారీగా

## రంగనాయకసాగర్‌లో ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థుల మృతి

**చిన్నకోడూరు, మే 3, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ శివారులోని రంగనాయకసాగర్‌లో ఇద్దరు విద్యార్థులు ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. సిద్దిపేట ఎసిపి మధు అందించిన వివరాల ప్రకారం.. వరంగల్ పట్టణానికి చెందిన యాకుబ్‌బాబా, యజాజిఅలీ రెండు కుటుంబాలు హైదారాబాద్‌కు వెళ్తూ మార్గమధ్యంలో రంగ నాయకసాగర్‌లో ఈత కొడుదామని వెళ్లినట్లు తెలిపారు. 8వ తరగతి చదువుతున్న యజాజి అలీ కుమారుడు అర్బాజ్(15), యాకుబ్‌బాబా కూతురు మెహరాజ్(13) రంగ నాయకసాగర్‌లో సరదా కోసం ఈత కొడు తుండగా నీటిలో గల్లంతై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ సంఘ టన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ల సహాయంతో వెతికి మెహరాజ్, అర్బా జ్ మృతదేహాలను బయటకు తీశారని తెలిపారు. బాధితులు ఫిర్యాదు మేం కు చిన్నకోడూరు పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలతో పోలీసులు స్నేహంగా మెలగాలి

### ఎస్‌హెచ్‌ఒల భేటీలో డిజిపి జితేందర్ వెల్లడి

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రజలతో పోలీసులు స్నేహంగా మెల గాలని, వారి సమస్యలు విని పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేయాలని డిజిపి జితేందర్ అన్నారు. పోలీసులంటే ప్రజలకు గౌరవం పెరిగేలా చూడాలని ఆయన తెలిపారు. డిజిపి కార్యా లయంలో కొందరు ఎస్‌హెచ్‌ఒలతో శనివారం జరిగిన భేటీలో డిజిపి జితేందర్ మాట్లాడుతూ అమెరికా సహా అనేక దేశాల్లో పోలీసులు ప్రజలను మిత్రులుగా చూసేవిధంగా మసలుకోవాలని కో రారని అన్నారు. భారత్‌లో పోలీసులంటే ఇప్పటికీ భయం వుందనే భావన వుందని, అమెరికా సహా అనేక దేశాల్లో దీనికి విరుద్ధంగా వుండడంతో పాటు అక్కడి పోలీసులను ప్రజలు ఎంతో గౌరవిస్తారని, ఇలాంటి పద్ధతి మన దేశంలోనూ రావాలని ఆయన అన్నారు. న్యాయం కోసం పోలీసు స్టేష న్లకు వచ్చేవారితో పోలీసులు సహృదయంతో మెల గాలని, ఇలా చేయడం వల్ల ప్రజల మనస్సులను గెలుచుకునే అవకాశం వుంటుందని ఆయన తెలిపారు. ఏదో కారణంగా పోలీసులు విధుల్లో ప క్షపాత ధోరణితో వ్యవహరిస్తే దాని ప్రభావం మొత్తం పోలీసు శాఖపై పడుతుందని ఆయన అన్నారు. పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ పక్షపాత ధోరణికి దూరంగా వుండాలని ఆయన



డిజిపి కార్యాలయంలో శనివారం కొందరు ఎస్‌హెచ్‌ఒలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి జితేందర్

కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న మిస్‌వరల్డ్ పోటీలకు బందోబస్తు నిమిత్తం పోలీసులు సన్న ద్ధంగా వుండాలని డిజిపి జితేందర్ కోరారు. తమ తమ ప్రాంతాల్లో బందోబస్తును పక్కాగా ఏర్పాటు చేసుకోవాలని, ఎక్కడా తేడా రాకుండా చూడాలని ఆయన కోరారు.

దేశంలోనే ఉత్తమ పోలీసింగ్‌కు రాష్ట్ర పోలీసు శాఖ పెట్టింది పేరుగా ఉందని, దీనిని ఇలాగే కొనసాగేలా చూడాలని, మిస్‌వరల్డ్ పోటీలకు బందోబస్తు సవ్యంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. శాంతిభద్రతల అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ మిస్‌వరల్డ్ పోటీలకు బందోబస్తును పక్కాగా ఏర్పాటు చేయాలని ఎస్‌హెచ్‌ఒలను కోరారు. ఈ పోటీలకు సమయం దగ్గర పడుతున్నందున పోలీసులు ఇతర విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని ఆయన సూచిం చారు. కొందరు ఈ పోటీలను వ్యతిరేకిస్తున్నందున పోటీదారులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై వుందని ఆయన అన్నారు. మరో నెల రోజుల్లో వ్యవసాయ పనులు మొదలు కానుం డడంతో కల్తీ విత్తనాలు, ఎరువుల బెడద లేకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐజి రమణ కుమార్, డిఎస్‌పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఎలు మంజూరు చేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టిఆర్‌టిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు కొత్తగా నియమితులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావుకి సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పైన సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి రామకృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం పట్ల సంఘం నేతలు శనివారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
సిఎస్‌ని కలిసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 5 డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా మార్చి నెల తర్వాత పరిశీలిస్తామని గతంలోనే హామీ ఇచ్చినందున పెండింగ్ డీఏల విడుదలకు చొరవ తీసుకోవాలని కోరారు. వాటితోపాటుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల బిల్లులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టారని, వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు.

పాత పెన్షన్ పునరుద్ధరణ, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ పరిధిలోకి తీసుకుని వచ్చేందుకు సత్వరం చర్యలు చేపట్టాలని టిఆర్‌టిఎఫ్ నేతలు సీఎస్‌కి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ బదిలీలు ప్రతి సంవత్సరం వేసవిలో నిర్వహించి విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే పూర్తి చేసేలా శాశ్వత బదిలీ కోడ్ రూపకల్పనకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఢిల్లీ పర్యటనతో రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏం సాధించారు?

### 42 సార్లు ఢిల్లీకి చక్కర్లుకొట్టినా నోరు మెదపడం లేదు: మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 3:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏంలేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటుందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీశ్‌రావు ఆరోపిం చారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో 12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు.
కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు హరీష్‌రావు పేర్కొన్నారు.

## త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

### మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటి ఏర్పాటు చేసి అన్ని క్రీడల అభివృద్ధికి జిల్లాల వారిగా ప్రత్యేక అకాడమీలు నెలకొల్పుతామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. క్రీడల్లో గ్రామీణ ప్రాంత యువత శిక్షణకు ప్రాధాన్యత నిచ్చేలా తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరు క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలని ఆయన కోరారు. శనివారం నాడు మంత్రుల నివాసంలో తనను కలిసిన తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన సలహాదారు కోసరాజు లక్ష్మణ్, మీడియా కో-ఆర్డినేటర్ వెంకటరమణారెడ్డిలను అభినందిం చారు. వారికి నియామక పత్రాలు అందజేసారు. బ్యాడ్మింటన్ క్రీడ మరింత విస్తరిం చేందుకు పాటు పడాలని తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు అయిన శ్రీధర్‌బాబు వారికి దిశానిర్దేశం చేసారు. మంత్రిని కలిసిన వారిలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఈవెంట్స్ అండ్ ప్రోటోకాల్ ప్రతి నిధి యువిఎన్‌బాబు తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

### ఆహార, పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డిఎస్ చౌహాన్



**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు ఏజన్సీలు ట్యాబ్ ఎంట్రీ వేగంగా చేస్తే ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవతంగా ముగుస్తుందని రైతు ఖాతాలోకి ఎమ్మెస్పీ డబ్బులు కూడా చేరు తాయని ఆహార పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డిఎస్ చౌహాన్ తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీచేసి కొనుగోలు వ్యవహారాలను పరిశీలించి కొనుగోలు కేంద్ర నిర్వహకులకు తగిన సూచనలు కూడా చేశారు. ఉనికిచర్ల, ధర్మసాగర్, తెల్లకులగూడెం ప్రాథమిక కొనుగోలు కేంద్రాల్లో ఆయన మాట్లా డుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని టార్పాలిన్ కవర్లు ఉండాలని ప్యాడీ తేమ కొలిచేయంత్రాలు సరిగా పనిచేస్తున్నాయా లేవా చూసుకోవాలని కోరారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటవెంట జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు.
ధర్మరసాగర్ ఐకెపి కొనుగోలు కేంద్రంలో కూడా ఆయన తనిఖీ చేశారు. ప్రతి వరి కొనుగోలు కేంద్రానికి వాతావర ణ హెచ్చరికల సమాచరం కూడా అందిస్తున్నామని దీనిని బట్టి ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేసు కోవాలని సూచించారు.
సగటు నాణ్యతా ప్రమా ణాలు కలిగిన సరుకులు తీసుకొని రావాలని ఎలాంటి కోతలు ఉండవని ఆయన రైతులతో మా ట్లాడుతూ తెలిపారు. రైతులు తేమ, తాలు, మట్టిపెళ్లలు లేకుండా చూడాలని సూచించారు.

# మిస్‌వరల్డ్ పోటీల నేపథ్యంలో ట్రై కమిషనరేట్లలో హైఅలర్ట్

### పోటీల్లో పాల్గొంటున్న వారు పర్యటించే ప్రాంతాల్లో ముందస్తు భద్రత

### చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్, యాదగిరిగుట్ట, రామప్ప దేవాలయంసహా ఇతరచోట్ల భారీ బందోబస్తు

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం అదిరెలా ఉండాలని సర్కారు భావి స్తుండడంతో ఇందుకు తగినట్లుగా పోలీసు శాఖ భారీగా బందోబస్తు చేబట్టింది. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత దేశంలోని మరోసారి ఉగ్రవాదులు దాడులకు పాల్పడే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో మిస్ట్ వరల్డ్ పోటీలకు వేదికగా ఉన్న హైదరాబాద్‌లో అసాధారణ భద్రత ఏర్పాటు చేశారు. ఈ నెల 10న మొదలై 20 రోజులపాటు సాగనున్న ఈ పోటీల్లో 120 దేశాలకు చెం దిన పోటీదారులు పాల్గొననున్నారు. 116 దేశాల నుంచి సమ్మతం రాగా కొన్ని దేశాలకు చెందిన పోటీదారులు ఇప్పటికే నగరానికి చేరుకున్నారు. ఈ పోటీలు ఎక్కువగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లోనే ఉండ నుండడంతో ట్రై కమిషనరేట్ల పోలీసులు అందుకు తగిన ట్లుగా బందోబస్తు చేబట్టారు. మిస్ వరల్డ్ పోటీదారులు జంటనగరాలతోపాటు శివార్లలోని పలు పర్యాటక ప్రాం తాల్లో పర్యటించనుండడంతో ఆయా ప్రాంతాల్లో ముందస్తు భద్రత చేబట్టారు. పోటీదారులు పాతబస్తీలోని లాడ్‌బజార్, మోతిగల్లీలలో పర్యటించనున్నారు. ఇక్కడ తయారయ్యే గాజులతోపాటు ఇక్కడి ముత్యాలకు దేశ విదేశాల్లో పేరుండడంతో ఈ రెండుచోట్ల పోటీదారులు పర్యటించి ఇక్కడి విశేషాలను తిలకించనున్నారు. దీంతో పాటు ఇదే ప్రాంతంలో గల పురాతన చౌమహల్లా ప్యాలెస్ వరకు పోటీదారులు ఈ నెల 12న హారిటేజ్ వాక్ చేయనున్నారు. దీంతో ఈ ప్రాంతంలో పోటీ దారులు హారిటేజ్ వాక్‌చేసే సమయంలో పోలీసుల నుంచి గుర్తింపుకార్డులు పొందిన వారు మినహా ఇతరు లకు అనుమతి ఉండబోదు. 13నన చౌమహల్లా ప్యాలెస్‌లో పోటీదారుల కోసం ప్రత్యేకంగా సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేస్తుండడంతో ఇందుకోసం కూడా బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతోపాటు పోటీదారులు యాదగిరిగుట్ట, రామోజీ ఫిలిం సిటీ, రామప్ప దేవా లయం, పిల్లలమర్రి తదితర ప్రాంతాల్లోనూ పర్యటించ నున్నారు. ఇందుకోసం పర్యాటక శాఖ ఇప్పటికే ఏర్పా ట్లు పూర్తి చేయగా పోటీదారులను హైదరాబాద్ నుంచి పలు గ్రూపులుగా ఆయా ప్రాంతాలకు తీసుకువెళ్లే బాధ్యతలను పోలీసు శాఖ తీసుకుంది. మిస్ వరల్డ్ పో టీలకు బందోబస్తు ఏర్పాట్లను డిజిపి జితేందర్ స్వ యంగా సమీక్షిస్తున్నారు.
బందోబస్తు నోడల్ ఆఫీసర్‌గా గ్రేహౌండ్స్ అదనపు డిజి స్టీపెన్ రవీంద్రను సర్కారు నియమించింది. ఆయా ప్రాంతాల్లోని పోలీసులతో ఆయన సమన్వయం చేసుకుని పోటీదారులకు భద్రతను పర్యవేక్షిస్తారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చే పోటీదారులతోపాటు వారి వెంట వచ్చే ఆయా దేశాలకు చెందిన అతిథులు, అంతర్జాతీయ మీడియా సిబ్బంది విడిదిచేసే స్టార్‌హోటళ్లు, గెస్ట్ హౌస్‌ల వద్ద కూడా భద్రత పటిష్టం చేశారు.
మిస్ వరల్డ్ పోటీలు జరిగే సమయంలో యావత్ ప్రపంచం తెలంగాణవైపు చూసే వీలుండడంతో భద్రతలో ఎక్కడా తేడా రాకుండా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంది. ఇక పాకిస్థాన్ ఉగ్రవాదుల హిట్ లిస్టులో హైదరాబాద్ చాలాకాలం నుంచి ఉండడం తెలిసిందే. మిస్ వరల్డ్ పోటీలకు భంగం కలిగించేందుకు ఉగ్రవాదులు ప్రయత్నించే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో కేంద్ర నిఘా వర్గాల సహకారంతో రాష్ట్ర పోలీసులు భద్రతను పక్కాగా కొనసాగిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలకు బందోబస్తు తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొనడంతో పోలీసులు ఇందుకోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

## జలమండలిపై అభివృద్ధి పనులపై పురపాలక శాఖ సెక్రటరీ ఇలంబర్తి సమీక్ష

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** జలమండలిలో పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు, మంచినీటి సరఫరా మురుగునీటి వ్యవస్థ నిర్వహణపై రానున్న మూడు సంవత్సరాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టాల్సిన కార్యాచరణపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి సమీక్ష నిర్వహించారు. ఖైరతా బాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ఈ సమీ క్షా సమావేశానికి ఎండి అశోక్‌రెడ్డితో పాటు, ఇడి మయాంక్ మిట్టల్, డైరె క్టర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి జలమండలిలో పురోగతిలో ఉన్న వివిధ ప్రాజెక్టులు, బోర్డులోని వివిధ విభాగాలు వాటి పనితీరు, నగరానికి నీటి సరఫరా, ఎస్‌టిపిలు, మురుగు శుద్ధి నిర్వహణతో పాటు భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టుల గురించి వారికి వివరించారు. అలాగే జలమండలిలో చేపట్టిన వివిధ సంస్కరణలు, రెవెన్యూ, ఐటి, ట్యాంకర్ బుకింగ్ డెలివరీ, మెట్రో కస్టమర్ కేర్, స్కాడా సిస్టం, పని చేసే ప్రాంతాల్లో కార్మికుల కోసం జలమండలి చేపట్టే రక్షణ చర్యలతో పాటు ఇప్పటి దాకా చేపట్టిన ప్రాజెక్టులు కృష్ణా, గోదావరి, హడ్కో రిజర్వాయర్లు, ఓఆర్ఆర్ ఫేజ్ 1, 2 ప్రాజెక్టులు, మురుగు శుద్ధి కోసం చేసే ఎస్‌టిపిల ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా పురపాలకశాఖ సెక్రటరీ ఇలంబర్తి మాట్లాడుతూ రానున్న మూడు నెలలు, సంవత్సరంలో జలమండలి చేపట్టే వివిధ ప్రాజెక్టులు, తాగునీరు, సివరేజ్ నిర్వహణపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అదేవిధంగా జలమండలి వేసవి కార్యాచరణపై చర్చించిన సెక్రటరీ నగరంలో టాంకర్ బుకింగ్, డెలివరీల సరళి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సిజిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఐ సెట్-2025 దరఖాస్తు గడువు 10వ తేదీ వరకు పెంపు

### ఇప్పటి వరకు 51,857 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2025కి సంబంధించిన దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్టు సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆలువాల రవి తెలిపారు. శనివారం(మే 3)తో దరఖాస్తు గడువు ముగియడంతో.. విద్యార్థులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు దరఖాస్తు గడువును ఈ నెల 10 వరకు పొడిగించినట్టు కన్వీనర్ ఒక ప్రకటనలో తెలి పారు. దరఖాస్తులను మార్చి 10 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను మార్చి 6న జారీ చేశారు. ఇప్పటి వరకు 51,857 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలను జూన్ 8, 9 తేదిల్లో రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు రూ. 550 కాగా.. జనరల్ విద్యార్థులకు రూ. 750గా నిర్ణయించారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు

## బంజారాహిల్స్‌లో స్వాధీనం చేసుకున్న 12 ఎకరాల స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే పనులకు వినియోగిస్తాం

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** బంజారాహిల్స్ రోడ్ నెం12లోని ఎమ్మెల్యే కాలనీని అనుకుని ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే పనుల కోసం వినియోగిస్తామని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. షేక్‌పేట మండల పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నెం 12లో కబ్జాదారుల నుంచి కాపాడిన 12 ఎకరాల స్థలాన్ని శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిపై కఠినంగా వ్యవహరించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఎన్నో ఏళ్లుగా అనేక రకాలైన వివాదాలు సృష్టించి ఎమ్మెల్యే కాలనీ పక్కనున్న ప్రభుత్వ స్థలాలను ఆక్ర మించేందుకు ప్రయత్నాలు జరిగాయని, స్థానిక తహసీల్దార్ అనితారెడ్డితో పాటు జిల్లా యంత్రాంగం సమన్వయంతో స్థలాన్ని కాపాడడంతో పాటు ఫెన్సింగ్ వేయించడం అభినందనీయమన్నారు. ఈ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడేలా వినియోగిస్తామని మంత్రి పేర్కొన్నారు.

## ప్రపంచ మహా సభలకు ప్రజలు తరలి రావాలి!

### - 3 వ ప్రపంచ తెలుగు మహా సభల పోస్టర్ విడుదల చేసిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** 2026 జనవరి 3,4,5 తేదీలలో లో జరగ బోయే 3 వ ప్రపంచ తెలుగు మహా సభలకు తెలుగు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని, ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆంధ్ర మేవ జయతే! అన్న నినాదం తో నిర్వహిస్తున్న తెలుగు పండుగ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గుంటూరు , అమరావతి జరుగనుండడం అందరకీ గర్వకారణం అని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మ సాని చంద్రశేఖర్ అన్నారు. నేను తెలుగు మాధ్యమంలో విద్యాభ్యాసం చేసానని, శ్రీ కృష్ణ దేవరాయలు, తెనాలి రామకృష్ణ, వాగ్గేయకారులు, అన్న ఎన్ .టి.ఆర్ లాంటి మహానుభావుల స్ఫూర్తి మనమందరమూ కొనసాగించాలని ఆయన అన్నారు. భారతీయ విద్యా భవన్ , గుంటూరు ప్రాంగణం లో 3 వ ప్రపంచ తెలుగు మహా సభల "ప్రచార పత్రిక " ను కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ విడుదల చేసారు. గొప్ప విద్యా, అధ్యాత్మిక కేంద్ర మైన గుంటూరు శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణం 3 వ ప్రపంచ తెలుగు మహా సభలకు వేదిక కావడం మాకు ఎంతో ఆనందం గా వుందని శ్రీ సత్యసాయి విద్యాసంస్థల చైర్మన్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు.పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ నందమూరి తారక రామారావు వేదికపై ఆంధ్ర సాంస్కృతిక,సాహితీ వైభవాన్ని , తెలుగు భాషా వెలుగులను దశ దిశలా ప్రసరింపజేసేదిశగా సభలు నిర్వహిస్తామని, లక్షలాది మంది యువతీ యువకులు సాంస్కృతిక ప్రదర్శనలలో పాల్గొని తెలుగు భాష కు నూతన ఉత్తేజంకలుగజేస్తారన్నారు.



## ప్రపంచ పెద్దావిడగా ఇంగ్లండ్ మహిళ

**లండన్, మే 3:** ప్రపంచంలోనే అత్యధిక వయసు కలిగిన వ్యక్తిగా ఇంగ్లండ్‌కు చెందిన ఏథెల్ కేటర్‌హామ్(115) నిలిచారు. 116 ఏళ్లు జీవించిన సిస్టర్ ఇనా కనబారో లుకాస్ ఇటీవల కన్నుమూయడంతో ఇపుడు ఏథెల్‌కు ఈఘనత దక్కింది. ఆమె 1909 ఆగస్టు 21న జన్మించారు. ప్రస్తుతం ఆమె కేంబెర్లీలోని విలాసవంతమైన హాల్‌మార్క్ లేక్‌వ్యూ నర్సింగ్‌హోమ్‌లో నివసిస్తున్నారు. ఎవరితోనూ వాదనలకు దిగకుండా ప్రశాంతంగా గడపడమే తన సుదీర్ఘజీవిత రహస్యమని ఏథెల్ చెప్పారు. 18 ఏళ్ల వయసులో ఆమె భారత్‌కు వచ్చి ఒక బ్రిటిష్ కుటుంబంలో మూడేళ్లపాటు పిల్లల సంరక్షకురాలిగా కూడా పనిచేసారు.

# శిర్గాంవ్ ఆలయంలో తొక్కిసలాట

## ఆరుగురు మృతి, 50 మందికి గాయాలు

**పనాజి, మే 3:** గోవాలో తీవ్ర విషాదం జరిగింది. శిర్గావ్‌లోని ఓ ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. మరో 50 మందికి పైగా భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన గోవా సీఎం ప్రమోద్ సావంత్ తొక్కిసలాటలో గాయపడిన వారిని పరామర్శించారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి స్పందించారు. శిర్గావ్‌లోని శ్రీ లైరాయ్ ఆలయంలో శుక్రవారం నుంచి వార్షిక జాతర ప్రారంభమైంది. దీంతో లైరాయ్ అమ్మవారిని దర్శించుకునేందుకు గోవా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆ ఆలయంలో అనాదిగా వస్తున్న నిప్పులపై నడిచే ఆచారం ఉంది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా రద్దీ కావడం వల్ల భక్తులు ఒకరినొకరు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు నార్త్ గోవా పోలీసులు వెల్లడించారు. సమాచారం తెలుసుకున్న ఎమర్జెన్సీ సర్వీసెస్ సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు తెచ్చేందుకు ప్రయత్నించారు. సహాయక



చర్యలు చేపట్టి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. జాతర దృష్ట్యా వచ్చే రద్దీని నియంత్రించేందుకు ఆలయ నిర్వాహకులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి దౌప్రది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు తర్వగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ ఘటనపై గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆస్పత్రికి తొక్కిసలాటలో గాయపడిన వారిని పరామర్శించారు. అంతేకాకుండా ఘటనాస్థలాన్ని కూడా పరిశీలించారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనకు ఫోన్ చేసిన తొక్కిసలాట ప్రమాదంపై ఆరా తీసినట్లు పేర్కొన్నారు. అన్ని విధాలా అండగా ఉంటామని కేంద్రం భరోసా ఇచ్చినట్లు తెలిపారు.



# డ్రాగన్ రహస్యాలు చెప్పండి

## జిన్‌పింగ్ అసంతృప్తులకు యుఎస్‌ఎ ఆఫర్

**వాషింగ్టన్, మే 3:** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పాలనలో అణచివేతను ఎదుర్కొంటున్న అక్కడి ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశిస్తూ అమెరికా నిఘా సంస్థ సిఐఎ సంచలన ప్రకటన చేసింది. 'రండి.. మాతో కలిసి పనిచేయండి' అంటూ మాండరిన్ భాషలో రిక్రూట్‌మెంట్ విడియోలను విడుదల చేసింది. సైనిక పరంగా, వ్యూహాత్మకంగా చైనా తమకు అతిపెద్ద విరోధిగా భావిస్తున్న అగ్రరాజ్యం బీజింగ్ చేపడుతున్న గూఢచర్య ఆపరేషన్లకు ప్రతిచర్యగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది. చైనా అధికారుల నుంచి రహస్యాలు సేకరించేందుకే ఈ విడియోలని సిఐఎ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిప్ చెప్పడం గమనార్హం. 'నిఘా వ్యవస్థలో మానవ వనరులను పెంచుకోవడంతో పాటు చైనాపై మరింత దృష్టి పెట్టేందుకు ఈ చర్యలు చేపట్టాం. ఆర్థికంగా, సైనికపరంగా, సాంకేతికతంగా ప్రపంచంపై ఏక ఛత్రాధిపత్యం చెలాయించాలని చైనా భావిస్తోంది. ఆ దేశం నుంచి మాకు గూఢచర్యం ముప్పు పొంచి ఉంది. దాన్ని పరిష్కరించుకునేందుకే ఈ విడియోలు విడుదల చేశాం. చైనా అధికారుల నుంచి రహస్యాలు సేకరించడమే వాటి లక్ష్యం' అని రాట్‌క్లిఫ్ వెల్లడించారు. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఎ) యూట్యూబ్, 'ఎక్స్' ఖాతాల్లో ఈ రెండు విడియోలను విడుదల చేయగా గంటల వ్యవధిలోనే 50 లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయి.

రెండు నిమిషాలకుపైగా నిడివి ఉన్న ఈ విడియోల్లో అధ్యక్షుడు జిన్‌పింగ్ కమ్యూనిస్టు పార్టీలో అవినీతి వ్యతిరేక ఉద్యమం పేరుతో రాజేసిన నిప్పును ఉదహరిస్తూ సినిమాటిక్ సన్నివేశాలను జోడించారు. నిజాయితీగా పనిచేస్తున్న ఓ పార్టీ నాయకుడు అధికార ఒత్తిళ్లకు తలొగ్గాల్సిన పరిస్థితిలో ఉంటాడు. దాన్ని అంగీకరించలేక, భయంతో బతకలేక సిఐఎను ఆశ్రయిస్తున్నట్లుగా ఆ విడియోలో ఉంది.

'నా జీవితాన్ని, నా భవిష్యత్తును నా కంట్రోల్‌లో ఉంచుకోవాలంటే సిఐఎలో చేరాలి' అనే క్యాప్షన్‌తో అమెరికా సంస్థ ఈ విడియోలను విడుదల చేసింది. చైనా అధికారులకు మరింత చేరువ వ్వాలనే ఉద్దేశంతో మాండరిన్ భాషలో రూపొందించింది. ప్రస్తుతం ఈ విడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. వీటిపై చైనా ఇంకా స్పందించలేదు.

# రామ్ దర్బార్‌లో దేవతామూర్తుల విగ్రహాలు

**అయోధ్య, మే 3:** అయోధ్య రామాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రామాలయం మొదటి అంతస్తులోని రామ దర్బార్‌లో దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ముహూర్తం ఖరారైంది. పవిత్రమైన గంగా దసరా రోజున జూన్ 5న దేవతామూర్తులను ప్రతిష్ఠించనున్నారు. తర్వాతి రోజు (జూన్ 6) నుంచి రామయ్య దర్శనం కోసం భక్తులను అనుమతించనున్నారు. జూన్ 3 నుంచి అయోధ్య రామ మందిరంలో మూడు రోజులపాటు మతపరమైన కార్యక్రమాలు జరుగుతాయి. అన్ని విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ వేడుకలు జూన్ 5తో ముగుస్తాయి. ఆ తర్వాత రామ భక్తులకు దర్శనం లభిస్తుంది. రామదర్బార్‌లో రామయ్య, సీత, లక్ష్మణుడు, ఇతర దేవుళ్ల దర్శనం కోసం శ్రీరామజన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు కీలక నిర్ణయం తీసుకుంది. ముందుకుగా వచ్చేవారి కోసం 750 పాస్‌లను జారీ చేయాలని నిర్ణయించింది. దేవాలయ



ప్రాంగణంలో సమావేశమైన ఆలయ కమిటీ ఈ మేరకు వెల్లడించింది. రామాలయ నిర్మిస్తున్న ఎల్ అండ్ టీ, టాటా ఇంజినీర్లతో కలిసి ఆలయ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనుల పురోగతిపై ఆందోళన వ్యక్తం చేశారు.

ఆలయ సముదాయంలో నిర్మిస్తున్న ఏడు దేవాలయాల పనులు మే నెల చివరినాటికి పూర్తవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే రామాలయ సముదాయంలోని రెండు దేవాల యాల్లో మినహా అన్నింట్లోనూ ఉత్సవమూ ర్తులను ప్రతిష్ఠించారని నృపేంద్ర మిశ్రా తెలి పారు. మే 23న రామ దర్బార్ గర్భగుడిలో విగ్రహాలు ప్రతిష్ఠిస్తామని వెల్లడించారు. మే 30కంటే ముందే లక్ష్మణుడి విగ్రహాన్ని శేషావతార్ ఆలయంలో ప్రతిష్ఠ చేస్తామని పేర్కొన్నారు. అన్ని దేవాలయాలలో విగ్రహాలను ప్రతిష్టించిన తర్వాత పూజలు స్పష్టం చేశారు. జూన్ 3, 5 వరకు అయోధ్య రామాలయంలో మతపరమైన కార్యక్రమాలు జరుగుతాయి. ఆ తర్వాత భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేస్తాం. మొదటి అంతస్తులో భక్తుల బరువు, రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయాన్ని నిర్మించాం. మొదటి అంతస్తులోకి భక్తుల ప్రవేశం ఆధారంగా సీబీఆర్ఐ రూర్కీ మూడు నెలల పాటు అధ్యయనం నిర్వహిస్తుంది. ఆలయంలోని రాళ్లు ఏమైనా దెబ్బతిన్నాయా లేదా అని పరిశీలిస్తుంది. అందుకు ఆలయంలో 10 సెన్సార్లు ఏర్పాటు చేశామని నృపేంద్ర మిశ్రా తెలిపారు.



# పర్వతాల్లో సరదా హైకింగ్..

## కాళ్ల కింద రూ. 2.87కోట్ల నిధి

**ప్రాగ్వే, మే 3:** ప్రకృతిని ఆస్వాదిద్దామని హైకింగ్‌కు వెళ్లిన ఇద్దరు వ్యక్తులకు అనూహ్యంగా కోట్లాది రూపాయల సంపద దొరికింది. చెక్ రిపబ్లిక్‌లోని ఈశాన్య పర్వతాల్లో ఈ సంఘటన వెలుగుచూసింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం చెక్ రిపబ్లిక్‌లోని పోడ్కర్కోనోసి పర్వతాల్లో ఇటీవల ఇద్దరు పర్యాటకులు హైకింగ్‌కు వెళ్లారు. అలా వారు ముందుకు వెళ్తుండగా ఆ ప్రాంతంలో 598 బంగారు నాణేలు, ఆభరణాలు, పొగాకు సంచులు కనిపించాయి. అంత మొత్తాన్ని అక్కడ చూసిన పర్యాటకులు ఆశ్చర్యపోయారు. ప్రస్తుతం ఈ సంపద అంతా ఈస్ట్ బొహెమియన్ మ్యూజియంలో ఉంది. ఇది జరిగింది ఫిబ్రవరి నెలలో అయినా తాజాగా మ్యూజియం ఆ విషయాన్ని ఇప్పుడు వెల్లడించింది. స్వాధీనం చేసుకున్న నాణేలు 1808 కాలం నాటివిగా గుర్తించినట్లు తెలిపింది. ఫ్రాన్స్, బెల్జియం, ఒట్టోమాన్ సామ్రాజ్య కాలం నాటి ఆ నాణేలు 1921 తర్వాత ఎవరైనా దాచిపెట్టి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. వంద సంవత్సరాల క్రితమే వాటిని భూమిలో దాచిపెట్టినట్లు అంచనా వేస్తున్నారు. 'హైకర్స్ ఆ సంపదను చూపించినప్పుడు నేను ఎంతో ఆశ్చర్యపోయా. వీటిని ఇంకా విశ్లేషిం చాల్సి ఉంది. అయితే ఆ విలువైన లోహాల ప్రారంభ విలువే రూ. 2.87కోట్లు (340,000 డాలర్లు)గా ఉండొచ్చు. భూమిలో విలువైన వస్తువులను నిధుల రూపంలో నిల్వ చేయడం ప్రీహిస్టారిక్ సమయంలో ఒక ఆచారంగా ఉండేది. అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న సమయంలో దానిని భూమిలో దాచి, తర్వాత వచ్చి దానిని తీసుకుందామనుకునే ఉద్దేశమే ఈ నిధి వెనక కారణం కావొచ్చు'అని మ్యూజియం ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. రెండో ప్రపంచయుద్ధ సమయంలో నాజీలు ఈనిధిని దాచి ఉండొచ్చన్న వాదనా ప్రచారంలో ఉంది. అయితే చెక్ రిపబ్లిక్ చట్టాల ప్రకారం ఆ నిధిలో పదిశాతం హైకర్స్‌కు దక్కొచ్చని ఉందని మీడియా కథనం పేర్కొంది.

# ఖండాంతర క్షిపణిని పరీక్షించిన పాక్



**న్యూఢిల్లీ, మే 3:** సర్ఫేస్ టు సర్ఫేస్ అబ్దలి బాలిస్టిక్ క్షిపణిని పాకిస్థాన్ పరీక్షించింది. శనివారం ఆ పరీక్ష జరిగింది. సుమారు 450 కిలోమీటర్ల దూరం ఆ క్షిపణి ప్రయాణించగలదు. పెహల్గామ్ ఉగ్రదాడి ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ ఆర్మీ సైనిక విన్యాసాలు చేపడుతున్నది. దానిలో భాగంగా క్షిపణి పరీక్ష జరిగినట్లు తెలుస్తోంది. అబ్దలి వెపన్ సిస్టమ్‌ను పాకిస్థాన్ టెస్ట్ చేసింది. ఇండస్ విన్యాసాల్లో భాగంగా ఆ వెపన్ వ్యవస్థను పరీక్షించినట్లు ఇస్లామాబాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఆ క్షిపణి పరీక్షించినట్లు ఐఎస్పీఆర్ పేర్కొన్నది. ఆర్మీ స్ట్రాటజీ ఫోర్సెస్ కమాండ్ ఆ పరీక్షను ప్రత్యక్షంగా వీక్షించింది. క్షిపణి పరీక్ష సక్సెస్ కావడంతో ప్రెసిడెంట్ అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌లు శుభాకాంక్షలు తెలి పారు. ఇండస్ కసరత్తుల్లో భాగంగానే ప్రయోగించామని పాక్ చెపుతోంది. సైనికుల కార్యాచరణ, సంసిద్ధతను నిర్ధారించడం, క్షిపణుల అధునాతన నావిగేషన్ వ్యవస్థ సహా కీలకమైన సాంకేతిక పరిమితులను ధృవీకరించడమే లక్ష్యంగా ఈప్రయోగంచేసినట్లు ప్రకటించింది. గతనెల 24,25 తేదీల్లో కరాచీ తీరం వెంబడి ఎకనామిక్ ఎక్స్‌క్లూజివ్‌జోన్‌లో భూతలం నుంచి గగనతలంపైకి క్షిపణి ప్రయోగాలు నిర్వహించేందుకు పాక్ నోటిఫికేషన్ విడుదలచేసింది. తర్వాత గతనెల 26,27 తేదీల్లో మరోసారి మళ్లీప్రకటనచేసింది. తాజాగా గతనెల 30, మే 2 మధ్య మరోసారి పరీక్షలుచేపడుతున్నట్లు ప్రకటించింది. అయితే పాక్ తరచూ ఇలాంటి ప్రకటనలు చేస్తూ భారత్‌ను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే గడచిన తొమ్మిది రోజులుగా వాస్తవాధీనరేఖ వెంబడి పాక్ సైన్యం వరుసగా కాల్పులు జరుపుతోంది. ఉగ్ర దాడి తర్వాత భారత్ తమపై ప్రతీకార దాడిచేసే అవకాశం ఉందని పాక్ మంత్రులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి ప్రభుత్వం సరిహద్దుల్లో భారీ సైన్యాన్ని మోహరిస్తున్నది.



## పెళ్లికాబోతున్న యువతిపై యాసిడ్ దాడి

**ఆజమ్‌ఘర్, మే 3:** ఉత్తరప్రదేశ్‌లో దారుణం జరిగింది. 25 ఏళ్ల యువతిపై ఓ వ్యక్తి యాసిడ్‌తో దాడి చేశాడు. ఆ దాడిలో ఆమె ముఖం, భుజం, మెడ, శరీర పైభాగం తీవ్రంగా కాలాయి. వివరాల్లోకి వెళ్తే ఈ ఘటన యూపీలోని మో జిల్లాలో జరిగింది. రీమాకు ఇటీవలే పెళ్లి ఫిక్సైంది. ఆ పెళ్లి కోసం ఆమె ఏర్పాట్లు చేసుకుంటోంది. ఖర్చుల కోసం బ్యాంక్‌కు వెళ్లి డబ్బులు తీసుకువస్తున్న సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెను అడ్డగించారు. దాంట్లో ఓ వ్యక్తి యాసిడ్ తీసి ఆమెపై చల్లాడు. నువ్వు నాకు దక్కకుంటే, ఇంకెవ్వరికీ దక్కవద్దు అంటూ వార్నింగ్ ఇచ్చాడు. నిందితుడిని రామ్ జనమ్ సింగ్ పటే ల్‌గా గుర్తించారు. అతను రిమాతో కొన్నాళ్లు రిలేషన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మరో వ్యక్తితో పెళ్లి కుదుర్చుకోవడాన్ని అతను వ్యతిరేకించాడు. మే 27వ తేదీన రీమా పెళ్లి జరగాల్సి ఉన్నది. యాసిడ్ దాడితో తీవ్ర గాయాలైన ఆమెను ప్రస్తుతం ఆస్పత్రిలో చేర్పించారు. ఆజమ్‌ఘర్‌లోని గ్లోబల్ ఆస్పత్రిలో ఆమెకు చికిత్స చేస్తున్నారు. నిందితుడు పటేల్‌తో పాటు మరో బైకర్‌ను అరెస్టు చేశారు. దాడికి వాడిన బైక్‌ను కూడా సీజ్ చేశారు. నిందితుడు తాను కేవలం రీమా వెనుక భాగంలో యాసిడ్ చల్లాలనుకున్నట్లు చెప్పాడు. ఒకవేళ ఆమె పెళ్లి ఆగిపోతే అప్పుడు ఆమెను పెళ్లి చేసుకోవచ్చు అన్న ఉద్దేశాన్ని అతను వ్యక్తం చేశాడు.



# సిఐఎలో భారీగా ఉద్యోగాలకు కత్తెర

**వాషింగ్టన్, మే 3:** అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం భారీ ఎత్తున ఉద్యోగాల్లో కోత విధిస్తున్న విషయం తెలిసిందే. ఈ ఉద్యోగాల తొలగింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇందులో భాగంగా అమెరికా ప్రభుత్వం తాజాగా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో సంస్కరణలకు సిద్ధమైంది. ఏజెన్సీలోని 1200 మంది ఉద్యోగులను తొలగించడానికి కసరత్తు జరుగుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఇదే పంథాలో మరికొన్ని ఏజెన్సీలలోనూ వేలాది ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని వెల్లడించాయి. అయితే ఈ నివేదికలపై సిఐఎ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో స్పందించాల్సి ఉంది.


సిఐఎలోని ప్రణాళికాబద్ధమైన కోతల గురించి అమెరికా ప్రభుత్వం చట్టసభ సభ్యులకు తెలియజేసినట్లు సమాచారం. ఏజెన్సీలో ఇకపై నియామకాల తగ్గింపునకు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఏజెన్సీలో కొత్త శక్తిని నింపడానికి మరింత మెరుగ్గా మార్చడానికి చేపట్టిన సమగ్ర వ్యూహంలో భాగంగా కొన్ని మార్పులు చేస్తున్నట్లు సిఐఎ ప్రతినిధి రాట్‌క్లిప్ తెలిపారు. తన నేతృత్వంలో సిఐఎ వ్యక్తిగత పక్షపాతాలు లేకుండా నిష్పాక్షి కంగా పని చేస్తోందన్నారు. ఎంత కష్టమైన ప్పటికీ తాము ప్రపంచంలో ఎవరూ వెళ్లలేని ప్రదేశాలు వెళ్లి ప్రతి మూలలోని నిఘా సమా చారాన్ని సేకరిస్తామన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల కోతల్లో భాగంగా ట్రంప్ యంత్రాంగం అక్కడి ప్రభుత్వ విభాగాలపై కొరడా ఝుళిపిస్తోంది. ఇందులో భాగంగా ఆరోగ్య శాఖలో 10వేల ఉద్యోగాలు, రెవెన్యూ సర్వీసులో 20 వేల ఉద్యోగాలు, 24వేల సైనిక ఉద్యోగాలు తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్మిక శక్తిని 82 వేల నుంచి 62 వేలకు తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉద్యోగాల తొలగింపునకు ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను అస్త్రంగా చేసుకుంది. ఈ మేరకు ఒక ఈ మెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు పంపారు. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు.

ఉద్యోగాలు మానేద్దామని అనుకొని ఆగిపోయిన వారు దీనిని ఎంచుకోవచ్చు. దీని ద్వారా ఇప్పటివరకు దాదాపు 40వేల మంది ఉద్యోగాల నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. దేశంలో అనవసర ఖర్చులు తగ్గించడమే లక్ష్యం గా ట్రంప్ డోజ్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగాల కోత విషయంలో మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం కీలక పాత్ర పోషించింది. ఈ ఉద్యోగాల తొలగింపు వల్ల అమెరికాకు వేల బిలియన్ డాలర్ల ఖర్చు మిగులుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

# దేశంలో పలు రాష్ట్రాల్లో పిడుగుల వానలు

**న్యూఢిల్లీ, మే 3:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పిడుగుల తో కూడిన వర్షం పడే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం ఇండియన్ మెటియరోలాజికల్ డిపార్టుమెంట్ హెచ్చరించింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్,విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు రాజస్థాన్ మొదలు పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, బీహార్ మీదుగా గంగా పరివాహక పశ్చిమబెంగాల్ వరకు పిడుగుల వాన పడే ప్రమాదం ఉందని ఐఎండీ పేర్కొంది. పైన పేర్కొన్న అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉందని తెలిపింది. అదేవిధంగా అసోం, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో జల్లులు కురుస్తాయని వెల్లడించింది. ఆయా



ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది.

## కూలి కుటుంబాన్ని చిదిమేసిన భారీ వర్షం



**న్యూఢిల్లీ:** ఆకస్మికంగా కురిసిన భారీ వర్షం ఒక వ్యక్తి జీవితాన్ని అతలాకుతలం చేసింది. చెట్టు కూలి అతడి ఇంటిపై పడింది. దీంతో కుటుంబంలోని వారంతా మరణించారు. భార్యా పిల్లలు చనిపోయారు. పేద కూలీ అయిన అతడు మాత్రమే బతికిబయటపడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ విషాద సంఘటన జరిగింది. శుక్రవారం ఢిల్లీలో కుండపోతగా వర్షం కురిసింది. నజాఫ్‌గఢ్‌లోని ఖర్ఖరి నహర్ గ్రామంలో నివసిస్తున్న 30ఏళ్ల పేద కూలీ అజయ్ ఇంటిపై వేప చెట్టు కూలింది. ఆ ఇంట్లో నిద్రిస్తున్న అతడి భార్య 28 ఏళ్ల జ్యోతి, ముగ్గురు పిల్లలైన ఏడేళ్ల ఆర్యన్, ఐదేళ్ల రిషబ్, ఏడు నెలల ప్రియాంష్ మరణించారు. గాయపడిన అజయ్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యాడు. అకాల వర్షం వల్ల కుటుంబంలోని వారందరినీ కోల్పోయిన అతడు ఒంటరిగా మిగిలాడు. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాకు చెందిన అజయ్ పేద వ్యవసాయ కూలీ. ఢిల్లీలోని ఖర్ఖరి నహర్ గ్రామంలోని శిథిలావస్థకు చేరిన చిన్న ఇంట్లో ఐదేళ్లుగా ఒంటరిగా నివసిస్తున్నాడు. పొలంలో పనులు చేసి జీవిస్తున్నాడు. కష్టపడిన డబ్బును సొంతూరిలో ఉంటున్న భార్యకు పంపేవాడు.

మరోవైపు అజయ్ ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని సొంత గ్రామానికి వెళ్లాడు. భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి ఢిల్లీలోని గ్రామంలో నివసిస్తున్న ఇంటికి తిరిగి వచ్చాడు. ముగ్గురు కొడుకులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న ఉద్దేశంతో వారిని స్కూల్‌లో చేర్పించాడు.ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాత మంచి ఇంట్లోకి మారాలని భావించాడు. కాగా, శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీవర్షానికి పాతఇంటిపై చెట్టు పడింది. ఆ ఇల్లు కూలడంతో అందులో నిద్రిస్తున్న అజయ్ భార్య, ముగ్గురు పిల్లలు మరణించారు. గాయాలతో బయటపడిన అతడు మాత్రమే ప్రాణాలు దక్కించుకున్నాడు. మరో వైపు కుటుంబ సభ్యులందరినీ అజయ్ కోల్పో వడం చూసి ఇరుగుపొరుగు వారు చలించి పోయారు. వర్షం అతడి కుటుంబానికి తీవ్ర నష్టం కలిగిం చిందని వాపోయారు. పొలంలో కష్టపడి పని చేసే పేద కూలీ, ఇతరులకు సహాయం చేసే అత డికి విధి ఇంత దారుణం చేస్తుందని ఎవరూ ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యుల తోపాటు సర్వం కోల్పోయిన అజయ్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు అభ్యర్థించారు.

## ఒక్కరూపాయి, కొబ్బరికాయతో వివాహం

**సహరాన్‌పూర్(యుపి),మే 3:** వరకట్నం కోసం వేధింపులు జరుగుతున్న ఈ కాలంలోనూ ఓ యువకుడు పెద్ద మనసును చాటుకున్నాడు. పెళ్లి సందర్భంగా అత్తామామలు ఇచ్చిన రూ.31 లక్షల వరకట్నాన్ని వాళ్లకే తిరిగి ఇచ్చేసి తోటి యువతకు ఆదర్శంగా నిలిచాడు. వరుడి సూచన మేరకు కేవలం ఒక రూపాయి నాణెం, ఒక కొబ్బరికాయతో మొత్తం వివాహ క్రతువును పూర్తి చేశారు. ఈ ఘటన హరియాణాలోని కురుక్షేత్రలో ఏప్రిల్ 30న జరిగింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని సహరాన్‌పూర్ జిల్లా భాబ్సి రాయ్ పూర్ గ్రామానికి చెందిన శ్రీపాల్ రాణా కుమారుడు వికాస్ రాణా యువ న్యాయవాది. అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి. ఆయన తండ్రి శ్రీపాల్ రాణా బీఎస్పీ టికెట్‌పై యూపీలోని కైరానా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేశారు. అయితే, శ్రీపాల్ రాణా కుమారుడు వికాస్ రాణాకు హరియాణాలోని లుక్షి గ్రామానికి చెందిన అగ్రికా తన్వర్‌తో పెళ్లి సంబంధం కుదిరింది. వివాహ ముహూర్తం ప్రకారం ఏప్రిల్ 30న వికాస్ రాణా కుటుంబం ఊరేగింపుగా హరియాణాలోని కురుక్షేత్రకు వెళ్లారు. ఆ నగరంలోని ఒక హోటల్‌లో అట్టహాసంగా వివాహ వేడుకకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా తిలకం వేడుక జరుగుతున్న సమయంలో వధువు తల్లిదండ్రులు, పెళ్లికొడుకు వికాస్ రాణాకు వరక



ట్నంగా రూ.31లక్షల నగదును ఇచ్చారు. అయితే వరుడు వికాస్, వరకట్నం తీసుకోకుండా పెద్ద మనసును చాటుకున్నాడు. వరకట్నం తీసుకోవడం, ఇవ్వడం సామాజిక దురాచారం అని చెబుతూ, ఆ డబ్బు తీసుకోవడానికి నిరాకరించాడు. ఆ డబ్బును పెళ్లి కూతురి తల్లిదండ్రులకు తిరిగి ఇచ్చేశాడు. తమకు వధువే ఒక కట్నం అని వికాస్ రాణా అన్నారు. దీంతో వికాస్ రాణా, అగ్రికా తన్వర్‌ల పెళ్లి వేడుకను కేవలం ఒక కొబ్బరికాయ, ఒక రూపాయి నాణెంతో జరిపించారు. కట్నం తీసుకోకపోవడం ద్వారా వికాస్ రాణా సభ్య సమాజానికి, ఈతరం యువతకు గొప్ప సందేశాన్ని ఇచ్చారు. నా కొడుకు వికాస్ రాణా కర్ణాటక హైకోర్టులో న్యాయవాది. కోడలు అగ్రికా తన్వర్ పోస్ట్ గ్రాడ్యు యేట్. అభ్యుదయ భావంతో నా కుమారుడు వరకట్నం తీసుకోలేదని శ్రీపాల్ రాణా చెప్పారు. ఇలాంటి ఘటనలు వరకట్నం కోరుకునే యువతకు చెంపదెబ్బ లాంటివని అంటున్నారు.

# సింధుజలాల మళ్లింపు నిర్మాణాలను పేల్చేస్తాం



## పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రేలాపనలు

**ఇస్లామాబాద్, మే 3:** పహల్గాంవ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడితో భారత్ పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఆ దాడి తర్వాత పాక్ నడ్డివిరిచేలా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. అందులో సింధుజలాల ఒప్పందం అమలు నిలిపివేత కూడా ఒకటి. దీని గురించి మాట్లాడుతూ తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రేలాపనలు చేసారు. సింధుజలాలను మళ్లించేందుకు భారత్ ఏ నిర్మాణం చేపట్టినా ధ్వంసం చేస్తామంటూ ప్రేలాపనలు చేసారు. పహల్గాంవ్‌లోని బైసారన్ లోయలో గతనెల 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇలా ఇరుదేశాలమధ్య వైషమ్యాలు తారస్థాయికిచేరిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే ఇందుకు ప్రతిగా నదీజలాల ఒప్పందాన్ని పక్కనపెట్టడం ఇదేప్రథమం. పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావంచూపిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఈ ఒప్పందం నిలిపివేత పాక్ నేతలు పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసారు. పాక్ మాజీ విదేశాంగమంత్రి పిపిపి చీఫ్ భిలాలవల్ భుట్టో జర్దారీ నోరు పారేసుకున్నారు. సింధునదిలో నీరు పారకపోతే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసారు. సింధూనది తమదేనని ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ పలు అసందర్భపు వ్యాఖ్యలు చేసారు.

# రారెత్తిస్తున్న వాతావరణం

## మూడు రోజుల పాటు వర్షాలే

**విశాఖపట్నం, మే 3, ప్రభాత వార్త**

గతంలో ఎన్నడూ చూడలేని వాతావరణాన్ని రాష్ట్ర ప్రజలు తొలిసారిగా చూస్తున్నారు. మధ్యాహ్నం వరకూ భరించలేని ఎండ, ఉక్కపోత, తర్వాత భయంకరమైన ఉరుములు, మెరుపులతో పెను గాలులతో కూడిన వర్షం. కొన్ని చోట్ల ఎండ కాస్తుండగానే వర్షం పడుతుంది. ఈ విచిత్ర వాతావరణం మునుపెన్నడూ చూడనిది. మాడుపగిలేలా ఎండలు రారెత్తిస్తుండగా.. మరోవైపు భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ బిగ్ అప్డేట్ ఇచ్చింది. ద్రోణి ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉత్తర-దక్షిణ ద్రోణి ఇప్పుడు ఆగ్నేయ రాజస్థాన్, పొరుగు ప్రాంతాలపై నున్న ఉపరితల ఆవర్తనం నుండి గుజరాత్, మహారాష్ట్ర, అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. ఆంధ్ర ప్రదేశ్, యానంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణ, నైరుతి గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే మూడ్రోజుల్లో ఏపీ అంతటా మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పిడుగులతోపాటు గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అలర్ట్ జారీ చేసింది. మంచి వేసవిలో మూడు రోజుల పాటు వర్షాలతో ఉత్తరాంధ్ర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కనువిందు చేయనుంది.

# నక్కపల్లిలో వర్ష భీభత్సం

**నక్కపల్లి, మే 3, ప్రభాతవార్త :**

మండలంలోని శనివారం మధ్యాహ్నం ఊహించని విధంగా అకాల వర్షానికి అపార నష్టం సంభవించింది. పెద్ద ఎత్తున వీచిన గాలులకు ఉరుములు మెరుపులకు భారీ వృక్షాలు కొబ్బరి, తాటి చెట్లు నేలకొరిగాయి. కొన్నిచోట్ల ఇళ్లపై పడ్డాయి ఎక్కడికక్కడ విద్యుత్ స్తంభాలు గాలికి పడిపోవడంతో పలు గ్రామాలు అంధకారంలో మునిగిపోయాయి. రహదారులపై చెట్లు పడిపోవడంతో రాకపోకలు స్తంభించాయి. రైతులు ఊహించని ఉరుములతో కూడిన గాలి వర్షం కురవడంతో పలుచోట్ల పెద్ద ఎత్తున నీరు చేరింది. మండలంలోని రాజయ్యపేట గ్రామంలో అయితే పెద్ద ప్రమాదం తప్పింది. వీచిన గాలులకు చెట్లు విద్యుత్ స్తంభాలు ఇండ్లపైన ఒక్కసారిగా పడడంతో భయభ్రాంతులకు గురయ్యారు. అప్రమత్తమైన విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ముందస్తు చర్యలో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మండల కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీ, కొత్తపేట, ఉపమాక, నక్కపల్లి దళిత కాలనీ తో పాటు పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకి వాలిపోయాయి. చెట్లు ఇళ్లపై పడిపోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఒక షాపు పైనుంచి రేకులు గాలిలో ఎగిరి చక్కర్లు కొట్టాయి. సుమారు గంటపాటు ఈ అకాల వర్షానికి వీచిన గాలులు పలుచోట్ల గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యారు. ముఖ్యంగా మామిడి రైతుకు అపార నష్టం సంభవించింది. అకస్మాత్తుగా సంభవించిన ఈ భారీ వర్షానికి పలు గ్రామాలు అతలాకుతలం అవడంతో తహశీల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు స్పందించి ఆదుకునే చర్యలు చేపట్టారు. ఎక్కడైతే విద్యుత్ స్తంభాలు పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందో ఆయా గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. కాగా పాయకరావుపేట నియోజకవర్గంలో కూడా వర్షం కారణంగా అపార నష్టం సంభవించింది.

## నర్సీపట్నం నియోజకవర్గానికి

# 6 రోడ్డు పనులకు అనుమతి

(7వ పేజీ నుంచి తరువాయి)

ఎ.ఎల్.పురం నుండి కొంకాసింగి వరకు 3.1 కిలోమీటర్ల రోడ్డు పనులు, బయ్యపురెడ్డిపాలెం నుండి లింగాపురం, వెంకటాపురం మీదుగా కోడవటిపూడి వరకు 6.6 కిలోమీటర్ల రోడ్డు, వేములపూడి నుండి అమలాపురం, కన్నంపేట మీదుగా వెలగపూడి వరకు 6 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతు పనులు చేపట్టనున్నారు. ఈ రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి అయితే నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. గ్రామీణ ప్రాంతాలకు మంచి సంబంధాలు ఏర్పడతాయి. గత రెండు రోజుల క్రితం స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో రూ.6.55 కోట్లతో 9 రోడ్డు పనులకు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త 6 వర్కులతో కలిపి, ఆయన నిరంతర కృషితో ఇప్పటివరకు నర్సీపట్నం నియోజకవర్గానికి 10 నెలల కాలం లో రూ.117 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకురావడంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విజయవంతం అయ్యారు.

# గేమ్ ఛేంజర్‌గా మారనున్న కులగణన

(7వ పేజీ నుంచి తరువాయి)

సామాజిక, ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. నెహ్రూ ప్రధాని గా వున్నపుడు 1951 లో స్వస్తిపలికారు, బిసి వ్యతిరేక విధానాలతో వారి హక్కులను కాంగ్రెస్ వారు కాలరాశారని అన్నారు. అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా వున్నపుడు, జాతీయస్థాయిలో కమిషన్ ఏర్పాటు చేసి సామాజికంగా వెనుకబడ్డకులాలని గుర్తించమన్నారు. బిసి కులాలను గుర్తించాలని అనేక సిఫార్సులను ప్రతిపాదించినా ఎలాంటి చర్చ పార్లమెంటులో చేయలేదని, మండల్ కమిషన్ నివేదికపై చర్చజరపకుండా ఇందిరాగాంధీ కూడా తొక్కిపెట్టారని అన్నారు. ప్రధాని హోదాలో నెహ్రూ ముఖ్యమంత్రులకు లేఖ రాసి కులగణనను ఆపించారని, ఆ తర్వాత ప్రైవేటు సంస్థలతో జరిపిన సోషియో ఎకనామిక్ కేస్ట్ సెన్సస్ లో ఎన్నో తప్పిదాలు దొర్లాయని అన్నారు. రాహుల్ గాంధీ రాజకీయ దుర్బుద్ధితో ఓట్ల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఆ తర్వాత ప్రైవేటు సంస్థలతో జరిపిన సోషియో ఎకనామిక్ కేస్ట్ సెన్సస్ లో సామాజిక ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. 2018 లో ప్రధాని మోదీ జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించారని, నీట్ పరీక్షల్లో కూడా 27 శాతం రిజర్వేషన్ ఇవ్వడం వల్ల బీసీ బిడ్డలకు అవకాశం దక్కినట్లయ్యిందని అన్నారు. కులగణనలో ఉద్యోగాల ప్రాతినిధ్యం కూడా తీసుకోవాలని, బీహార్ ను ఆదర్శంగా తీసుకోవాలని, తెలంగాణను కాదని అన్నారు. జనగణనలో భాగంగా జరగబోయే కులగణన గేమ్ ఛేంజర్ గా మారబోతోందని, సామాజిక సమతుల్యత కు పెద్దపీట వేస్తున్నామని, శాస్త్రీయ పద్ధతిలో చేస్తోన్న సెన్సస్ కు ప్రజలంతా సహకరించాలని కోరారు.

# రెండవ రోజు నిరవధిక మన్యం బంద్ సక్సెస్

(7వ పేజీ నుంచి తరువాయి)

జరిగింది.మన్యం బంద్ కారణంగా పాడేరు పట్టణంలో ఎటువంటి వాహనాలు నడవకుండా పట్టణంలో ఉన్న పలు చోట్ల రహదారులను దిగ్బంధించారు. దీంతో వాహనాలు తిరగక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.పాడేరు - అరకు వెళ్లే ప్రధాన రహదారి తలారిసింగి కల్వర్టు వద్ద రోడ్డుకు అడ్డంగా కర్రలను పెట్టి రోడ్డును దిగ్బంధించారు.అక్కడే బంద్ నిర్వాహకులు వంటా వార్పు నిర్వహించి అనంతరం బంద్ నిర్వాహకులు రోడ్డుపై భోజనాలు చేశారు.అక్కడే వివిధ సంఘాల ప్రజా గిరిజన సంఘాల నాయకులు పాటలు పాడుతూ థింసా నృత్యాలు చేశారు.రెండవ రోజు మన్యం బంద్ సందర్భంగా పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో శనివారం తెల్లవారు జాము నుంచే మండు కురుస్తున్నా లెక్క చేయకుండా అరకు ఎంపీ తనూజ రాణి,మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి,అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ,సాధన కమిటీ,గిరిజన సంఘం,వివిధ ప్రజా సంఘాలు ప్రతినిధులు, సాధన అధ్యక్షులు కుడుముల కాంతారావు,కన్వీనర్ కూడా రాధాకృష్ణ,గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స,డీ.ఈ.ఓ. కేంద్ర కమిటీ ప్రతినిధి మాణిక్యం సమర్దన్,కూడా సుబ్రమణ్యం,వివిధ సంఘాల ప్రతినిధులు,బంద్ నిర్వాహకులు అరకు సన్నాలి రోడ్డుపైకి వచ్చి బంద్ విజయవంతానికి కృషి చేశారు.బంద్ కారణంగా రెండవ రోజు కూడా ఆర్టీసీ బస్సులు పాడేరు డిపోకే పరిమితం అయ్యాయి.పాడేరు పట్టణంలో రెండు రోజులు పాటు వ్యాపార లావాదేవీలు స్తంభించిపోయాయి.మైదాన ప్రాంతాల నుంచి ఎటువంటి వాహనాలు రాకపోకలు సాగించలేదు.బంద్ నిర్వాహకులు ప్రధాన రహదారుల పై ఎక్కడికక్కడే రహదారులు దిగ్బంధించారు.అలాగే జిల్లా కేంద్రం పాడేరు చెక్ పోస్టు వద్ద ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు,బంద్ నిర్వాహకులు రోడ్డుకు అడ్డంగా బైఠాయించి చెక్ పోస్టును దిగ్బంధించారు.అలాగే గాలికొండ వద్ద రోడ్లను అడ్డంగా పెట్టి వాహన రాకపోకలను స్తంభింప జేశారు.రెండవ రోజు బంద్ విజయవంతానికి ప్రజా సంఘాలు,ఉద్యోగ సంఘాలు ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు.బంద్ లో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ దీనబంధు సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మద్దిగ్రామంలో గడ్డిమందు తాగి ఒక వ్యక్తి మృతి.

**పద్మనాభం, మే 3, ప్రభాతవార్త:**

మండలంలోని మద్దిగ్రామంలో గడ్డిమందు తాగి శనివారం ఒక వ్యక్తి మృతి చెందినట్లు సి.ఐ.సి.హెచ్.శ్రీధర్ చెప్పారు. ఈ సంఘటనపై ఆయన చెప్పిన వివరాలు ప్రకారం ఇదే గ్రామానికి చెందిన కంటుబోతు సన్యాసినాయుడికి చెందిన కుమారుడు గతంలో మృతిచెందడంతో సన్యాసినాయుడు మనస్తాపానికి గురై మద్యానికి బానిసయ్యాడు.దీంతో సన్యాసినాయుడు శుక్రవారం గడ్డిమందు తాగడంతో చికిత్స నిమిత్తం బంధువులు విజయనగరం మహారాజా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో సన్యాసినాయుడు మృతిచెందినట్లు పోలీసులు చెప్పారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## నేడు భగీరథ మహర్షి జయంతి

**గాజువాకలో జరగనున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమం**

**-హాజరు కానున్న మంత్రి సవిత,టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా**

**గాజువాక,మే 03,ప్రభాతవార్త:**

సగరుల కుల దైవం భగీరథ మహర్షి జయంతిని ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. దీనిలో భాగంగా విశాఖలోని గాజువాకలో భగీరథ మహర్షి రాష్ట్ర స్థాయి జయంతి నిర్వహించనున్నారు. ఈ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా భగీరథుని విగ్రహాన్ని మంత్రి సవిత ఆవిష్కరించనున్నారు. భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీచేసిన విషయం విధితమే. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీచేశారు.

# కష్టపడినా.. దక్కని ఫలితం

(7వ పేజీ నుంచి తరువాయి)

సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా గతంలో దైవ దర్శనానికి వచ్చిన భక్తులు అగచాట్లు పడడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు రావడం తెలిసిందే. ఈసారి అటువంటివి పునరావృతం కారాదని పక్కగానే ఏర్పాట్లు చేశారు. ముందురోజు ఆలయానికి వచ్చిన భక్తులు కూడా ఏర్పాట్లు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసారి వీఐపీల హవాకు కూడా కళ్లెం వేసారు. చందనోత్సవం సూపర్ సక్సెస్ అవుతుందని అంతా భావించారు. కానీ వినూత్న రీతిలో ఒకవైపు చందనోత్సవం... మరోవైపు విషాదం జరగడం ఎపుడూ జరగనిది. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు, అధికారులు పడ్డ శ్రమకు గుర్తింపు లేకపోవడం కేవలం ఒక గోడ కారణంగా సంభవించడం విశేషం. చందనోత్సవ చరిత్ర లో ఇంత పెద్ద దుర్ఘటన జరగడం చూసి జిల్లా కలెక్టర్ నిరాశ, నిస్పృహలలో మునిగిపోయారు. చందనోత్సవం చరిత్ర లో మునుపెన్నడూ ఇంత గ్రాండ్ గా జరగలేదు అని నిరూపించాలనుకున్న ఆయన ప్రకృతి దెబ్బకు నీరుగారిపోయారు.

**ఊహించని ప్రమాదం....**

చందనోత్సవం ఏర్పాట్లు పగడ్బంధీ గా చేసి ప్రశాంతంగా ఇళ్లకు వెళ్లి నిద్రపోయిన అధికారులకు తెలియదు అది కాళరాత్రి అవుతుందని. తెల్లవారుజామున రెండు గంటల సమయంలో మెల్లగా ప్రారంభం అయిన గాలీ వర్షం అంతకంతకు తీవ్ర రూపం దాల్చింది. ప్రచండ గాలుల దాటికి ప్రచార హోర్డింగులు, టెంట్లు కూలిపోయాయి. విద్యుత్ వైర్లు తెగిపడడంతో అంధకారం అలుముకుంది. నూతనంగా ఫ్లయాస్ ఇటుకలతో నిర్మించిన గోడ ఈ ధాటికి కూలిపోయింది. శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామి చందనోత్సవంలో ఎన్నడూ జరగని ప్రమాదం చోటు చేసుకుంది. ఏకంగా ఏడుగురు భక్తులు మృతి చెందడం అందరిలోనూ పెను విషాదాన్ని నింపింది. ఒక్కరోజు మాత్రమే లభించే అప్పన్న నిజరూపదర్శనం చేసుకుని పులకించాలని వచ్చిన భక్తులు ఇలా అర్ధాంతరంగా మృతి చెందడం అందరిని కలచివేసింది. సింహాచలం ఆలయం చరిత్రలో తొలిసారిగా ఇంత పెద్ద ప్రమాదం జరగడంతో చందనోత్సవం ఎంతగా విజయ వంతమైనప్పటికి ఆ ఆనందం ఎవరిలోనూ కనిపించలేదు. మృతుల్లో ఇద్దరు యువ దంపతులు, ఒకే కుటుంబం లో నలుగురు మృతి చెందడం, అడవివరానికి చెందిన యడ్ల వెంకటరావు, తూర్పు గోదావరి జిల్లా అంబాజీపేట ప్రాంతానికి చెందిన ఇద్దరు ప్రాణ స్నేహితులు మృతి చెందడం అందరినీ కలిచివేసింది.సింహాచలం ఆలయంలో విషాద సంఘటన చోటుచేసుకుందని తెలిసినా భక్తులు ఎక్కడా తగ్గలేదు. సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే లభించే అప్పన్న నిజరూపదర్శనం చేసుకోవడానికి పోటెత్తారు. ఒకవైపు మృతదేహాల వెలికితీత, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడం, మృతుల కుటుంబాలకు విషయం తెలియచేయడం, మరోవైపు పోటెత్తిన భక్తులకు ఇబ్బందులు కలుగకుండా దైవ దర్శనాలు చేయించడం. నిజంగా అధికారులు గొడ్డులా కష్టపడ్డారనే చెప్పాలి. తిండి, నిద్ర లేకుండా కొండమీద చందనోత్సవం పూర్తి అయ్యేవరకు విధి నిర్వహణలో ఉండడం గొప్ప విషయం. ఈ క్రెడిట్ జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్ కు దక్కుతుంది. కుటుంబంతో స్వామి వారి దర్శనం చేసుకుందామని భావించిన ఆయన దుర్ఘటన జరగడంతో అసలు ఇంటికే పోలేదు. ఆ ప్రమాదం మినహా మిగతా ఉత్సవమంతా ఎంతో విజయవంతమైంది. సుమారు 20 గంటలకు పైగా 1.16 లక్షల మంది భక్తులు సింహాద్రి నాథుడిని దర్శించుకొని నిజరూప దర్శనంతో తరించారు. జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ తో పాటు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రతబాగ్చి తదితర అధికారులు కూడా తమ హోదా మరిచిపోయి భక్తులకు సేవలు అందించడంలో నిమగ్నమయ్యారు. జరిగింది చిన్న ప్రమాదం కాదని ముందుగా జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ మాత్రమే గుర్తించారు. వెంటనే తన వద్దనున్న వాకీటాకీలో ఒక్కసారిగా జిల్లా అధికార యంత్రాంగంతో పాటు అవసరమైన వారందరిని క్షణాల్లో కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఐఏఎస్ అధికారి అయి ఉండి కూడా ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ లా ట్రాఫిక్ క్రమబద్దీకరణ కు నడుం బిగించారు. అక్కడ నుంచి ఆయన నిరంతరం కొండపైనే ఉండి సేవలు అందించారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి, విషాద ఘటన జరిగిన వెంటనే తేరుకుని అందుకు తగ్గ ఏర్పాట్లు చేయడంలో జిల్లా కలెక్టర్ పడిన కష్టం అధికారపార్టీ ప్రజా ప్రతినిధులకు తెలియనిది కాదు. వ్యక్తిగతంగా ఆయనను ప్రశంసించారే తప్ప బాహాటంగా ఆ పని చేయలేకపోయారు. కానీ కొండపై ఉన్న భక్తులు, మీడియా తో పాటు వివిధ వర్గాలు జిల్లా కలెక్టర్ శ్రమను గుర్తించారు. చందనోత్సవం భారీ ఏర్పాట్ల బాధ్యతను భుజాన వేసుకుని మరోవైపు కీలకమైన మేయర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టడం, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని దిగువ స్థాయి అధికారులకు అప్పగించకుండా తానే నిర్వహించడం, మరోవైపు వీఐపీల తాకిడి, ఇన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినప్పటికీ గుర్తింపు లేకపోవడం కొసమెరుపు.

## మేయర్ కు అభినందనలు తెలిపిన కొప్పల రమేష్ దంపతులు



**తగరపువలస మే 3 ప్రభాతవార్త**

విశాఖపట్నం జీవీఎంసీ మేయర్ గా ఎన్నికైన పీలా.శ్రీను కి మాజీ చైర్మన్ జివిఎంసి కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి రమేష్ దంపతులు శనివారం మేయర్ నివాసానికి వెళ్లి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొప్పల. కృష్ణారావు, మాదాబత్తుల. త్రినాధ్, తెడ్లపు. చంటి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాటర్ ట్యాంకులో పడి వ్యక్తి మృతి

**గాజువాక,మే 03,ప్రభాతవార్త:**



వాటర్ ట్యాంక్ లో పడి ఓ యువకుడు మృతి చెందాడు. గాజువాక పోలీస్టేషన్ పరిధి జీవీఎంసీ 59 వ వార్డు గాజువాక డిపో వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.... జీవీఎంసీ 59వ వార్డ్ గాజువాక డిపో నక్కవాని పాలెంలో ప్రసాద్ రెడ్డి(40) అనే వ్యక్తి తన సోదరి వద్ద నివాసం ఉంటున్నాడు. గత కొంత కాలంగా మతిస్థిమితి సరిగ్గా లేకపోవడంతో అక్కడ ఇక్కడ తిరుగుతూ పిచోడు ల ప్రవర్తించ్చేవాడు. శనివారం డిపో వద్ద సగం నిర్మాణంలో నున్న మున్సిపల్ వాటర్ ట్యాంకులో దూకి చనిపోయాడు. విషయం తెలుసుకున్న వార్డ్ కార్పొరేటర్ భర్త పుర్రె సురేష్ యాదవ్ గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న గాజువాక పోలీసులు మృతిడిని ట్యాంక్ నుంచి బయటకు తీసి పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## అప్పన్న దర్శించుకున్న అచ్చం నాయుడు



**సింహాచలం ప్రభాతవార్త 3 మే 2025..**

. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్,పశు సంవర్ధక,పాడిపరిశ్రమలాభివృద్ధి మరియు మత్స్యశాఖ... మంత్రివర్యులు కింజరపుఅచ్చంనాయుడు దంపతులు. స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ సహాయకార్యనిర్వహణాధికారి నక్కాన ఆనందకుమార్ ధ్వజ స్తంభము వద్ద ఆహ్వానం పలకి ఆలయ అర్చకులు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికి ముందుగా స్వామివారి కప్పస్తంభం ఆలింగనం తదుపరి స్వామి వారి దర్శనము చేశారు. వేద పండితులచే వేద ఆశీర్వచనం అనంతరము ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు వీరితో ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి విక్రమ్ పి ఆర్ ఓ నాయుడు తదితరులు ఉన్నారు.

# గాజువాక కూడలిలో చిన్నారులతో బిక్షాటన

## పలువురు మహిళలను అదుపులోనికి తీసుకున్న గాజువాక పోలీసుల

**గాజువాక,మే 03,ప్రభాతవార్త:**

గాజువాక కూడలిలలో చిన్నారులతో బిక్షాటన చేస్తున్న పలువురు మహిళలను శనివారం గాజువాక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాత గాజువాక, శ్రీనగర్, షీలా నగర్ జంక్షన్లలో మహిళల వేధింపులు ఎక్కువ అయ్యాయని పలువురు వాహన చోదకుల నుంచి ఫిర్యాదులు అందడంతో గాజువాక సీఐ పార్థసారథి, సిబ్బంది రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే చిన్నారులతో బిక్షాటన చేయిస్తున్న విషయం తెలియగానే కొంతమంది మహిళా సభ్యులను అదుపులోకి తీసుకున్నామని, చిన్నారులను నగరంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు చెప్పారు. పౌర జీవనానికి,స్వేచ్ఛ కు ఆటంకం కలిగించిన వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని సి ఐ పార్థసారథి తెలిపారు.

## మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

జననేత ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి అన్నారు. జననేత పత్రిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుటెండలో ఆరోగ్యకరమైన ఔషధ గుణాలు కలిగిన మజ్జిగను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో వాతావరణ సమతుల్యానికి ప్రతిఒక్కరూ శ్రద్ధ వహించాలన్నారు.మజ్జిగ చలివేంద్రం అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం నాడు జననేత పత్రిక సామాజిక సేవగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. పాత్రికేయులకు స్వేచ్ఛనివ్వడం ద్వారా సమాజంలో రుగ్మతలు తొలగి అభివృద్ధి సాధించడానికి వీలుపడుతుందన్నారు. ఓ పాత్రికేయునిగా సామాజిక సేవా దృక్పథంతో పత్రిక ఎడిటర్ దాసరి శివ కుమార్ రెడ్డి స్పందించడాన్ని ఆయన ప్రశంసించారు. జాతీయ రహదారి ప్రక్కన ఈ చలివేంద్రాన్ని పాదచారులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జననేత సంపాదకులు దాసరి శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పత్రికను దిగ్విజయంగా నడుపుతున్న తాము సామాజిక సేవల పట్ల కూడా ఆసక్తి చూపుతున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతీఏటా వేసవిలో 45 రోజులపాటు మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ ఔషధ గుణాలు గల మిశ్రమాలతో మజ్జిగను తయారు చేస్తున్నట్టు తెలిపారు. నగరంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో అత్యంత సమర్ధవంతంగా వ్యవహరిస్తున్న నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఈ మజ్జిగ చలివేంద్రం కార్యక్రమానికి హాజరు కావడం పట్ల శివకుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. అర్చకులు సంతోష్ శర్మ ఆశీర్వచనాలతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో జననేత పత్రిక న్యూస్ డెస్క్ ఇన్చార్జి డిఎస్ఎస్-ఎస్కే హరనాథ్, సిటీ టౌన్ రిపోర్టర్ ఎస్.నారాయణరావు, అడ్మినిస్ట్రేటివ్ ఇన్చార్జి ఉల్లాకుల గంగాధర్, పేజ్ డిజైనర్ ఆర్వి సంధ్య, ఫొటోగ్రాఫర్ వాకాడ చంద్రశేఖర్ రెడ్డి, స్వామ్నా ప్రధాన కార్యదర్శి మానాపురం కిషోర్, ఉపాధ్యక్షులు ఎస్.అరుణ్ కుమార్, కడలి ప్రసాద్, వేమన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నీలాపు వివేకానంద రెడ్డి, అధ్యక్షులు, న్యాయవాదుల సంఘ మాజీ అధ్యక్షులు గొరుసు మహేశ్వర రెడ్డి, రిటైర్డ్ ఎమ్మార్వో సత్తి నాగేశ్వర రెడ్డి, పులగం సూర్యనారాయణ రెడ్డి, దల్లి రామకృష్ణా రెడ్డి, కర్రి రామా రెడ్డి, డివిఎస్ ప్రసాద్ రెడ్డి, ఈశ్వర రెడ్డి, కొయ్య వెంకటరమణా రెడ్డి, సంజీవ రెడ్డి, జీవీఎంసీ 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, 24వ వార్డు టీడీపీ ఇన్చార్జి బర్ల బాలకృష్ణ, ఎంవీపీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సిబ్బంది నాగేశ్వరరావు, సురేష్, అచ్చి రాజేశ్వర రెడ్డి, యర్రాజి రెడ్డి, ధర్మేంద్ర రెడ్డి, మధు కిరణ్ రెడ్డి, జర్నలిస్టు సాయి సంతోష్ పట్నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో అతిధులకు శ్రీ భూలోకమాత అమ్మవారి చిత్రపటాలను అందజేశారు.

## దాకమర్రి హత్య కేసులో మిస్టరీ చెందించిన పోలీసులు


**భీమిలి దాకమర్రిలో జరిగిన మహిళా హత్య కేసును 12 గంటల్లో చేదించిన ఏసీపీ అప్పలరాజు**

**వివాహేతర సంబంధమే హత్యకు కారణమని వెల్లడి**

**నిందితుడు దివిస్ ఉద్యోగిగా గుర్తించిన భీమిలి పోలీసులు**

**కత్తితో మహిళల గొంతు కోసి పెట్రోల్ పోసి ఆత్మహత్యగా చిత్రీకరించిన నిందితుడు**

**భీమునిపట్నం మే 3 ప్రభాతవార్త :**



భీమిలి దాకమర్రి మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో నార్త్ ఎసిపి అప్పలరాజు ఘటన జరిగిన 12 గంటల లోపే ఈ కేసును చేదించారు. ఆరు బృందాలతో నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టి 40 నిమిషాల్లోనే నిందితుడిని పట్టుకున్నారు. విచారణలో పలు విషయాలను తెలుసుకున్నారు. వివాహేతర సంబంధం నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. వివరాల్లోకెళ్తే రాయగడ ప్రాంతానికి చెందిన నిందితుడు క్రాంతి కుమార్(35) పార్వతీపురానికి చెందిన ఒక మహిళను వివాహం చేసుకున్నాడు. అతను దీవిస్ లో పనిచేస్తున్నాడు. ఉద్యోగ రీత్యా తన కుటుంబాన్ని తగరపువలసకు తరలించాడు. అక్కడే తన భార్యతో కాపురం పెట్టాడు. ఇదిలా ఉండగా అతడికి మరొక ఆమెతో పరిచయం ఏర్పడింది. ఆమెను తీసుకువచ్చి మారికవలస వద్ద గల రాజీవ్ గృహకల్ప కాలనీలో ఒక ఇల్లు తీసి పెట్టి ఆమెతో గత కొంతకాలంగా సహజీవనం చేస్తున్నాడు. ఇదిలా ఉండగా ఆ పక్క ఇంట్లో ఉంటున్న కానూరి వెంకటలక్ష్మి(38) అనే మహిళతో క్రాంతి కుమార్ కు పరిచయం ఏర్పడింది. నాలుగేళ్ల నుండి వీరిద్దరికీ పరిచయం ఉంది. వెంకటలక్ష్మితో అతను చనువుగా ఉండేవాడు. ఇద్దరు కలిసి బయట తిరుగుతూ ఉండేవారు. అయితే అప్పటికే వెంకటలక్ష్మికి పెళ్లి అయ్యి తన భర్త చనిపోవడం జరిగింది. ఆమెకు డిగ్రీ, ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. క్రాంతి కుమార్ వెంకటలక్ష్మితో తరచూ చనువుగా ఉండటం గమనించిన అతనితో సహజీవనం చేస్తున్న మరో మహిళ తరచుక్రాంతి కుమార్ తో గొడవ పడుతూ ఉండేది. తాను ఉండగా పక్కింట్లో ఉన్న వెంకటలక్ష్మితో చనువుగా ఉండటం తనకు నచ్చలేదని, ఆ మహిళ గొడవ పడుతూ ఉండేది. వెంకటలక్ష్మితో ఉన్న పరిచయం చివరికి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఆమెను కూడా వదులుకోలేని పరిస్థితి తనది. ఒకపక్క భార్య, మరోపక్క సహజీవనం చేస్తున్న మహిళ, ఇంకోపక్క వెంకటలక్ష్మి ఈ ముగ్గురికితో అబద్ధాలు చెబుతూ ఒకరికి తెలియకుండా మరొకరితో ఉంటూ వస్తున్నాడు. అయితే ఈ క్రమంలో కానూరి.వెంకటలక్ష్మి తనను బయటకు తీసుకు వెళ్ళమని, ఇద్దరం కలిసి బయట ఇల్లు తీసుకుని ఉందామని తరచుగా చెబుతూ ఉండేది. లేదంటే మన విషయం అందరికీ చెబుతా అంటూ బెదిరిస్తూ ఉండేది. భార్య, సహజీవనం చేస్తున్న మహిళతో అవస్థలు పడుతున్న క్రాంతి కుమార్ ఇప్పుడు వెంకటలక్ష్మితో కూడా ఇబ్బందులు పడసాగాడు. ఆమె వేధింపులు, బెదిరింపులకు భయపడిన క్రాంతి కుమార్ ఎలాగైనా సరే వెంకటలక్ష్మిని వదిలించుకోవాలని కుట్ర పన్నాడు. పథకం ప్రకారం ఒక రాత్రి ఆమెను బండిమీద ఎంవీపీ కాలనీ పెట్రోల్ బంక్ వద్దకు తీసుకువెళ్లాడు. బండిలో పెట్రోల్ కొట్టించాడు. అలాగే బాటిల్ లో కూడా పెట్రోల్ పోయించాడు. ఆ పెట్రోల్ బాటిల్ని ఆమెకి ఇచ్చాడు. అనుమానంగా పెట్రోల్ బాటిల్ కోసం ఆమె అడగడంతో తన ఇంటి వద్ద బండి పెడుతున్నప్పుడు రాత్రిపూట తన బండిలో పెట్రోల్ దొంగలిస్తున్నారని. అందుకే ఉదయాన్నే బండిలో పెట్రోల్ పోసుకొని డ్యూటీ కి వెళ్లడానికి సెపరేట్గా బాటిల్ లో పెట్రోల్ తీసుకున్నట్లు ఆమెకు చెప్పాడు. ఆ రాత్రి ఆమెకి ఎటువంటి అనుమానం రాకుండా వెళ్లే దారిలో కాఫీ అలాగే ఐస్ క్రీమ్ తినిపించాడు. అలాగే నూడిల్స్ కూడా తినిపించాడు. కాసేపు బీచ్ లో సరదాగా గడిపారు. తర్వాత అటు నుంచి అలా భీమిలి బీచ్ రోడ్ నుంచి దాకమర్రి వైపు వెళ్లారు. నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో ఆమెగొంతు పై కత్తితో హత్య చేసి, ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను తీసుకొని, పెట్రోల్ పోసి తగలబెట్టి , ఆమె చేతిలో పెట్రోల్ బాటిల్ పెట్టి ఆత్మహత్యగా చిత్రికరించి అక్కడ నుంచి నిందితుడు క్రాంతి కుమార్ పరారయ్యాడు. మరుసటి రోజు విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని 12 గంటల్లో ఆరు బృందాలతో ఏసిపి అప్పలరాజు ఈ కేసును చేదించి, 40 నిమిషాల్లోనే నిందితున్ని పట్టుకొని రిమాండ్ కు తరలించారు.

## మాతృత్వ మరణాలకు కారణమయ్యే ప్రైవేటు ఆసుపత్రులపై

# కేసులు నమోదు చేయండి

(7వ పేజీ నుంచి తరువాయి)

నందు చికిత్స తీసుకొన్న అనంతరం అత్యవసర పరిస్థితి ఏర్పడితే మెడికవర్ ఆసుపత్రికి రిఫర్ చేయగా వారు కె.జి.హెచ్. కు రిఫర్ చేయగా ఆసుపత్రినుండి బయటకు వచ్చిన వెంటనే మరణించినట్లు తెలిపారు. మావకరపాలెం పి.హెచ్.సి పరిధి మాకవరపాలెం నకు చెందిన గన్నిలక్ష్మి విశాఖపట్నం లోగల ఆరాధ్య సంతాన సాఫల్య కేంద్రంలో పిల్లలకొరకు వైద్యం తీసుకొని ఎనిమిదవ నెలలో కడుపులో పిల్లలు చనిపోయిన అత్యవసర పరిస్థితులలో కె.జి.హెచ్.కు రిఫర్ చేయగా చికిత్స పొందుతూ మరణించినట్లు తెలపారు. శ్రీరాంపురం పి.హెచ్.సి. పరిధిలో పాల్మన్ పేట గ్రామంలో ఒడిస్సాకు చెందిన మడద లావణ్య హృదయ సంబంధిత బాధపడుతూ గీతం ఆసుపత్రిలో 19 రోజుల అనంతరం కే.జి.హెచ్. కు రిఫర్ చేయగా మరణించారని తెలిపారు. నక్కపల్లి పి.హెచ్.సి. పరిధి చినగుములూరుకు చెందిన సయ్యద్ మహబున్నిషా డెలివరీ కొరకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో జాయినయి సడన్ గా పరిస్థితి విషమించి మరణించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సరైన వైద్యం అందించకుండా, ముందుగా రిఫర్ చేయకుండా ఆఖరి క్షణంలో కె.జి.హెచ్., ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ మరణాలకు కారణమవుచున్న ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవలసినదిగా వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. గత మూడు నెలలలో సంభవించిన మరణాలకు సంబంధించిన కేసులలో అనుమతులు, అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా వైద్యం చేసి మాతృత్వ మరణానికి కారణమైన విశాఖపట్నం ఎంవిపి కాలనీలో గల శ్రీ సూర్య ఆసుపత్రి మరియు పిల్లలు కొరకు వచ్చిన వారికి చివరి వరకు వైద్యం చేసి అత్యవసరసమయంలో వైద్యం అందించకుండా బాధ్యతారాహిత్యంగా కె.జి.హెచ్.కు రిఫర్ చేసిన విశాఖపట్నం లోగల ఆరాధ్య సంతాన సాఫల్య కేంద్రం పై పోలీసు కేసులు నమోదు చేయవలసినదిగా జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. అత్యాధునిక వైద్య సేవలు కలిగి ఉండికూడా కె.జి.హెచ్.కు రిఫర్ చేసిన ఆసుపత్రుల కేసులపై నివేదిక అందజేయాలని తెలిపారు. సంఘటనలు జరిగి నెలలు కావస్తున్నప్పటికి సంబంధిత ఆసుపత్రులపై చర్యలు తీసుకొనుటకు నివేదికలు తయారీలో నిర్లక్ష్యం వహించడం అసంతృప్తి వ్యక్తం చేసారు. మాతృత్వ మరణాలు సంభవించకుండా పర్యవేక్షణ ఉండాలని గ్రామాలలో ఆశ వర్కర్లు బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే వెంటనే వారిపై చర్యలుతీసుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. వైద్యులు సేవాదృక్పదంతో ప్రజలకు సేవలందించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. శాంతిప్రభ, డి.సి.హెచ్.ఎస్. ఎస్. శ్రీనివాసరావు, డిఐఒ కె. చంద్రశేఖర్, మెడికల్ అధికారులు, శ్రీ సూర్య ఆసుపత్రి, మెడికవర్ఆరాధ్య సంతాన సాఫల్య కేంద్రం, గీతం ఆసుపత్రి ప్రతినిధులు, ఎ.ఎన్.ఎం.లు, ఆశ వర్కర్లు హాజరయ్యారు.



## వ్యక్తి అదృశ్యం

**ఆరిలోవ, మే 3, ప్రభాతవార్త**

ఓల్డ్ డైరీ ఫారం, రాజీవ్ నగర్ లో నివాసముండే కావలిపురపు రామకృష్ణ (50) అదృశ్యమైనట్లు భార్య కే. రాజ్యలక్ష్మి ఆరిలోవ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. రామకృష్ణ అనే వ్యక్తి ఆర్డబ్ల్యూఎస్ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసేవాడు. 2010 నుండి తన భర్త మతిస్థిమితం బాలేదని, వ్యసనాలకు బానిసై మతిస్థిమితం బాగో పోవడంతో కొన్నిసార్లు మానసిక వైద్యశాల లో జాయిన్ చేయడం జరిగిందని భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు. గత మూడు ఏళ్లగా తన తల్లి వద్దే ఉండేవారని, ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి ఇప్పటివరకు రాకపోవడంతో కుటుంబీకులు, స్నేహితులు వద్దకు వెళ్లి వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శుక్రవారం ఆరిలోవ పోలీసులు ఫిర్యాదు చేశారు. ఈ కేసును సీఐ హెచ్ మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన రామకృష్ణ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఆరిలోవ పోలీసులకు సంప్రదించాలని సిఐ కోరారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు,

ఋణగ్రహీత చిరునామా: **1. మెస్సర్స్ యూరోమిన్ పెట్రోకెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : శ్రీ గుమ్ముడు వీరు నాయుడు & శ్రీ బగాది రమణ,** ఫ్లాట్ నెం.201, ఎస్ఎస్ఎస్ రెసిడెన్సీ, వెటర్నరీ కాలనీ, 80 అ॥ల రోడ్డు, విశాలాక్షి నగర్, విశాఖపట్నం - 530043. **2. మెస్సర్స్ యూరోమిన్ పెట్రోకెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : శ్రీ గుమ్ముడు వీరు నాయుడు & శ్రీ బగాది రమణ,** ఫ్లాట్ నెం.407, ఎమ్ఎమ్ ప్యారడైజ్, అయ్యప్ప నగర్, మధురవాడ, విశాఖపట్నం - 530048. **3. శ్రీ గుమ్ముడు వీరు నాయుడు, మెస్సర్స్ యూరోమిన్ పెట్రోకెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్,** 21/8, గాంధీ వీధి, కొత్తకోట, రావికమతం మండలం, విశాఖపట్నం - 531114. **4. శ్రీ బగాది రమణ, మెస్సర్స్ యూరోమిన్ పెట్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్,** 22-73-14, నూకాలమ్మ గుడి, దల్లివానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044. **5. శ్రీ బగాది మోహనరావు అలియాస్ భగవతి మోహనరావు (హామీదారు),** 22-73-14, నూకాలమ్మ గుడి, దల్లివానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.30-11-2023**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.29-11-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.57,23,970.91** పై (అక్షరాల యాభై ఏడు లక్షల ఇరవై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) + **తేది.30.11.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.27.08.2024**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 28-08-2024**న **(సాక్షి: విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు) మరియు ది హిందూ : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.30-11-2023**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఐటమ్-1:** విశాఖపట్నం జిల్లా, ద్వారకా నగర్ సబ్ రిజిస్ట్రేషన్ మరియు జివిఎమ్‌సి పరిధిలో, మాధవధార గ్రామం, సర్వే నెం.28/2 మరియు సమీప డోర్ నెం.39-19-71/2 వద్ద 300 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలోని పడమరవైపు గల 140 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి రిజిస్టర్డు గిఫ్ట్ డీడ్ నెం.1052/2007, తేది.30.03.2007 ప్రకారం మోహనరావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** నంబాల లక్ష్మి గారి ఇల్లు, **దక్షిణం :** పి. బేబీ మంగతాయారు గారి ఇల్లు, **పడమర :** ఎ. మంగవేణి గారి ఇల్లు, **ఉత్తరం :** టి. సత్యనారాయణ గారి ఖాళీ స్థలం మరియు గోవిందు గారి ఇల్లు మరియు ఉత్తరం వైపు ఉన్న రోడ్డుకు పోవు 4 అ॥ల వెడల్పు దారి.

**ఐటమ్-2:** విశాఖపట్నం జిల్లా, ద్వారకా నగర్ సబ్ రిజిస్ట్రేషన్ మరియు జివిఎమ్‌సి పరిధిలో, సర్వే నెం.28/2 మరియు సమీప డోర్ నెం.39-19-71/2 వద్ద 300 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలోని ఉత్తరం నుండి దక్షిణం భాగం (5 అ॥ల దారితో) వైపు గల 20 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి శ్రీ బగాది మోహనరావు అలియాస్ భగవతి మోహనరావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** నంబాల లక్ష్మి గారి ఇల్లు, **దక్షిణం :** దానం పొందినవారి యొక్క 140 చ॥గ॥లు, **పడమర:** భగవతి గోవిందు మరియు సత్యనారాయణ గార్ల ఆస్తి, **ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు.

**తేది: 30-04-2025**
**ప్రదేశం: విశాఖపట్నం**

**సం/- అధీకృత అధికారి,**
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

ఆదివారం 04 మే 2025







## తారెత్తిస్తున్న వాతావరణం

మూడు రోజుల పాటు వర్షాలే...

వివరాలు 6లో

నర్సీపట్నం నియోజకవర్గానికి

## 6 రోడ్డు పనులకు అనుమతి

- స్పీకర్ అయ్యన్న పై ప్రశంసలు



**నర్సీపట్నం, మే 3, ప్రభాత వార్త**

నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన ప్రత్యేక కృషితో రోడ్లు భవనాల శాఖ నాబార్డ్ గ్రాంట్ నిధుల కింద బీటీ రోడ్లు రూ.5.30 కోట్ల విలువైన ఆరు రోడ్డు పనులకు అనుమతి మంజూరు అయింది. నాతవరం నుంచి తూర్పుగోదావరి జిల్లాకు వెళ్లే మార్గంలో గుమ్మిడిగొండ గ్రామం మీదుగా 4.5 కిలోమీటర్ల రోడ్డు, కైలాసపట్నం నుండి గిడుతూరు వరకు 9.6 కిలోమీటర్ల రోడ్డును మరమ్మతు చేయడం, చీడిగుమ్మల గ్రామం నుండి పాకలపాడు మీదుగా పి.జి.పేట వరకు 5.1 కిలోమీటర్ల రోడ్డు,

..మిగతా 6లో

## కష్టపడినా.... దక్కని ఫలితం

ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా...తప్పని నిందలు

వెంటాడుతున్న చందనోత్సవ విషాద ఛాయలు





**విశాఖపట్నం, మే 3, ప్రభాత వార్త :**

ఆపరేషన్ సక్సెస్ బట్ పేషెంట్ డెడ్ అన్న చందంగా ఉంది సింహాచలం చందనోత్సవం తీరు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటిసారిగా బ్రహ్మాండంగా చందనోత్సవం జరపాలనుకున్న ఆ ఐఏఎస్ అధికారి పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కలేదు. ఈ ఏడాది సింహాచలం చందనోత్సవం అనూహ్య రీతిలో విజయవంతం చేయాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉండడం, ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చూడాలంటూ పలువురు మంత్రులకు, జిల్లా కలెక్టర్ కు బాద్యతలు అప్పగించారు. వాస్తవానికి మంత్రులు పర్యవేక్షణే తప్ప కీలకపాత్ర మొత్తం అధికారులదే. జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్ ఈ కీలక బాధ్యతలు ఉత్సాహంగా స్వీకరించారు. ఇతర శాఖల అధికారులను కలుపుకుపోతూ ఏర్పాట్లు చేసారు. వాస్తవానికి గతంలో కంటే ఈ ఏడాది పగడ్బంధీ గా ఏర్పాట్లు చేసారు. కలెక్టర్ హరీందర్ ప్రసాద్ నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఏర్పాట్లు చూసి మంత్రులు, అధికార పార్టీ నాయకులు కూడా

తరువాయి 6లో..

## రెండవ రోజు నిరవధిక మన్యం బంద్ సక్సెస్..



- పాడేరులో విజయవంతం:
- పాడేరు రోడ్లు నిర్బంధం:
- షాపులు మూసివేత..
- డిపోకె పరిమితం అయిన

పాడేరు డిపో బస్సులు:

- తెల్లవారు జామునుంచే
- రోడ్లపైకి బంద్ నిర్వాహకులు:

**పాడేరు,మే3, ప్రభాతవార్త:**

జీఓ నంబర్ 3 ను కొనసాగించాలని..ఆదివాసీ గిరిజన యువత కోసం ప్రత్యేక డిఎస్సీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించి నోటిఫికేషన్ విడుదల చేయాలని,ఏజెన్సీలో నూటికి నూరు శాతం ఉద్యోగాలు ఆదివాసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి ప్రజా సంఘాలు,గిరిజన ప్రత్యేక డిఎస్సీ సాధన కమిటీ,గిరిజన సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన నిరవధిక మన్యం బంద్ రెండవ రోజు (శనివారం) విజయవంతంగా

తరువాయి 6లో..



గేమ్ ఛేంజర్‌గా

## మారనున్న కులగణన

రాజ్యసభ సభ్యులు , ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. లక్ష్మణ్..



**విశాఖపట్నం, మే 3, ప్రభాత వార్త :**

దేశవ్యాప్తంగా చేపట్టనున్న కులగణన కార్యక్రమం గేమ్ ఛేంజర్ గా మారనుందని రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్షణ్ అన్నారు. శనివారం విశాఖ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ఏప్రిల్ 30 న జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. కులాల వారీగా

తరువాయి 6లో..

మాతృత్వ మరణాలకు కారణమయ్యే ప్రైవేటు ఆసుపత్రులపై

## కేసులు నమోదు చేయండి

జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, మే 3, ప్రభాత వార్త :**

నిర్లక్ష్యంగా, బాద్యత లేకుండా వ్యవహరించి మాతృత్వ మరణాలకు కారణమవుతున్న ప్రైవేటు ఆసుపత్రులపై కేసులు నమోదు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలో జరిగిన మాతృత్వ, శిశు మరణాలపై జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లాలో గత త్రైమాసికంలో సంబవించిన నాలుగు మాతృత్వ మరణాలకు, 29 శిశు మరణాలకు గల కారణాలను కేసులు వారీగా అడిగి తెలుసుకున్నారు. మాతృత్వ మరణాలకు సంబంధించి వివరాలను అధికారులు తెలియజేస్తూ తురకలపూడి పి.హెచ్.సి. పరిధి బుచ్చెయ్యపేట మండలం తురకలపూడి గ్రామానికి చెందిన బంగారి లావణ్య జ్వరం వాంతులతో భాధపడుతూ విశాఖపట్నం ఎంవిపి కాలనీలో గల శ్రీ సూర్య ఆసుపత్రి

తరువాయి 6లో..



## నక్కపల్లిలో.. వర్ష బీభత్సం

- అకాల వర్షంతో..! స్తంభించిన పౌర సేవలు
- నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- గాలిలో చెక్కర్లు కొట్టిన ఇంటి పైకప్పులు
- మామిడి రైతుకు అపార నష్టం



6లో

## ఆదివాసీ రక్షణకై జిఓ 275, 3 ఇచ్చింది టిడిపినే

- జిఓ 3పై రాజీనామా చేసే దమ్ము వైసీపీ ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఉందా..?
- గిరిజనులకు మేలు చేసే బాధ్యత మాది: జిసిసిచైర్మన్ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

**పాడేరు, మే 3, ప్రభాతవార్త**



జిఓ నెంబర్ 3 విషయంలో వైసీపీ నాయకులు గిరిజనులను మభ్యపెడుతున్నారని మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. 2020 లో జగన్ ప్రభుత్వం వైఫల్యం కారణంగా జిఓ నెంబర్ 3 రద్దు అయిందని ఆయన విమర్శించారు. జిఓ నెంబర్ 3 కోసం మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని ఆయన స్పష్టం చేశారు. గిరిజనులకు లబ్ది చేకూర్చే జీవో నెంబర్ 3 ని రద్దు చేస్తుంటే వైసీపీ నాయకులు ఏం చేశారని శ్రావణ్ ప్రశ్నించారు. జీవో నెంబర్ 275, జీవో నెంబర్ 3 తీసుకువచ్చి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసింది టీడీపీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. జిఓ నెంబర్ 3 పై వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ కి వెళ్లి ఎందుకు మాట్లాడడం లేదని ఎద్దేవా చేసారు. ఎమ్మెల్యే లకు ఎంపీ కు చిత్తశుద్ధి ఉంటే పదవులకు రాజీనామా చేసి జి ఓ 3 సాధనకు పోరాటం చేయాలని జి సి సి చైర్మన్ శ్రావణ్ డిమాండ్ చేశారు.గత ఐదు సంవత్సరాలలో స్పెషల్ డి ఎస్ సి నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు.. నాయకులు మంచి కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలి.. బురదజల్లే కార్యక్రమాలు కోసం కాదు అని ఆయన ఎద్దేవా చేశారు. గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వైసీపీ నాయకులను నమ్మి గిరిజనులు మోసపోవద్దని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేసారు.

## రన్నింగ్ పోటీలు

**డుంబ్రిగుడ రూరల్, మే 3, ప్రభాతవార్త**



మండలంలోని శాఖ గ్రంథాలయంలో వార్షిక త్సవాల సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారిణి శెట్టి సునీత ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు రన్నింగ్ పోటీలను శనివారం పోటీలను నిర్వహించి క్రీడలతోనే ఉల్లాసం కలిగిస్తుందని చిన్నారులకు అవగాహన కల్పించారు. శాఖ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు రోజు చదవడం వల్ల విజ్ఞాన పరిజ్ఞానం పెరుగుతుందని వివిధ పోటీల పరీక్షల్లో ఎంతో దోహదపడుతుందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నెలకొరిగిన విద్యుత్ స్తంభాలు

**రాజవొమ్మంగి, మే 2, ప్రభాతవార్త**





భారీవర్షాలకుజడ్డంగి పంచాయితీ రేవటిపాలెం గ్రామ సమీపంలో ఉన్న 33 కె. వి. విద్యుత్ లైన్ రెండు స్తంభాలు పూర్తిగా పడిపోయాయి. ఇంకో స్తంభం ఒరిగిపోయింది. రంపచోడవరం నుండి రాజవొమ్మంగి విద్యుత్ సరఫరా వచ్చే లైన్ కావడంతో వెంటనే విద్యుత్ సరఫరా నిలుపుదల చేసినట్టు ఇన్ ఛార్జ్ ఏ. ఇ కె. అబ్బాయిదొర తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా కాకరపాడు విద్యుత్ సరఫరా తీసుకొవడం జరిగిందన్నారు. చాలాకాలం వేసిన ఇనుప స్తంభాలు కావడం వల్ల తుప్పు పట్టడంతో ఈదురు గాలులకు పడిపోవడం జరిగిందన్నారు. ఆదివారం నూతనంగా స్తంభాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. స్తంభాలు పడిపోయిన ప్రాంతా నికి విద్యుత్ సిబ్బంది వెళ్లి విద్యుత్ వైర్ల ను తొలగించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది అప్పన్నదొర, జె వరప్రసాద్, శ్రీనివాస్ దొర, ప్రకాష్, రాఘవ పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు గడువు 5వ తేదీ వరకు పొడిగింపు

**పాడేరు, మే 3, ప్రభాతవార్త**

మే నెలలో జరిగే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 5వ తేదీ వరకు ఫీజు చెల్లించే గడువు ఇంటర్ బోర్డు కల్పించిందని అల్లూరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సొంటేన భీమ శంకర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మొదటి ,రెండవ సంవత్సరం జనరల్ ఆర్ట్స్,సైన్స్ మరియు వొకేషనల్ కోర్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని భీమ శంకర్ రావు కోరారు.నేటినుంచే విద్యార్థులు తమ కళాశాలకు వెళ్లి ఫీజు చెల్లించాలని తదుపరి గడువు పెంచబోరని ఆయన తెలిపారు.

## కిషోర వికాసం వేసవి శిబిరం ప్రారంభించిన పాడేరు సిడిపిఓ జాన్సీ రాణి

**పాడేరు, మే 3, ప్రభాతవార్త**



పాడేరు ఐసిడిఎ ల్స్ పరిదిలో సచివాలయం 1లో కిషోర వికాసం వేసవి శిబిరం శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఈ నెల 2 వ తేదీ నుంచి జూన్ 10 వ తే డీ వరకూ నిర్వహించ నున్నారు. 11 నుంచి 18 సంవత్సరాల ఆడపిల్లలకు వేసవి సెలవుల్లో తల్లిదండ్రుల సమక్షంలో వుంటూ అభివృద్ధిసంరక్షణ,సాధికారిత, పోషణ, విద్య, పొక్సో చట్టం, బాల్య వివాహాలు మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు,ఆర్ధిక వృత్తి విద్యల పై అవగాహనకు హాజరు కావాలని పిల్లలందరికి పాడేరు సీడీపీఓ, సూపర్వైసర్, మహిళా పోలీస్, అంగన్వాడీ టీచర్స్ కోరారు. బాల్య వివాహాలు జరగకుండా గ్రామ స్థాయిలో భాగస్వామ్యం అత్యంత కీలకమని సీడీపీఓ జాన్సీ రాణి ఆన్నారు. ప్రతి ఒక్క బాలిక చదువుని కొనసాగించాలని, డ్రాప్అవుట్ లేకుండా ఉండాలని,తల్లిదండ్రులను సిడిపిఓ కోరారు. మొదటి రోజు భాగంగా పిల్లలందరితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

## రెండవ రోజు చింతపల్లిలో బంద్ విజయవంతం

**చింతపల్లి మే 3 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో జరిగిన రాష్ట్ర మన్యంబందులో ఆదివాసి స్పెషల్ డీఎస్సీ విడుదల చేయాలి జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ చేయాలనీ, మరియు చట్ట భద్దత కల్పించాలనీ దండకారణ్య విమోచన సమితి అధ్యక్షులు కావడం కాసులమ్మ అన్నారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో 100 ఆదివాసి గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ,గిరిజన చట్టాలు హక్కులు జీవోలు ప్రభుత్వం గుర్తించి పటిష్టంగా అమలు చేయాలని, ఈ డిమాండ్లను ఉద్దేశించి చింతపల్లి మండల పరిధిలో జరిగిన జిల్లా బందును విజయవంతం చేసిన ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులకు అఖిలపక్ష నాయకులకు బందులో పాల్గొన్న ప్రజలకు దండకారణ్య విమోచన సమితి కృతజ్ఞతలు తెలియజేసారు.అలాగే ఆమె మాట్లాడుతూ తాము పోరాడుతున్న జీవో నెంబర్ 3, ఆదివాసి ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. డిమాండ్స్ పరిష్కారం అవ్వకపోతే ఈ పోరాటం మరిఇంతగా ఉదృతం చేస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ బంద్‌లో వైకాపా ఎస్టీ విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ వంతల బాబురావు. మాజీ వైస్ఎంపీపీ.భూసరి.కృష్ణ. ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు బలపరిచారు. కార్యక్రమంలో వేములపూడి రామకృష్ణ జై భీమ్ జిల్లా ఇంచార్జి,రీమల కృష్ణం రాజు, కొర్ర సంజీవరావు, జర్రా కోటేశ్వరరావు,చెండా వీరన్న,కాగి వెంకయ్యమ్మ,పూసర్ల మోహిని, సేవా చంద్రకళ,కిముడు విజయ్,బుధరాళ్ల సోమరాజు జై భీమ్ జిల్లా సెక్రెటరీ ,కె రవి. డిఎల్వో మూడు మండలాల రాష్ట్ర కన్వీనర్ కుడుముల శేఖర్,కవడం మత్స్యమ్మ, మాజీ ఎంపీపీ పూసర్ల భాగ్య,తుప్పాడ కాసులమ్మ మరియు ఆదివాసి నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## స్పెషల్ డిఎస్సిపై సిఎం మనసుమారాలని మోదకొండమ్మ తల్లికి పూజలు

**హుకుంపేట, మే 3, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోశనివారం ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని నిరుద్యోగ గిరిజన యువత చేపట్టిన మన్యం బంద్ రెండో రోజూ విజయవంతంగా కొనసాగింది. మన్యంబంద్‌లో భాగంగా గిరిజన, ప్రజా సంఘాల నాయకులు రోజు నిరసన వ్యక్తం చేశారు. ఈ బంద్‌లో వాణిజ్య సముదాయాలు, హోటళ్లు స్వచ్ఛందంగా మూత పడ్డాయి. ఆటోలు, బస్సుల రాకపోకలు సైతం నిలిచిపోయాయి.ఏజెన్సీ లో ఉద్యోగాలన్నీ గిరిజనుల కే ఇవ్వాలని,సీఎం చంద్రబాబు నాయుడు అరకులో ఇచ్చిన హామీ ప్రకారం జీవో నంబర్ 3 పునరుద్ధరణ చేయాలనీ,నినాదాలు చేస్తు, వందలాది మంది భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉత్తరాంధ్ర గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి మనసు మారీ హామీ నెరవేర్చేల కరుణించాలి అంటూ,కొబ్బరి కాయ ను కొట్టి అమ్మవారిని వేడుకున్నారు. రోడ్లపై బైఠాయించి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గిరిజన దింసావృత్యాలు ఆట పాటలతో నిరసనలు హోరెత్తాయి. ఈ కార్యక్రమంలో గన్నేరు సత్యం యువజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణారావు గిరిజన మహిళ సంఘం జిల్లా కార్యదర్శి ఉద్యోగుల సంఘం నాయ కులు హెచ్ఎంలు బాలాజీ, సాగరి రాజారావు,అప్పలనాయుడు, ఉపాధ్యాయులు కుంభ పొట్టి బాబు, జన్ని రాంబాబు, వాసుదేవ్, మచ్చ రాజు, సర్పంచులు రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

# ఆదివాసీ డిఎస్సి కై అగ్గయ్ మండుతాం

- ఆదివాసీ డీఎస్సీ సాధన కమిటీ మండల అధ్యక్షుడు నాగభూషణ్
- తక్షణమే గిరిజన ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి
- ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె. త్రినాథ్, వైసిపి జిల్లా కార్యదర్శి కొండలరావు
- ముంచింగిపుట్టులో రెండోవ రోజు కొనసాగిన మన్యం బంద్










**ముంచంగిపుట్టు, మే 3, ప్రభాతవార్త**

గిరిజన ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, జిఓ నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని గిరిజన డీఎస్సీ సాధన కమిటీ మండల అధ్యక్షుడు ఆర్ నాగభూషణ్, ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర త్రినాథ్, వైసిపి అల్లూరి జిల్లా కార్యదర్శి కొండలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా కొనసాగుతున్న రాష్ట్ర మన్యం బంద్ ముంచంగిపుట్టు మండలంలో శనివారం సంపూర్ణంగా కొనసాగాయి. మన్యం బంద్ ఉద్దేశించి డిఎస్సి సాధన కమిటీ అధ్యక్షుడు రెయ్యల నాగభూషణం మీడియాతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, జిఓ నెం 3ను పునరుద్ధరణ చేయాలని, లేని పక్షాన ఆదివాసీ డిఎస్సి కై అగ్గయ్ మండుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. గిరిజన నిరుద్యోగులు లక్షలు ఖర్చు పెట్టి డీఎస్సీ కొరకు సిద్ధపడితే మెగా డీఎస్సీ ద్వారా గిరిజన అభ్యర్థులు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గిరిజన జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకు పర్యటనలో జిఓ నెంబర్ 3 పునరుద్దారణ చేస్తానని, లేకుంటే దాని స్థానంలో ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి గిరిజనులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాక గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీలో 2034 పోస్టులు గిరిజనులకు కేటాయించమనీ గిరిజన మంత్రి మాట్లాడుతున్నారని, ఆ పోస్టులు రాష్ట్రంలోని 34 తెగలకు చెందినదిగా మంత్రి తెలుసుకోవాలన్నారు. 100 శాతం గిరిజనులు నివసిస్తున్న ప్రాంతంలో ఆరు శాతం మాత్రమే గిరిజనులకు ఉద్యోగాలు కేటాయించి మిగతా 94శాతం గిరిజనేతరులకు కేటాయించడం అన్యాయం అన్నారు. తదనంతరం అల్లూరి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి కొండలరావు మాట్లాడుతూ.. ఆదివాసి అడ్వైజర్ కమిటీ సమావేశం నిర్వహించకుండానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని,ఆదివాసులు అమాయకులు కాదని గిరిజన మంత్రి తెలుసుకోవాలని హితవు పలికారు. ఓ గిరిజన మంత్రిగా ఆదివాసుల హక్కులు హరించకుండా బాధ్యత తీసుకోవాలని సూచించారు. డీఎస్సీ పై వెంటనే స్పందించకపోతే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ఉద్యమం తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర మన్యం బంద్ నేపథ్యంలో మండల కేంద్రములో జరిగే శనివారపు సంత ప్రజలులేక వెలవెల బోయాయి. మండల పరిధిలో పోలిపుట్టు, బరడ,కుజబంగి, అసరడా,దేగలపుట్టు జంక్షన్ లలో నిరుద్యోగులు స్వచ్ఛందంగా రోడ్డుపైవచ్చి నిరసన వ్యక్తం చేశారు.దుకాణ సము దాయాలు మూతపడ్డాయి. రాష్ట్రమన్యం బంద్ నేపథ్యం లో సిపిఎం, సిఐటియు, వైసిపి, కాంగ్రెస్, ఉద్యోగ ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. స్వచ్ఛందంగా గిరిజన ప్రజలు రోడ్డుమీదకు వచ్చి బంద్‌ను విజయవంతం చేశారు.

## హిజ్రా అనుమానాస్పద మృతి..?

**కొయ్యూరు, మే 3, ప్రభాతవార్త**



మండలంలోని డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అనుమానాస్పదంగా హిజ్రా ఆకాంక్ష మృతి చెంది ఉండటం స్థానికంగా సంచలనం రేపింది. కడుపు నొప్పితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శుక్రవారం ఉదయం సుమారు 10గంటల సమయంలో హాస్పిటల్ కి వచ్చినట్లు స్టాఫ్ నర్స్ తెలిపారు. ఆ సమయంలో ఇంజక్షన్ చేస్తే మరుసటిరోజు ఉదయం ఐదున్నర గంటల సమయంలో హాస్పిటల్ ఆవరణలో మరణించి విగతజీవిగా కనబడటం అనుమానాస్పదంగా మారింది. అయితే హాస్పిటల్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇలా జరిగిందా? లేదా వైద్యం వికటించి మృతి చెందిందా? లేక మరొక కారణమై ఉంటుందా? లేదా ఎవరైనా చంపి హాస్పిటల్ ఆవరణ ముందు పడేసి ఉంటారా? అనేది సస్పెన్స్ గా మారింది. మళ్లీ కడుపునొప్పితో హాస్పిటల్ కి వెళ్తే హాస్పిటల్ డోర్స్ క్లోజ్ చేసి ఉండి ఉండొచ్చా? అందువల్లనే ట్రీట్మెంట్ అందక చనిపోయి ఉండొచ్చా?అనే అనుమానాలకు తావిస్తోంది. ఉదయం ఐదున్నర గంటల ప్రాంతంలో హాస్పిటల్ లో పనిచేసే స్టాఫ్ నర్స్ హేమలత,వాచ్మెన్ సతీష్ ఆ డెడ్ బాడీ ని చూసి డాక్టర్ లలిత కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ఎంక్వైరీ చేస్తున్నారు. పాడేరు నుండి క్లూస్ టీం కూడా వచ్చి వివరాలను సేకరిస్తున్నారు. ఈ మృతికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

## గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- ప్రిన్సిపాల్ ఎస్.జగన్నాథ రావు

**కొయ్యూరు మే 3 ప్రభాతవార్త**



మండలంలోని కాకరపాడు (కొయ్యూరు) గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల(బాలురు)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరమునకు సంబంధించి ప్రవేశాలకు గాను అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపల్ ఎస్. జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంపీసీ, బైపిసి,సిఇసి గ్రూపులకు సంబంధించి 40 సీట్లు ఖాళీగా ఉన్నట్టు ప్రిన్సిపల్ వివరించారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 18వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ కోరారు. మరిన్ని వివరాలు కొరకు 8500933303 సెల్ నెంబర్ ని సంప్రదించాలని కోరారు.

# జిల్లా కలెక్టర్ వాహనాన్ని అడ్డగించిన బంద్ నిర్వాహకులు

- చర్చల కోసమే వస్తున్నా.. అంటేనే కలెక్టర్ వాహనానికి దారి

**పాడేరు, మే 3, ప్రభాతవార్త**



జిఓ నె. 3కు ప్రత్యామ్నాయ జి ఓ తీసుకు వచ్చి స్థానిక ఆదివాసీ యువతకు వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఆదివాసీ నిరుద్యోగుల కోసం ప్రత్యేక డీఎస్సి ప్రకటించి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాలు,డిఎస్సీ సాధన కమిటీ ఆద్వర్యంలో జరుగుతున్న మన్యం నిరవధిక బంద్ ను రెండవ రోజు కొనసాగించారు.బంద్ సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం పాడేరు అరకు ప్రధాన రహదారి తలారిసింగి వద్ద బంద్ నిర్వాహకులు వంటా వార్పు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు.అయితే బంద్ నిర్వాహకులతో చర్చలు జరపడానికి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తన వాహనంలో కలెక్టరేట్ వస్తుండగా బంద్ నిర్వాహకులు కలెక్టర్ వాహనాన్ని అడ్డగించి ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలంటూ... వుయ్ వాంట్ జస్టిస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టర్ వాహనానికి వెళ్ళ నివ్వలేదు.దీంతో కలెక్టర్ దినేష్ కుమార్ కారు దిగి బైఠాయించిన ఆందోళన కారులు వద్దకు వచ్చి ఈ సమస్యపై ఇప్పటికే ఇంచార్జి మంత్రి సంధ్యారాణి,తాను ఇప్పటికే ప్రకటన చేయడం జరిగిందని ఈ సమస్యపై చర్చించడానికే తాను కలెక్టరేట్ వస్తున్నానని సంఘం ప్రతినిధులు వస్తే ఈ సమస్యపై చర్చలు జరుపుతామని బంద్ నిర్వాహకులకు చెప్పడంతో దానికి అంగీకరించి కలెక్టర్ దినేష్ కుమార్ వాహనానికి ఆందోళన కారులు దారిని ఇచ్చారు.అనంతరం జిల్లా కలెక్టర్ తో చర్చలకు వివిధ సంఘాల ప్రతినిధులు కలెక్టరేట్ తరలి వెళ్లారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సుజారీపై విధాన నిర్ణయం చేయాలి

- నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ కోసం ఆర్డినెన్సు జారీ చేసేవరకు ఉద్యమం కొనసాగిస్తాం

**పాడేరు, మే3, ప్రభాతవార్త**

ప్రజాసంఘాలు,డిఎస్సీ సాధన కమిటీ,గిరిజన సంఘాల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌తో చర్చలు జరిపిన అనంతరం తలర్ సింగ్ సెంటర్ నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో డీఎస్సీ సాధన కమిటీ నాయకులు పి. అప్పల నరస,ఎస్ మాణిక్యం కుడుముల కాంతారావు, ఎస్ రాధాకృష్ణ, ఆర్.జగన్ మోహన్రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని, నూరు శాతం రిజర్వేషన్ ఇచ్చే అవకాశం ఉన్న సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపెట్టి ఆదివాసి పోస్టులను ఇతరులతో భర్తీ చేయడాని తీవ్రంగా ఖండించారు. మంత్రి మెగా డీఎస్సీ ద్వారా గిరిజనులకు 2000 పోస్టులు కేటాయించినట్టు ప్రకటించడం వాస్తవానికి దగ్గరగా లేదన్నారు. వాటి మీద ప్రభుత్వం స్పష్టత చేయాలని కోరారు. గిరిజనులు అడుగుతున్నది. ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులలో 100 రిజర్వేషన్ కావాలని కోరుతుంటే రూల్ ఆఫ్ రిజర్వేషన్ల కేటాయించిన పోస్టులను ఆదివాసులు కేటాయిస్తున్నట్లు గిరిజన మంత్రి సంధ్యారాణి ప్రకటించడం ఉద్యమాన్ని పక్క దాని పట్టిస్తున్నారన్నారు. సోమవారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తో నిర్వహించే చర్చల్లో ఫలప్రదం కాకపోతే భవిష్యత్తులో వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ అభివృద్ధి, రక్షణ కోణంలో చర్చ నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ విజ్ఞప్తి చేఇస్తుందన్నారు. ఇప్పటికే గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి,జిల్లా కలెక్టర్ లతో జరిగిన చర్చలో కొంత సానుకూలత ఉన్న పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ పై విధాన నిర్ణయం చేయడమే సమస్య పరిష్కారం కు సాధ్యమని అన్నారు. ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం ప్రకటించక పోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అరకులోయలో మన్యం బంద్ విజయవంతం

- మూతబడిన సందర్శిత ప్రాంతాలు వ్యాపార సముదాయాలు

**అరకు రూరల్, మే 3, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని, శత శాతం ఉద్యోగాలు ఆదివాసీలకే ఇవ్వాలని, జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ, ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర మన్యం బంద్ అరకులోయలో విజయవంతమయ్యింది. దీనిలో భాగంగా శనివారం ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ, ప్రజా సంఘాల నాయకులు బంద్ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు పొద్దు బాలదేవ్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కిల్లో సురేంద్ర, రామారావు, సిఐటియు నాయకుడు ఉమామహేశ్వరరావులు మాట్లాడుతూ గిరిజన ప్రత్యేక డీఎస్సీ కి ఆర్డినెన్స్ తీసుకురావాలని, జిఓ నెంబర్ 3 ను పునరుద్ధరణ చేయాలని, 100 శాతం గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులను మెగా డీఎస్సీ నుండి మినహాయించాలని, ఏజెన్సీ ప్రాంతంలోని టీచర్ పోస్టులు మొత్తం ఆదివాసీలకే దక్కాలన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కాగా రెండు రోజుల మన్యం బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. బంద్ కారణంగా స్థానిక పర్యాటక ప్రాంతాలు గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవన కేంద్రం, కాఫీ హౌస్‌లు మూసివేయుగా, వ్యాపార, దుకాణాలు



మూతబడ్డాయి. అలాగే వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు పోతురాజు, ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు

# గిరిజన సంఘాలతో జిల్లా కలెక్టర్ చర్చలు సఫలీకృతం

- బంద్ విరమణకు గిరిజన సంఘాలు అంగీకారం

**పాడేరు,మే3, ప్రభాతవార్త**

జిఓ నంబర్ మూడు అమలు చేయాలని, గిరిజన ప్రాంతాలలో ఖాళీలు గిరిజనులతోనే భర్తీ చేయాలని నిన్నటి నుండి వివిధ గిరిజన సంఘాలు మన్యం బంద్ నిర్వహిస్తున్న విషయం విధితమే. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశమందిరంలో మరియు కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ గిరిజన సంఘాల ప్రతినిధులు,డిఎస్సీ సాధన ప్రతినిధులతో రెండు దపాలుగా జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. దీనితో గిరిజన సంఘాల నేతలు నిరవధిక మన్యం బంద్ విరమించటానికి అంగీకరించారు. ముందుగ ఆయా సంఘాల డిమాండ్లు, కోరికలను విన్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయ స్థానం అయిన సుప్రీమ్ కోర్ట్ రాజ్యాంగ ధర్మాసనం జి ఓ నంబర్ 3 రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తూ తీర్పువెలువరించినందున సుప్రీమ్ కోర్ట్ తీర్పు తరువాత ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో నియామక విధానాలను పున : పరిశీలించి సవరించవలసి ఉందన్నారు. సుప్రీమ్ కోర్టు తీర్పు తరువాత ప్రభుత్వం మొదటగా మెగా డిఎస్సీ 2025 ప్రకటన చేసి ఉపాధ్యాయ నియామకాలు చెప్పట్టడం జరుగుతున్నందున ఈ మెగా డీఎస్సిలో జనరల్ రోస్టర్ ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వలన జి ఓ 3 ను అమలు పరచడంలో న్యాయపరమైన చిక్కులు లేకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు న్యాయం చేయడానికి సాధ్యసాధ్యులు పరిశీలిస్తోందని కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.అల్లూరి జిల్లా ఇంచార్జ్ మంత్రి కూడా అదే విషయాన్ని ఇటీవల జరిగిన ఐటిడిఎ సర్వసభ్య సమావేశంలోనూ, నిన్న ఒక వీడియో రూపంలోనూ స్పష్టం చేసారని కలెక్టర్ గిరిజన సంఘాల ప్రతినిధులకు వివరించారు. అదేవిధంగా రంపచోడవరం పర్యటనలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్ కూడా గిరిజనులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో చర్చిస్తామని, ఐదారు తేదీలలో వివరణ ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ నెల ఐదారు తేదీలలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి , జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మిడి సంద్యారాణి తో చర్చించి గిరిజనులకు న్యాయం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని,



ప్రస్తుత బంద్ వల్ల చిన్న, మధ్య తరగతి ప్రజలు, చిరు వ్యాపారులు తీవ్ర నష్టానికి అసౌకర్యానికి గురి అవుతున్నందున బంద్ విరమించుకోవాలని కలెక్టర్ ఆయా సంఘాల ప్రతినిధులను కోరడంతో గిరిజన సంఘాల నేతలు నిరవధిక మన్యం బంద్ విరమణకు అంగీకరించారు.కలెక్టర్ తో చర్చలు సమావేశంలో పాడేరు ఇంచార్జి ఐటిడిఎ పీఓ అభిషేక్ గౌడ,పాడేరు డీఎస్పీ జరిపిన వారిలో గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్శ, డీఈఓ కేంద్ర కమిటీ ప్రతినిధి మాణిక్యం సమరెడ్డి, డిఎస్సీ ఎస్ కె సహాబజ్ అహ్మద్, గిరిజన సంఘాల నుంచి డిఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ కూడా రాధాకృష్ణ,అధ్యక్షులు కుడుముల కాంతారావు,వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు,ప్రజా సంఘాల ప్రతినిధులు, పాడేరు సిఐ దీనబందు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల పనితీరుపై మండిపడ్డ మండల సభ్యులు

**- నాటుసారా కాస్తే కఠిన చర్యలు తప్పవు: తాహసిల్దార్ "నరసింహమూర్తి"**





**నక్కపల్లి, ప్రభాతవార్త**

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులతో పాటు నాటు సారా అధికంగా ఉందని దీన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారంటూ మండల పరిషత్ సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ముందుగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గత సమావేశంలో లేవనెత్తిన అంశాల పైన పరిష్కారానికి సంబంధించిన నివేదికను సభ్యులకు తెలియజేశారు. అనంతరం ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అనారోగ్య కారణంగా వెళ్లిపోవడంతో సభ అధ్యక్షత తీసుకున్న ఉపాధ్యక్షులు వీసంనానాజీ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆ సందర్భంలో ఎక్సైజ్ ఎస్ఐ వి ఎల్ ప్రశాంత్ సారా విచ్చలవిడిగా జరుగుతున్న గ్రామాలు మొదటి స్థానంలో చిన్న దొడ్డి గళ్ళు,రెండవ స్థానంలో రాజయ్య పేట, మూడో స్థానంలో చిన్న తీనార్లతో పాటు బోయపాడు, పెద్ద తీనార్ల తదితర గ్రామాల్లో ఉండడంతో విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశామని, ఇప్పటికే అన్ని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నామని తెలిపారు. ఆ సమయంలో ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు వారి తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ మీరు పర్యటిస్తే.. అవగాహన కల్పిస్తే ఎందుకు సారా గ్రామాల్లో కాస్తున్నారని, బెల్ట్ షాప్ లో అధికంగా ఎందుకు ఉంటున్నాయని, పట్టుబడిన వ్యక్తులు వద్ద వాహనాలను ఎందుకు విడిచిపెడుతున్నారని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున దృష్టి పెడితే మీరు తూ..తూ మంత్రంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బ్రాందీ షాప్ యజమానులపై ఎందుకు కేసులు కట్టడం లేదని ప్రశ్నించారు. ఎంపిటిసి పి. రమణ గ్రామాల్లో నాయకులు బెల్టు షాపులకు పాటలు పాడి అధిక ధరలకు విక్రయిస్తున్నప్పటికీ ఎందుకు పట్టించుకోవడంలేదని, అధికంగా బెల్ట్ షాపులు నడుపుతున్నారని, ప్రధానంగా చీడిక, దోసలపాడు గ్రామాల్లో ఈ పరిస్థితి కనిపిస్తుందని వారి దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీటీసీ మధు, మెరుగు నాగేశ్వరరావు, ఒసిపిల్లి అప్పలస్వామి తదితరులు ఎక్సైజ్ అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. స్పందించిన ఎస్సై ప్రశాంతి పూర్తిస్థాయిలో నిర్మూలనకు కృషి చేస్తామని చెప్పారు. స్పందించిన తాహసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఇప్పటికే సారా బట్టి నడిపిన.. పట్టుబడిన వారిపై బైండూరి కేసులతో పాటు లక్షరూపాయలు జరిమానా కూడా విధిస్తున్నామని,ఈ నిబంధనలను అతిక్రమించి ఏ ఒక్కరు వ్యవహరించిన క్షమించేది లేదని చెప్పారు. గ్రామాల్లో ప్రజాప్రతి నిధులుగా అధికారులకు సహకరించాలని అందరం కలిసికట్టుగా నిర్మూలనకు కృషి చేద్దామని అన్నారు. మండలంలోని ఇసుక, గ్రావెల్ మాఫియాతో పాటు టోల్ ప్లాజా కట్టే సొమ్మును ఎగనా మం పెట్టేందుకు భారీ వాహనాలు సామర్థం లేని రహదారుల్లో ప్రధానంగా వేంపాడు,కాగిత, రాజయ్యపేట, అమలాపురం గ్రామాల మీదుగా జాతీయ రహదారికి వస్తున్నాయని, తద్వారా రహదారులు పాడవుతున్నాయని, దీనిపై అధికారులు దృష్టి పెట్టకపోవడం చాలా దారుణమైన చర్య అని, తక్షణమే భారీ వాహనాలను నిరోధించకపోతే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని ఆకేటి గోవిందరావు హెచ్చరించారు.ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. నక్కపల్లి సిహెచ్‌లో వైద్యులు పనితీరు అభినందనీయమని ఎంపిటిసి మధు అభివర్ణించగా రాత్రి సమయాల్లో వైద్యులు సక్రమంగా ఉండడం లేదని వైద్యులు ఉండేటట్లు చూడాలని, ప్రధానంగా వైద్యం కోసం వచ్చే రోగులు రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడుతున్నారని కింద స్థాయి సిబ్బంది సక్రమంగా స్పందించడం లేదని ఎంపీటీసీ బచ్చల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన సూపరిండెంట్ డాక్టర్ శిరీష అటువంటిది భవిష్యత్తులో జరగకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ముందుగా వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు రాయితీలను వివరించగా రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల పనితీరుపై ఎంఈఓ నరేష్ మాట్లాడారు. గొడిచర్ల పీహెచ్ సి వైద్య అధికారిని సంధ్య మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామాల్లో ప్రజల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచామని చెప్పారు. అనంతరం పలు శాఖలకు సంబంధించి నానాజీ పూర్తిస్థాయిలో మాట్లాడించారు. మండలానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ప్రత్యేక అధికారి బి. ప్రసాద్, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఏపిఎం శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు రెడ్డి వరహాలు, ప్రగడ వీరబాబు, నేతల జయ రత్నకుమారి తదితరులు ఉన్నారు.

# నేటితో ముగిసిన శ్రీరామరక్ష రథయాత్ర

**- కొత్తపాలెంలో హారతి పవళింపు సేవ**







**ఎలమంచిలి, మే 3, ప్రభాతవార్త**

అయోధ్య రామరక్ష రథయాత్ర 21 వ రోజు కీ చేరుకుంది. శనివారం రాత్రితో ఈ రథయాత్ర నియోజకవర్గం పూర్తి పూర్తిచేసుకోనుంది అని నిర్వాహకులు మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రామా కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 13న ప్రారంభమైన ఈ రామరక్షా రథయాత్ర ఎలమంచిలి నియోజకవర్గంలో మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి మండలాల్లో విజయవంతంగా జరిగిందని ప్రతి గ్రామంలో కూడా రథానికి భక్తులు బ్రహ్మరథం పెట్టారని, సాంస్కృతి కార్యక్రమాలు ప్రారంభం ముందు ప్రదర్శించి శోభాయాత్రగా ప్రతి పల్లెకు రథం ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ముగింపు సందర్భంగా శనివారం సాయంత్రం 5 గంటలకు ఎలమంచిలి పట్నంలో ధర్మవరం లో ప్రారంభమై, కాకి వాని వీధి, మెయిన్ రోడ్డు మార్గంలో జలాల వీధి నుండి ఉలకపేట సాయిబాబా గుడి, తులసి నగర్ రామాలయం, అక్కడ నుండి గర్ల్స్ హై స్కూల్ రోడ్డు నుండి మెయిన్ రోడ్ కి చేరుకొని హరిజన కాలనీ రామాలయం, దిమిల్ రోడ్ జంక్షన్ నుంచి యాతపేట రామాలయం, శతకం పట్టు, పెద్ద రామస్వామి గుడి వద్ద దర్శనానంతరం, కొత్తపాలెం గ్రామం వెళ్లి అక్కడ హారతి ఇచ్చి పవళింపు సేవతో ఈ రథయాత్ర పూర్తి అవుతుంది అని రమా కుమారి అన్నారు.ఈ సందర్భంగా కొత్తపాలెంలో నిర్వాహకులు పిల్ల రామాకుమారికి గ్రామస్తులంతా సన్మానం చేశారు.ఈ ఆఖరి రోజు కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, కలిదిండి శివాజీ బహదూర్, దాట్ల వర్మ, బోరవెల్లి ప్రమోద్ కుమార్, ఎస్ ఎస్ ఎఫ్ కన్వీనర్ నరేంద్ర చౌదరి, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, గొంతున నాగేశ్వరరావు,ఉత్తరాంధ్ర జోన్ ధర్మ ప్రచారకు ఆడారి గంగాధర్, ఎల్లపు అయోధ్య నాగరాజు, మల్ల కొండబాబు, కోటార్ శ్రీరామ్ లు నాయుడు, పైడికొండ, కౌన్సిలర్ సంతోష్, ఏవిరెడ్డి నాయుడు, ఆడారి భాస్కర్, పిల్ల అది బాబు, పప్పు ఈశ్వరరావు, పెద్దలు, కోలాటం బృందాలు, స్వామి గరిడీలు, చెట్టు భజనలు, హరి భజనలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దిగుస్థాయిలో ఉన్న వారికి చేయూతనిద్దాం : ప్రత్యేక అధికారి "ప్రసాద్"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



దిగు స్థాయిలో ఉన్న వారిని ఆదుకునేందుకు అవకాశం ఉన్నవారు పూర్తిస్థాయిలో సహకరించాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి బి .ప్రసాద్ కోరారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న పి ఫోర్ సర్వేకి సంబంధించి పూర్తిస్థాయి వివరాలను తెలియజేస్తూ అవగాహన కల్పించారు. అవకాశం ఉన్నవరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలు కనుగొనంగా బాగా వెనుకబడిన వారిని అన్ని అవకాశాలు ఉండి ముందుకు అడుగు వేయలేని పరిస్థితులను వారిని గుర్తించిన మేరకు వారికి చేయూతనిచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో 500 కుటుంబాలు మొదటి విడతగా దత్తత తీసుకోవడానికి ఆర్థికంగా అవకాశం ఉన్నవారు సహకరించాలని, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా కలెక్టర్, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత లు కలిసి నక్కపల్లి మండలానికి సంబంధించి మంచి దృక్పథంతో ఉన్నారని వారు ఆశించిన మేరకు అందరూ చేయూతని అందించాలని కోరారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ ఆర్థికంగా ఎనుగబడిన వారికి చేయొచ్చునిద్దామని అందుకు ప్రజాప్రతినిధులుగా అందరూ సహకరించాలని కోరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, జడ్పిటిసి గోసల కాసులమ్మ, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ,అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఉచిత కుట్టు మిషను కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు

**అనకాపల్లి, మే 3, ప్రభాతవార్త**



మునగపాక గ్రామంలో. బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టి మిషన్ శిక్షణ కేంద్రాన్ని యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న మహిళలు కు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను 90 రోజులు పాటు నేర్పించి తర్వాత వారికి ఫ్రీగా కుట్టు మిషను పంపిణీ చేయాలన్నది కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని దీని ద్వారా చాలామంది మహిళలు వారు వారి కుటుంబాలను పోషించుకునే వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో మెరుగైన ప్రతిభ కనబరచిన వారికి ఎంబ్రాయిడింగ్ సెక్షన్ లో కూడా శిక్షణ ఇప్పించి మన నియోజకవర్గంలో బ్రాండిక్స్ లాంటి పెద్ద కంపెనిలలో అవకాశం కల్పించడం జరుగుతుందని, మహిళలు అందరిని ప్రయోజకులుగా చూడాలన్నదే నా ఉద్దేశం అని అన్నారు. దీంట్లో భాగంగా ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ శిక్షణ తరగతులకు బిల్డింగ్ ఫ్రీగా ఇచ్చిన ఆడారి గణేష్ ను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం, దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, ఏవీ సత్యనారాయణ, మల్ల కాశేశ్వరరావు, కొరపాటి వీర రాజశేఖర్, కాళ్ల చంద్రమోహన్, ఆడారి శ్రీకాంత్, మొల్లేటి ఆనంద్, దాడి సత్యనారాయణ, బేరా లక్ష్మణరావు, సూరిశెట్టి అప్పలనాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ యోజనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కండి : ఏడిఈ లక్ష్మీనారాయణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**





ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యలు చేసే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పాయకరావు పేట ఎలక్ట్రికల్ ఏ డి ఇ లక్ష్మీనారాయణపిలుపునిచ్చారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో లక్ష్మీనారాయణ సభ్యులకు సోలార్ ఉపయోగాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇంటిపైన సబ్సిడీపైన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోండి విద్యుత్ బిల్లులు తగ్గించుకోండి అనే నినాదంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం పొందే వారికి సబ్సిడీ పైన అతి తక్కువ వడ్డీకే బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించి ఆ కాలనీకి అంతటికి సోలార్ విద్యుత్ అందించేందుకు ప్రభుత్వ స్థలంలో వారి సామర్థ్యాన్ని బట్టి ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అవసరమైన వారు ముందుకు వస్తే ఏర్పాటు చేస్తామని చెప్పారు. డాబా ఉన్న ప్రతి ఒక్కరు ఈ సోలార్ విద్యుత్ పొందేందుకు అర్హులేనని మూడు కిలో వాట్లు వరకు ప్రభుత్వం రాయితీస్తుందని చెప్పారు సోలార్ ఏర్పాటు చేయడం వలన విద్యుత్ ఆదా చేసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని తీసుకుందని ఏపీ ఈ పీడీసీఎల్ వెబ్సైట్ ద్వారా అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, చేసుకున్న కొద్ది సమయంలోనే సబ్సిడీ మంజూరు అవుతుందని వివరించారు. ఈ సందర్భంగా వేంపాడు ఎంపిటిసి కుంచె మధు ఈ సోలార్ విద్యుత్ పై ప్రతి ఒక్కరులో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రధానంగా విద్యుత్ శాఖ పైన ఉందని పూర్తిస్థాయిలో ప్రజలకు తెలియడం లేదని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఏడిఈ మాట్లాడుతున్న సమయంలో మధు వేంపాడు సబ్స్టేషన్ పరిధిలో రైతుల అవసరాల కోసం ఐదు మెగావాట్లు అదనపు ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించేటప్పుడు ఒక ప్రజా ప్రతినిధిగా తనను ఎందుకు ఆహ్వానించలేదని నిలదీశారు. ఆ సమయంలో ఇంచార్జ్ చేయగా ఉన్న ఈవీఎం రావు మాట్లాడుతూ టెక్నికల్‌గా పనిచేస్తుందా లేదా అనేది పరిశీలించే మే తప్ప ఇంత వరకు అది ప్రారంభించలేదని సమాధానం ఇచ్చారు. ఎంపీ టీసీలు ఆకేటి గోవిందరావు మెరుగు నాగేశ్వరరావులు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అందుకు సహకరిస్తామని హామీఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించమని చేసిన కార్యక్రమాలు మీకు తెలియవా అంటూ నిలదీశారు. స్పందించిన ఏడిఈ ఇంచార్జ్ ఏఈలు కలిసి ట్రాన్స్ఫార్మర్ పనిచేస్తుందా లేదని పరిశీలించమే తప్ప ఇంకా ప్రారంభం జరగలేదని అందుకే ఎవరిని ఆహ్వానించలేదని జిల్లా అధికారులతో సంప్రదించిన మీదట ప్రారంభోత్సవం చేస్తామని చెప్పడంతో ఈ విషయంపై సభ్యులు ఒకసారి ఆశ్చర్యం గురయ్యారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మండలానికి 2500 లక్ష్యంగా నిర్దేశించారని ప్రతి ఒక్కరు ఉపయోగించుకునేందుకు కృషి చేయాలని కోరారు. ప్రత్యేక అధికారి ప్రసాద్, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, జడ్పిటిసి గోసల కాసులమ్మ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంఈఓ నరేష్ తదితరులు ఉన్నారు.

## చిన్న దొడ్డిగల్లు గ్రంథాలయంలో దేశభక్తి గీతాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని చిన్నదొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో శనివారము వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు సందర్భంగా గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దేశభక్తి గీతాలు పై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సర్వసిద్ధి సుష్మ కే.నందిని, లక్ష్మీ గాలి కట్ట హేమా ఘట్టం పూజిత పాడిన పాటలలో జయ, జయ ప్రియ, భారతి, జనయిత్రి, దివ్య, ధాత్రి, వందనం అభివందనం ఓ భారతమాత ఓ భారతమాత వందనం ఎగిరింది ఎగిరింది ఎర్రకోట పై జెండా ఎర్రకోటపై జెండా అనే గీతాలను అనే గీతాలను చక్కగా ఆలపించారు. దేశభక్తి గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అమరులైన దేశ నాయకులపై గౌరవము అవగాహన కలుగుతుందని గ్రంథాలయాధికారి జనార్ధన్ అన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనము నుంచే దేశభక్తి గీతాలు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల చెందిన 25 మంది విద్యార్థులు పాల్గొనగా ఈ కార్యక్రమంలో గ్రంధాలయాలు సిబ్బంది వి. రమణమ్మ, రిసోర్స్ పర్సన్‌గా బి. జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గూడుపమ్మను దర్శించుకున్న బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని రేబాక గూడుపమ్మ తల్లి క్షేత్రాన్ని శనివారం ఎలమంచిలి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్రి ఆంజనేయులు దర్శించుకున్నారు. నవ దుర్గ సహిత అష్టాదశ శక్తి పీఠాల దేవతా మూర్తులతో కూడిన గూడుపమ్మ తల్లికి ఆయన పసుపు కుంకు మలు సమర్పించారు.ఆయన గోత్ర నామాలతో పూజలు చేశారు. ప్రకృతి వనాల మధ్య అద్భుతమైన ఆలయాన్ని నిర్మించడం చాలా గొప్ప విషయమన్నారు.భవిష్యత్ లో ఈ ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో అమ్మవారి శేష వస్త్రంతో ఆయన్ని సత్కరించారు.

## ఫహల్గాం మృతులకు నివాళులర్పించిన మండల పరిషత్ సభ్యులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ సారథ్యంలో శనివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పహల్గాం మృతు లకు ఘనంగా నివాళులు అర్పించారు. సమావేశానికి ముందు మృతుల కుటుంబాలకు సంతపం తెలియజేస్తూ మౌనం పాటించారు. ఉగ్రవాదులు చర్యలను ప్రతి ఒక్కరం ఖండించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి బి. ప్రసాద్, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, జెడ్పిటిసి గోశల కాసులమ్మ, ఎలక్ట్రికల్ ఏ డి ఈ లక్ష్మీనారాయణ, ఎంఈఓ ఎం. నరేష్, ఏవో ఉమా ప్రసాద్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఎంపీటీసీలు ఆకేటీ గోవిందరావు, కుంచె మధు, మెరుగు నాగేశ్వరావు, బచ్చల రాజు, సర్పంచ్ రెడ్డి వరహాలు, నేతల జయ రత్నకుమారి లు ఉన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్తలకు కీట్లు పంపిణి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా వుండాలనే ఉద్దేశ్యంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కుమార్కు సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమాను కల్పించిందని మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్ అన్నారు. కార్యకర్తలకు ఆకస్మికంగా ప్రమాదంలో గాయపడినా, మరణించినా ప్రమాద బీమా వుండాలనే ఉద్ధేశ్యం తో 500 రూపాయలు తో 5 లక్షలు ప్రమాద బీమా అందించారని చెప్పారు. నక్కపల్లి సుబ్బిరామి రెడ్డి కళ్యాణ మండపం లో ఇన్చార్జి గెడ్డం బుజ్జి, సీనియర్ నాయకులు తోట నగేష్, రాష్ట్ర కార్యదర్శి సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ బోడ పాటి శివదత్ ల ఆద్వర్యం లో క్రియాశీలక వాలంటీర్లకు కిట్లు సభ్యత్వం తీసుకున్న వారందరికీ ఉద్దండ పురం గ్రామం లో ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమర్తి గోవిందు, బోడ్డా దివాకర్, తుమ్మల శ్రీను, కుర్ర అయ్యప్ప, పాలూరి అనిల్, అదిమల్ల శివలకు కిట్లు పంపిణీ చేశారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు

**ఎలమంచిలి, మే 3, ప్రభాతవార్త**



పట్టణంలోని గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు స్పెషల్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాల అధికారి ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు, రోజు కథలు, కధానాలు, పుస్తక పఠనం, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, పెయింటింగ్, డాన్స్, క్విజ్, జీకే, యోగా, క్రాఫ్ట్, మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వై. అప్పారావు, ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు గ్రంధాల సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణములో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**ఎలమంచిలి, మే 3, ప్రభాతవార్త**



పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నెహ్రూ నగర్ సచివాలయ పరిధిలో రామ్మూర్తి నగర్, ద్వారకా నగర్, చర్చి పరిధిలో మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు,సచివాలయ సెక్రటరీలు, మేనేజర్, ఏఈ, వార్డులలో తిరిగి ప్రతి ఇంటి నుండి వచ్చే తడి చెత్తను ప్రతిరోజు తీసుకు వెళ్తామని అలాగే పొడి చెత్తను, బుధవారం, శనివారం తీసుకు వెళ్తామని చెత్తను రోడ్లపై గాని కాలువలో గాని వేయవద్దని ప్రతి ఒక్కరికి తెలియజేశారు.నేరుగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందించవలసినదిగా తెలిపారు. మేనేజర్ విజయ్ కుమార్, ఏఈ గణపతి సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, అన్ని సచివాలయ సెక్రటరీలు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 90 రాయితీని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలి:ఏఓ ఉమాప్రసాద్

**నక్కపల్లి, మే 3, ప్రభాతవార్త**



గిరిజన రైతులు యొక్క సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి మెరుగు పరచడం కోసం దర్తీ అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం చీడిక గ్రామములో నిర్వహించారు. గిరిజన రైతులు కు వ్యవసాయ శాఖ లో అమలవుతున్న పథకాలు మట్టి నమూనాలు, పచ్చి రొట్ట విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ, వేసవిలో వేసే అపరాలు , పి ఎం కిసాన్, ఎరువులు, విత్తనాలు మరియు ఏపీఎఫ్ఆర్ గురించి వివరించడం జరిగింది. సమావేశం నిర్వహించి వారికి కావలసిన ఉత్పాదకాలు, విత్తనాలు 90 రాయితీ పై ఇవ్వడానికి ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో ఏ ఈ ఓ సాయి కుమారి, ఆర్ ఎస్ కె సిబ్బంది శిరీషా,రజిత, సురేంద్ర రైతులు పాల్గొన్నారు.

## ఒక్కసారిగా మారిన వాతావరణం

**ఎలమంచిలి, మే 3, ప్రభాతవార్త**



పట్టణములోని శనివారం మధ్యాహ్నాం నుండి వాతావరణం ఒక్కసారిగా మారి భారీ ఈదురుగాలులతో వర్షం పడటంతో ఎండ వేడితో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఒక్కసారిగా వర్షం పడటంతో చల్లటి వాతావరణాన్ని ఆహ్లాదకరంగా ఆనందించారు. ఎండాకాలం ఎండలు విపరీతంగా పెరగడం ఎండవేడికి పిల్లల దగ్గర నుండి వృద్ధులు ఇబ్బందులు గురవుతున్నారు. ఒక్కసారిగా శనివారం మధ్యాహ్నాం నుండి వాతావరణం మారి వర్షం పడటంతో అందరూ ఉపశమనం పొందారు.

# గ్రంథాలయంలో పుస్తకాలు ప్రదర్శన

సంతబొమ్మాళి, మే 3,(ప్రభాతవార్త



సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రామాయణ మహాభారతం, భగవద్గీత గ్రంథాలు పుస్తక ప్రదర్శన నిర్వహిస్తూ గ్రంథాలయ అధికారి కే.రామకృష్ణ వీటి ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు గణితములో చిన్న చిన్న మెలుకువలు నేర్పించడం జరిగింది. 21 మంది విద్యార్థిని విద్యార్థులు సహాయకులు బాబురావు రీడర్స్ రాజా పాల్గొన్నారు.

# గ్రామస్థాయి కమిటీలు తొలి పూర్తి చేయండి

## నీకోసం అంకితభావంతో పనిచేయండి:తిలక్



నందిగం, మే 3,(ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి పటిష్టతకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ కోరారు శనివారం టెక్కలి పార్టీ కార్యాలయంలో కోటబొమ్మాళి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాట్లాడుతూ గ్రామ స్థాయిలో గ్రామ కమిటీలు త్వరితగతిగా పూర్తి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ద్వారా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. కోటబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షులు సంపదరావు హేమ సుందర్ రాజు, ఎంపీపీ ప్రతినిధి రోణంకి మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ రామకృష్ణ, నూక సత్యరాజు పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో పుస్తకాలు ప్రదర్శన

సంతబొమ్మాళి, మే 3,(ప్రభాతవార్త



సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రామాయణ మహాభారతం,భగవద్గీత గ్రంథాలు పుస్తక ప్రదర్శన నిర్వహిస్తూ గ్రంథాలయ అధికారి కే రామకృష్ణ వీటి యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. విద్యార్థిని విద్యార్థులకు గణితములో చిన్న చిన్న మెలుకువలు నేర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో 21 మంది విద్యార్థిని విద్యార్థులుసహాయకులు బాబురావు రీడర్స్ రాజా పాల్గొన్నారు.

# మీడియా స్వేచ్ఛ సంక్షోభంలో పడింది..

## మేధావులు...వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు

శ్రీకాకుళం, మే 3,(ప్రభాతవార్త



ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరించుకుని 2024 సంవత్సరములో ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాల్లో మీడియా స్వేచ్ఛపై సర్వే చేయగా ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా కొనయాడబడుతున్న భారత్‌లో 182 శాతం.. పక్క దేశం పాకిస్థాన్ లో 152 శాతం ఉన్నాయని ఇదే తరహాలో ప్రపంచ వ్యాప్తంగా మీడియా స్వేచ్ఛ తీవ్రమైన సంక్షోభంలో పడింది అని సిక్కోలు జిల్లా వాసులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు మేధావులు అభిప్రాయపడుతున్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ బివి రవిశంకర్, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్ డాక్టర్ జివన్ రావు ప్రొఫెసర్ మజ్జి రామారావులు మాట్లాడుతూ జర్నలిస్టులకు చట్టపరమైన రక్షణలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు మరియు పౌరసమాజం పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఇట్లాంటి దినోత్సవాలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గుడ్ల జగ్గారావు, గేదెల లక్ష్మీ, గొర్లే వాసుదేవరావు, నందిగామ కామేశ్వరరావు, డాక్టర్ జి ఎన్ రావు, ఎం.మల్లిబాబు, బహుదూర్ బాషా, మోహన్, ఉమా, సంతోష్, పాలిన ప్రసాద్, బాక్సింగ్ కోచ్ రాజీవ్, రామ్ బాయి, గీత, జ్యోతి, కృష్ణారావు, పాల్గొన్నారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ మీడియా ద్వారా జోగినాయుడు, ప్రసాద్‌రావులు సమాజానికి అందించే సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.

# ఆధార్ స్పెషల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

రేగిడి, మే 3,(ప్రభాతవార్త



మండలం 25 సచివాలయాలలో కేటాయించిన సచివాలయాలలో ఆధార్ స్పెషల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్యామల కుమారి తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 1వ సంవత్సరం నుంచి 6 సంవత్సరాల లోపు చిన్నారులకు ఈనెల 5 నుంచి 8 వరకు ఆధార్ స్పెషల్ క్యాంపు ఉంటుందన్నారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలు చేయాలని ఉద్యోగులకు ఆదేశించారు. గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శి ఆధార్ స్పెషల్ డ్రైవ్ లో ఉన్నందున మహిళా పోలీసులకు బాధ్యతలు అప్పగించారు.

# రాజాంలో విచ్చలవిడిగా నకిలీ వాటర్ బాటిల్ అమ్మకాలు

## కల్తీలు, నకిలీలపై అధికారులు పర్యవేక్షణ కరువు




రాజాం, మే 3, ప్రభాతవార్త




రాజాంలో కల్తీకి కరువు లేదు ప్రజలు వాడే టీ పొడి నుంచి, తినే పదార్థాల వరకు అలాగే ప్రతీది కూడా కల్తీమయం. ఈ కల్తీలు విషయంలో సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టకపోవడం వ్యాపారులు తమ ఇష్టానుసారంగా కల్తీలు చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. అలాగే త్రాగే నీరును కల్తీ చేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. గత కొద్ది రోజులుగా నుంచి స్థానిక వస్త్రపు కాలనీ సమీపంలో ఒక దుకాణంలో కోకో మెంట్ అనే పేరుతో నకిలీ వాటర్ బాటిల్స్‌ను అమ్మకాలు చేపడుతున్నారు. ఈ వాటర్ బాటిల్ పై ఐఎస్ఐ గుర్తు గాని, బార్కోడు లేబుల్ గాని ఎక్కడ కనిపించవు. ఆ కంపెనీ కూడా ఎక్కడా ఉండే దాఖలను కూడా లేవు అటువంటి వాటిని నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. వీటిపై ఏ అధికారి తనిఖీలు చేసి చర్యలు తీసుకోకపోవడం శోష నీయంగా మారింది. ఈ కల్తీలు విషయంలో ఫుడ్ సేఫ్టీ అధికారులను వివరణ కోరగా త్వరలో అటువంటి దుకాణాలపై చర్యలు చేపడతామని తెలిపారు.

# ఉద్దానం రైతన్నను చేదోడు అందిస్తాం : పిడి కిరణ్ కుమార్



కవిటి, మే 3,(ప్రభాతవార్త

ఉద్దానం రైతన్నను చేదోడు అందిస్తామని డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ తెలిపారు. కవిటిలో నూతనంగా నిర్మించిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని( క్లస్టర్ సెంటర్) శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ఉత్పత్తులు తామే విక్రయించుకుని ఆర్థిక స్వావలంబన సాధించేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కొబ్బరి కాయలు, పుల్లలు సంస్థ ద్వారా సొంతంగా విక్రయిస్తే వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కొబ్బరి ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు ఆరింగి అనిల్ కుమార్ స్థానికంగా కొబ్బరి క్రయవిక్రయాల్లో ఉన్న సమస్యలు, కొబ్బరి రైతుల కడగండ్లు పిడి దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యాన వన పంటల అభివృద్ధిలో భాగంగా రైతులకు కొబ్బరి మొక్కలు అందించాలని కోరారు. దీనిపై పిడి కిరణ్ కుమార్ స్పందించి రైతులకు మేలుచేసే, రైతుల ఆర్థిక బలోపేతానికి పనికివచ్చే ప్రతి కార్యక్రమానికి సంస్థ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎసి రామ్మోహనరావు, సిసి రామకృష్ణ, సిబ్బంది పూడి సుహాసిని, కాయ భాగ్యవతి, పి గీత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచుకోండి



సీతంపేట, మే3, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ వారి చరవాణిలలో అగ్నిమాపక కేంద్రము, ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచుకోవాలని పాలకొండ అగ్ని మాపక అధికారి సర్వేశ్వరరావు తెలిపారు. ఏదైనా ప్రమాదము సంభవించిన త్వరితగతిన తెలియజేయాలని, వాణిజ్య సముదా యాలు నిర్మాణ సమయములో నిర్మాణాని కి, నిర్మాణానికి మధ్యన అగ్నిమాపక వాహనము తిరిగే విధముగా ఖాళీ స్థలము విడిచిపెట్టి నిర్మాణాలు చేపట్టాలన్నారు, ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్స్టిట్యూట్ ఐఎస్ఐ కలిగిన విద్యుత్ ఉపకరణాలు, విద్యుత్ వైరింగ్ ఉపయోగించాలని అన్నారు, రోడ్లలను, పరిసరాలను శుభ్రంగా ఉంచమని అంతర్జాతీయ అగ్నిమాపక యోధుల దినోత్సవము సందర్భముగా ప్రజ లను కోరడమైనదిని స్పష్టంచేశారు. నెంబర్ల 08941260111, 9553918425 సమాచారం అందజేయాలన్నారు.

# వివాహిత అనుమానస్పద మృతి

కంచిలి, మే3, ప్రభాతవార్త

కంచిలి రైల్వే స్టేషన్ దగ్గర మెయిన్ రోడ్‌లో నివాసముంటున్న కూరగాయల వ్యాపారం చేస్తున్న కుటుంబానికి చెందిన వివాహేత ఇంటి మేడ పైన శుక్రవారం ఉదయం ఉరి వేసుకుని అనుమానస్పదంగా మృతి చెందినట్లు తెలుస్తుంది. అయితే వివాహిక మృతికి ఆర్థిక సమస్యలే కారణమని పలువుర అనుకుంటున్నారు. మృతురాలి భర్త వలస కూలీగా విదేశాల్లో ఉంటున్నాడు. వివాహిత మృతి చెందిన ముందు రోజు రాత్రి సమయంలో ఇంట్లో ఏదో గొడవ జరిగినట్లు తెలుస్తుంది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు. ఆమె తల్లిదండ్రులు కూడా స్థానికంగా కూరగాయల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నారు. విషయాన్ని లేటుగా తెలుసుకున్న స్థానిక పోలీసులు అక్కడికి చేరుకునేసరికి వివాహేతను అంత్యక్రియల కోసం స్మశానంకు తరలించారు. అయితే స్మశానంలోనే పోలీసులు మృతదేహం పై అనుమానాలు ఉన్న చోట్ల వివరాలు సేకరిస్తున్న సమయంలో ఆమెకు అంత్యక్రియలు ఆదరాబాదరగా కుటుంబ సభ్యులు జరిపారు. ఆమె మృతికి బలమైన కారణం ఉండొచ్చు అని పలువురు వేరుకుంటున్నారు. ఏది ఏమైనా స్థానిక పోలీసులు విచారణ చేపడితే మృతికి కారణాలు తెలుస్తాయని పలువురు అనుకుంటున్నారు.

# ఘనంగా బారువా బీచ్ ఫెస్టివల్

## పోటెత్తిన పర్యాటకులు -లాంఛనంగా ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ఇచ్ఛా పురం/ సోంపేట :మే 3 ప్రభాతవార్త

జిల్లా లోని బారువా బీచ్ ఫెస్టివల్స్ ను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మొదటి రోజు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. వాటర్ స్పోర్ట్స్ లో భాగంగా బాపట్ల, గుంటూరు, ఏలూరు, కర్నూలు, నంద్యాల, యన్ టి ఆర్, తిరుపతి, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుండి వచ్చిన వివిధ రకాల కళాకారులతో సంబర మైన వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ఎస్పీ మహేశ్వర రెడ్డి, టెక్కలి, పలాస ఆర్డీవోలు కృష్ణమూర్తి, వెంకటేష్, వాటర్ స్పోర్ట్స్ నిర్వాహకులు బలరాం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 15 కల్లా కెంగువ స్కూలుకు కొత్త భవనం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, మే 3, ప్రభాతవార్త

వచ్చే విద్యా సంవత్సరం జూన్ 15 కల్లా కెంగువ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు కొత్త భవనం అందుబాటులోకి వస్తుందని రాష్ట్ర సూక్ష్మ, మధ్య తరహా ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం సాయంత్రం ఆయన మండలంలోని కింగువ గ్రామంలో వి.ఆర్టి77 రౌండ్ టేబుల్ సంస్థ ద్వారా సిఎస్ఆర్ ఫండ్స్ తో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 50 సంవత్సరాలుగా ఈ గ్రామంలో ఒకే భవనంలో పాఠశాల నడవడం బాధాకరమన్నారు. పాఠశాల భవనాలు శిథిలావస్థకు వచ్చిన గత పాలకులు దీన్ని పట్టించుకోలేదన్నరు. గత ఐదేళ్లుగా ఈ పాఠశాలకు స్కూల్ కమిటీ కూడా ఏర్పాటు కాకపోవడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడిందన్నారు. గత ఎన్నికల సమయంలోనే ఈ పాఠశాలను పరిశీలించడం జరిగిందని, గ్రామస్తులందరూ పార్టీలకతీతంగా సమస్య తన దృష్టికి తీసుకురావడంతో తన విజ్ఞప్తి మేరకు విశాఖపట్నం చెందిన వీఆర్టి 77 రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ ఈ గ్రామంలో స్కూల్ భవన నిర్మాణానికి ముందుకు వచ్చిందన్నారు. గ్రామస్తులందరూ స్థలము ఉచితంగా అందజేయడంతో, నాలుగు నెలల క్రితం పనులు ప్రారంభించామన్నారు. ఇప్పటికే గ్రాండ్ ఫ్లోర్లో పనులు పూర్తయ్యాయని మొదటి అంతస్తులో పనులు కూడా ప్రారంభముఅయ్యాయి అన్నారు. దీంతో గ్రామస్తులు కూడా ఎంతో ఆనందం వ్యక్తం అవుతుందని తెలిపారు ఈ పనులు పూర్తయిన వెంటనే విద్యాశాఖకు ఈ భవనాన్ని అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్ష ఏపీసీ వి. రామారావు, మండల విద్యాశాఖ అధికారులు ఎస్ .విమలమ్మ, సాయి చక్రధర్ ,మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, శ్రీరామ్ రెడ్డి రామ్ కుమార్, మాజీ ఎంపీటీసీ గేదెల ఈశ్వరరావు,పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త



# రూ .17 కోట్లతో రెండు వంతెనల నిర్మాణానికి శంఖుస్థాపన



ఇచ్ఛాపురం, మే 3, ప్రభాతవార్త

సముద్ర తీర ప్రాంతం బూర్జపాడు పంచాయతీలో 17 కోట్ల రూపాయలతో రెండు వంతెనల నిర్మాణానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన 2 పథకం కింద భుర్జ పాడు లో ఉప్పుటేరు పై వంతెన నిర్మాణం నకు 10.50కోట్లు రూపాయలు,డొంకూరు లో వంతెన నిర్మాణం నకు రూ6.50కోట్లు తో చేపట్టనున్న నిర్మాణ పనులు కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండర్కార్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, దాసరి రాజు, మాజీ ఎంపీపీ దక్కత డిల్లిరావు శ్రీనివాస్,ఎస్ సహదేవ్,డి కామేశ్వరరావు, ఎల్ పద్మనాభం,బాబ్జీ, ప్రసాద్,జి రవిబాబు,, ఏ ఈ బి.ధనం జయ,దున్న లోకేష్, ఎస్.గణపతి, కాంతమ్మ,డి.కుర్మరావు,.సూర్యనారాయణ, .గురుమూర్తి, సూర్య నారాయణ, రామారావు, బాలరాజు, పంచాయతీ రాజ్ ఈ ఈ సనపల రామకృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

# వైస్ చైర్ పర్సన్ స్వర్ణ మణికి ఊరట

ఇచ్ఛాపురం,మే 3, ప్రభాతవార్త



మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లాభాల స్వర్ణ మణి కి ఊరట లభించింది. ఆమె వైస్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్ పదవి కి అనర్హులుగా ఇచ్చిన ఆదేశాలను హై కోర్టు కొట్టివేసినట్లు ఆమె ఒక ప్రకటన లో తెలిపారు. మార్చి 29 జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆమె పదవి పై వేటు వేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఏప్రిల్ లో జరిగే కౌన్సిల్ సమావేశానికి అజెండా పంపాలని కోరుతూ ఆమె విజ్ఞప్తి చేసారు. అప్పటికే అనర్హులుగా అధికారులు లిఖితపూర్వకంగా తెలిపారు. ఇదే విషయాన్ని పత్రికలు కు సైతం వ్యక్తి గతంగా నోటీసు రూపంలో తెలియజేసారు.వీటిని సవాలు చేస్తూ హై కోర్టు లో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కమిషనర్ చైర్ పర్సన్ మరియు టి పి వో ల పై పిటిషన్ వేశారు.వాదోపవాదాలు విన్న న్యాయస్థానం ఉత్తర్వులు ను కొట్టి వేస్తూ తీర్పు నిచ్చింది. జిల్లా కోర్టు నుండి తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆమెను వైస్ చైర్ పర్సన్ గా మరియు కౌన్సిలర్ గా కొనసాగించాలని తీర్పు నిచ్చారు.

# విద్యయే తరగని ఆస్తి

కవిటి, మే 3, ప్రభాతవార్త

ఢిల్లేశ్వరి నీ అభినందించిన పాండవ రామారావు విద్యయే తరగని ఆస్తి అంటు శ్రీ చింతామణి సొండి సంక్షేమ అధ్యక్షుడు, మరియు సామాజికవేత్త పాండవ రామారావు అన్నారు. ఇటీవల వెలువడిన 10వ తరగతి ఫలితాలలో కవిటి గ్రామానికి చెందిన పోల్లాయి మండల డిల్లేశ్వరి 600 గాను 573 మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావడం పట్ల పాండవ రామారావు విద్యార్థిని అభినందించి సత్కారం చేశారు. అలానే నగదు బహుమతి 10000 అందించారు. ఈ మేరకు పాండవ రామారావు విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతూ చదివే తరగని ఆస్తి అని, విద్య ఉంటే అన్నీ ఉన్నట్లేనని అన్నారు.విద్యార్థి డిల్లేశ్వరి తండ్రి పొల్లాయి మండల లక్ష్మినారాయణ 10 నెలలు క్రితం క్యాన్సర్ మహమ్మారితో పోరాడి ప్రాణాలు కోల్పోయినా బాధను దిగా మింగుకొని పదవ తరగతిలో మంచి మార్క్స్ సంపాదించుకోవడం పట్ల పలువురు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పాండవ చంద్ర శేఖర్, పోల్లాయి లక్ష్మణ మూర్తి,పోల్లాయి సీమాచలం, పోల్లాయి కృష్ణ,పొల్లయి ఉమా మహేశ్వర రావు, పొల్లాయి ముఖంద రావు,పందిరి చిన్న రావు ప్రసాద్,తెప్పల మోహన్ రావు, పొల్లాయి పాపారావు, గొరకల రామారావు,పులకల వెంకట రావు,పొల్లయి ఉమాపతి, సూర్యం, నెయ్యల శ్రీధర్, పి.దశరథ,పిన్నింటి సుదర్శన్,పి జోగారావు,సూరి కూర్మ రావు ,పి దుర్గా ప్రసాద్ ,పి భాస్కర్ రావు,పందిరి రమేష్,పి దుర్యోధన,పి రుద్రయ్య,పి ఆనంద్, డి వినోద్,కాంత రావు యూత్ సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



కెనరా బ్యాంక్ Canara Bank

శ్రీకాకుళం మెయిన్ బ్రాంచ్ (1837)
చందర్ మహల్ దగ్గర, గ్రాండ్ ట్రంక్ రోడ్డు,
శ్రీకాకుళం-532001. ఫోన్: 08942-220461

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
(1) మెస్సర్స్ ఎమ్‌విఆర్ మిల్క్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్: శ్రీ మాత ధనుంజయరావు, తండ్రి: శ్రీనివాసరావు, హెచ్.నెం.1-43, యర్రవరం గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా-532407 (ఋణగ్రహీత).
(2) శ్రీమతి రౌతు నిర్మల, తండ్రి: సోంబాబు, అక్కయ్యపాలెం, రణస్థలం, శ్రీకాకుళం-532409 (హామీదారు).
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ మెస్సర్స్ ఎమ్‌విఆర్ మిల్క్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్: శ్రీ మాత ధనుంజయరావు, తండ్రి: శ్రీనివాసరావు వారిని బకాయి రూ.24,86,566.68 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, శ్రీకాకుళం బ్రాంచ్ అధీకృత అధికారి తేది 05.12.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 17-02-2023న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.22-02-2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 05.12.2022 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.24,86,566.68 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 30.04.2025, ప్రదేశం:శ్రీకాకుళం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## స్టూడెంట్ కిట్స్ స్టాక్ పాయింట్ పరిశీలించిన ఏపీసి

గరుగుబిల్లి,మే 3, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర (ఎస్.ఆర్.కె.వి.ఎం) స్టూడెంట్ కిట్స్ స్టాక్ పాయింట్‌ను జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి ఏ.రామారావు శనివారం పరిశీలించారు. స్టాక్ పాయింట్‌లో గల పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వీటికి సంబంధించి రికార్డులను పరిశీలిస్తూ, వీటి డిస్ట్రిబ్యూషన్ సంబంధించి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎస్ విమలమ్మ, బి.సాయి చక్రధర్, మెంటాడ ఎంఈఓ శివాజీ పాల్గొన్నారు.

## నేడే రావుపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

### డా. ప్రముఖ కార్డియాలజిస్ట్ గుల్లసూర్య ప్రకాష్

గరుగుబిల్లి,మే 3, ప్రభాతవార్త



మండల పరిధిలోని రావుపల్లి గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 4వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహిస్తున్నారు. ఉచిత మెగా వైద్య శిబిరమును గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ కేర్ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ అయిన డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహిస్తున్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య సమస్యలతో పాటు జీర్ణకోశసంబంధిత సమ స్యలు, సాధారణ శస్త్రచికిత్సలు. గుండె సంబంధిత సమస్యలు, ఎముకల సమస్యలు, తదితర వ్యాధులకు సంబంధించి తనిఖీలు నిర్వహించనున్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్, డాక్టర్ గుల్ల రామ్ నరేష్ తో పాటు పలు ప్రాంతాలకు చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈసంద ర్భంగా ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఇంతకు ముందు ఏదైనా అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకుంటే అందుకు సంబంధించిన పూర్వ వివరాలను మెగా వైద్య శిబిరముకు వచ్చేసమయంలో తీసుకు రావాలని కోరారు. నిష్ణాతులైన వైద్యులచే నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరమును ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని డాక్టర్ సూర్యప్రకాష్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు సహకారం అందించనున్నారు.

## దానంలో నిజాయితీ ఉంటేనే దేవునికి ప్రీతి

గరుగుబిల్లి, మే 3, ప్రభాతవార్త



దానం అంటే నిజాయితీగా తాను సంపాదించిన సంపద నుండి... అర్హులకు చేసే గుప్త దానమే.... నిజమైన దానమని... జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు అన్నా రు. జట్టు ట్రస్ట్ స్థాపించి 27 సంవత్స రాలు పూర్తయిన నేపథ్యంలో శని వారం జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దానమంటే ఎంత ఎక్కువ మొత్తంలో విరాళం ఇచ్చారు అనేదానికన్నా, ధర్మబద్ధంగా సంపా దించిన దాంట్లో ఎంత మొత్తం దానం చేసారో అదే దేవుని సన్నిధిలో రికార్డ్ అవుతుందని జట్టు ట్రస్ట్ వ్యవస్థా పకులు, తోటపల్లి టెంపుల్స్ డెవల ప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యదర్శి డా డి పారి నాయుడు వెల్లడించారు.అవి నీతితో సంపాదించిన సంపదలో కోట్ల రూపాయలు దానం చేసేకన్నా నిజా యితీగా సంపాదించి దానం చేసిన ఒక్క పైసా సైతం దేవుని దృష్టిలో ఎక్కువ విలువ కలిగి ఉంటుందని పారినాయుడు అన్నారు. దాతలు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని నిర్వహించదానికి సహాయ సహ కారాలు అందించాలని డాక్టర్ పారి నాయుడు కోరారు.

## కిషోరి వికాసం..బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది

గరుగుబిల్లి, మే3, ప్రభాతవార్త



కిశోరి వికా సం బాలికల బంగారు భవి ష్యత్తుకు పునాది వేస్తుందని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి అ న్నారు. మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శని వారం కిషోరి వికాసం సమ్మర్ కార్యక్రమంలో భా గంగా అంగన్వాడీ వర్కర్లు, వైద్య సిబ్బంది, ర్యాలీ నిర్వ హించారు. ఈసంద ర్భంగా మండల కేంద్రంలోని ప్రధాని వీధితో పాటు, ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. గరుగుబిల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లా డుతూ కిషోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, అదేవిధంగా ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికార దిశగా వేసే అడుగులకు చేయూతను ఇద్దామని పేర్కొన్నారు. గరుగుబిల్లి సచివాల యం మహిళా సంరక్షణ అధికారి గొర్లి భవాని, ఏ ఎన్ ఎం బోను శ్రీదేవి, అంగన్వాడి వర్కర్లు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి పాల్గొన్నారు.

## ఆదివాసి ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి : ట్రైబల్ రైట్స్ ఫోరం.జిల్లా అధ్యక్షుడు

కురుపాం, మే3, ప్రభాతవార్త



మే 7న గుమ్మలక్ష్మీపురంలో జరగబోయేఆదివాసీ ఆత్మగౌరవ ర్యాలీ సభకు ఆదివాసిలంతా కలసి జయ ప్రదం చేయాలని ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంటికుప్పల రామకృష్ణారావు కోరారు. శనివారం కురుపాం మండలం మొండెంఖల్లు గ్రామం లో ఆదివాసీ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివాసి నిరుద్యోగ యువతీ, యువకులు, ఆదివాసి సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు, తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు అందరు కూడా పార్టీలకు అతీతంగా ఈ ర్యాలీ సభకు పెద్ద ఎత్తున హాజరువ్వాలిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయ ఉద్యోగలు ప్రకటన లో గిరిజనులకు నష్టం కలుగుతుందని తెలియజేసారు. ఎన్నికల హామీ ప్రకారంగా ముందుగా జీవో నెంబర్ త్రీకి బదులుగా కొత్త చట్టం తీసుకువచ్చి అప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. ఆదివాసి బిడ్డలకు మెగా డీఎస్సీ లో తీవ్ర నష్టం జరుగుతుందనిన్నారు.

## కార్మికుల సమాన పనికి సమాన వేతనం : సదస్సులో న్యాయమూర్తి బి.కనకలక్ష్మి

శృంగవరపుకోట, మే3, ప్రభాతవార్త



ఆర్టికల్ 39(డి) ప్రకారం పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన పనికి సమాన వేతనం అందజేయాలని దేశ కార్మిక చట్టం హామీ ఇస్తుందని, అలాగే 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాల కార్మికులను పనిలో పెట్టుకోవడాన్ని నిషేధిస్తుందని న్యాయమూర్తి కుమారి బి.కనకలక్ష్మి స్పష్టం చేశారు. ఎస్.కోట మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు జి.సూరిదేముడు అధ్యక్షతన అసంఘటిత రంగ కార్మికులకు శనివారం 'న్యాయ అవగాహన సదస్సు' నిర్వహించారు. ఈసదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ కార్మిక చట్టం అంతిమ ఉద్దేశ్యం కార్మికులు సాధికారతను ప్రోత్సహించడం మరియు ఉపాధికి సంబంధించిన పనుల్లో సమాన భాగస్వాములుగా వారి హక్కులను కాపాడాలే చూస్తాయని గుర్తు చేశారు. న్యాయవాదుల సంఘ అధ్యక్ష, కార్యదర్శి జి.సూరిదేముడు, బీవీఎస్ రామారావు, సీనియర్ న్యాయవాదులు బి.సత్యనారాయణ, బి.త్రిమూర్తులు, వారాది ఈశ్వరరావు, డబ్ల్యు.ఎన్. శర్మ, టీవీఆర్ మూర్తి, బొబ్బిలి రామకృష్ణ, బొడ్డు వెంకటరావు, సంతోష్ కుమార్ తదితరులు చట్టాలపై అవగాహన కల్పించారు.

## వినూత్న ఆలోచనలతో విజన్ లక్ష్యాన్ని సాధించాలి

దత్తిరాజేరు మే3, ప్రభాతవార్త



గ్రామస్థాయి నుండి విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు వినూత్నంగా ఆలోచించి విజన్ ప్లాన్ 2047 లక్ష్యాన్ని సాధించాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రమీల గాంధీ అన్నారు శనివారం తాసిల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికలో భాగంగా మండల అధికారులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తలసరి ఆదాయం పెంపు మరియు పేదరిక నిర్మూలన ప్రజల జీవన ప్రమాణాలను పెంపుదల చేయుట వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిని సాధించడం ద్వారా గ్రామాల అభివృద్ధి మెరుగుపడుతుందని రైతులకు మేలు జరగడం ద్వారా తలసరి ఆదాయం పెరుగుదలతో పాటు గ్రామస్థాయిలో ఆర్థిక అభివృద్ధి రేటు కూడా పెరుగుతుంది అన్నారు. తాసిల్దార్ పి విజయ భాస్కర్ ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ స్వర్ణాంధ్ర మానిటరింగ్ టీం సభ్యులు పాల్గొన్నారు

## బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ప్రారంభం

శృంగవరపుకోట మే3, ప్రభాతవార్త



ఎస్.కోటలోని నారాయణ కేంబ్రిడ్జ్ పాఠశాలలో శనివారం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు బాడ్మింటన్ శిక్షణ శిబిరాన్ని లాంచనప్రాయంగా ప్రారంభించారు, ఈ ఈకార్యక్రమంలో జాతీయ స్థాయి క్రీడాకారిని ఎస్ కోట మండల వైస్ ఎంపీపీ ఇందుకూరి సుబ్బలక్ష్మి, నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఏజీఎం శ్రీనివాసరావు, ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ వి.సత్య శేఖర్, స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష,కార్యదర్శులు అట్లూరి శ్రీ వెంకట్రావు మంథ సుబ్బారావు, ముంతాజ్ మాల్ వ్యవస్థాపకులు షేక్ ఖాదర్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు మల్లా రామకృష్ణ, డాక్టర్ మల్లా వేణు, ఏ. స్వామినాయుడు పి.ఆర్.షటిల్ కోర్ట్ సభ్యులు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పది తప్పిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

గరివిడి మే,3 ప్రభాతవార్త

మండలంలో పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి పి.రామారావు తెలిపారు. మండలంలో ఈ ఏడాది 526 మంది టెన్త్ పరీక్షలకి హాజరు కాగా వారిలో 490 మంది ఉత్తీర్ణుల య్యారు. 11 ఉన్నతపాఠశాలల్లో 36 మంది పదిలో ఫెయిల్ అయిన విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఇఓ తెలిపారు. విద్యార్థులు ఈ నెల 19న జరిగే సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాదించేందుకు కష్ట పడి చదవాలని కోరారు.

## సేవా రంగానికి బహుమతి డా.కోడూరుకు "సేవారత్న"

సాలూరు,మే,3 ప్రభాతవార్త



ఏలూరులో ఈనెల 10,11, తేదీలలో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సభలకు డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాస్‌కు ఆహ్వానం అందింది. ఈ సభలో పలు రంగాలలో కృషి చేసిన వారికి తెలుగు కీర్తి, కవిరత్న, ఇంకా సేవరత్న అవార్డులతో సత్కరించనున్నారు. అందులో భాగంగా బంగారునంది అవార్డు గ్రహీత కోడూరు సాయి శ్రీనివాస్‌ను సేవారంగం నుండి ఎంపిక చేసి సేవారత్న అవార్డు ఇవ్వనున్నారు. ఆయన శనివారం తన ఆనందాన్ని పత్రికా విలేకరులతో పంచు కుంటు సీఈవో కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సభలకు ఆహ్వానించి నందుకు అలాగే సేవారత్న అవార్డుకు ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సాయి శ్రీనివాస్ సేవారత్న అవార్డుకు ఎంపికైనందుకు డాక్టర్ గణేశ్వరావు, మోహనరావు, డీఈఓ. రాజ్ కుమార్, ఎంఈఓ 2 వెంకట్రావు,మాస్టర్ కృష్ణారావు అభినందనలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం పలు ప్రయోజనాలు

గరుగుబిల్లి మే 3 ప్రభాతవార్త



రీజనల్ టెక్నికల్ అధికారి (ఆర్టీవో) జి.హేమ సుందర్ గరుగుబిల్లి మండలంలోని సంతోషపురం రైతు సేవా కేంద్రం వద్ద నవధాన్యాల కిట్లను రైతులకు పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల జీవరాసులకు నిలయమైన భూమిని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని అందుకు విష రహిత పదార్థాలు వాడకుండా సహజ వనరులను ఉపయోగించుకుని ఆధునిక పద్ధతులను, మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు పంటలలో జోడించి తక్కువ పెట్టుబడి, తక్కువ విస్తీర్ణంలో, ఎక్కువ దిగుబడులు సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని రైతులు ఎల్లప్పుడూ శాస్త్రవేత్తల ఆలోచించి తమ క్షేత్రాలలో పంటలపై నూతన విధానాలను ఆచరించాలని అప్పుడు అభివృద్ధి చెందడం జరుగుతుం దన్నారు. ఎన్ఎఫ్ఏ జి.అన్నపూర్ణ, మండల్ ఇన్చార్జి వి.పోలినాయుడు, డి.వెంకట్ నాయుడు రైతులు గాడి సూర్య నాయుడు,గాడి లక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఈనెల 10వ తేదీ నుండి దరఖాస్తులు

మక్కువ, మే 3 ప్రభాత వార్త:



షెడ్యూల్డ్ కులాల కార్యాచరణ ప్రణాళిక 2025-26 క్రింద ఎస్సీ యువతకు స్వయం ఉపాధి పథకాలకు ఈనెల 10 తేదీలోగా దరఖాస్తులను సమర్పించాలని మక్కువ ఎంపిడిఓ డి.డి స్వరూపారాణి తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. ఈ పథకాలను పొందుటకు ఆసక్తి గల ఔత్సాహిక షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ, యువకులు https://apobmms.apcfss.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో మే 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కార్యదర్శులకు సచివాలయాలపై ఉన్న అధికారాలపై స్పష్టత కావాలి

పార్వతీపురం, మే3, ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సచివాలయ పర్యవేక్షణపై ఉన్న అధికారాలపై స్పష్టత కావాలంటూ పార్వతీపురం పంచా యతీ కార్యదర్శుల సంఘం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై స్పష్టత కోరుతున్నామని అన్నారు. జిల్లా అధికారుల నుండి గ్రామ సచివాలయాల పర్యవేక్షణపై ఉన్న అధికారాలపై స్పష్టత వచ్చేవరకు గ్రామపంచా యతీ విధులు, సచివాలయ పరిధిలో మాకు కేటాయించిన క్లస్టర్ పరిధిలోని పనులు మాత్రమే నిర్వహిస్తామని అన్నారు.

## ఘనంగా గురాన అయ్యలు జన్మదిన వేడుకలు

విజయనగరం, మే 3, ప్రభాతవార్త



జనసేన నాయకుడు గురాన అయ్యలు జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెలుగు ఆశ్రమం, నిరాశ్రయుల వసతి గృహం, చైతన్య ఇన్స్టిట్యూట్ ఫర్ ది లెర్నింగ్ డిసేబుల్డ్ హోమ్‌లో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అలాగే పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. పలు ప్రాంతాల్లో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి, జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. అలాగే కోరుకొండ గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాటు కోసం 5,000 విరాళం అందజేశారు. జనసేన నాయకులు, జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## పట్టణంలో స్పీడ్ అందుకున్న పారిశుధ్య పనులు

సాలూరు, మే 3, ప్రభాతవార్త



పట్టణంలో ఇంతకుముందు వార్డులలో చెత్త వ్యర్థాలతో మున్సిపాల్టీ కంపుకొడుతుండేది. ఈనెల 18,19,20 తేదీలలో శ్రీ శ్యామలంబ అమ్మవారి పండగ ఉత్సవాలు సందర్భంగా పారిశుధ్య పనులు స్పీడందుకున్నాయి. శనివారం కమీషనర్ కృష్ణరావు ఆదేశాలతో 24వ వార్డు కు సంబంధించి రోడ్డు ఇరువైపులా పేరుకుపోయిన మట్టిని తొలగించారు. అలాగే 29వ వార్డులో రహదారిపై వేసిన చెత్త వ్యర్థాలను అలాగే 8,9 వార్డు నీలాటి రేవు వేగవతికి నదికి వెళ్లే దారిలో చెత్తను తొలగించి డంపింగ్ యార్డ్‌కు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ పర్యవేక్షణలో పారిశుధ్య కార్మికులు తరలించారు. అమ్మ శ్యామలంబ దయవల్ల పట్టణం పరిశుభ్రం అవుతుండటంతో ప్రజలు హర్షిస్తున్నారు.

## వైభవంగా శ్రీ సత్య సాయి ప్రేమవాహిని రథం ఊరేగింపు

లక్కవరపుకోట, మే 3, ప్రభాతవార్త



లక్కవరపుకోట మండల కేంద్రం లో పుట్టపర్తి సత్య సాయి సాయిరాం స్వామివారి ప్రేమ ప్రవాహిని రథం ఊరేగింపు మహోత్స వాన్ని కన్నుల పండుగగా ఎంతో వైభవంగా శనివారం సాయి భక్తులు నిర్వహించారు అన్ని గ్రామాల గుండా ఈ రథం యాత్ర కొనసాగు తుండగా శనివారం ఎల్ కోట గ్రామానికి రథం రాగా సాయి భక్తులు మేళ తాళాలతో కలశాలతో ఎదురు వెళ్లి భక్తి శ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు కోమటి పేటలో గల సాయి మందిరం వరకు ఊరేగింపు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక హారతి ఇచ్చి ప్రసాద పంపిణీ సాయి సేవకులు చేసారు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్వామి వారి రథంను దర్శించి పూజలు చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతు మానవ సేవె పరమవదిగా జీవించి ప్రేమ జీవుల మధ్య ప్రేమ తత్వము యొక్క విశిష్టతను తెలిపి ప్రజల గుండెల్లో భగవంతుడిగా నిలిచిన సత్య సాయి ఎంతో గొప్పవారు అన్నారు. శ్రీనాథు పెదబాబు సంగం సతీష్ ఇతర సాయి భక్తులు పాల్గొన్నారు

## పిల్లలకు ఆటలు మనోవిలాసం పెంచుతుంది : వాణి

రామభద్రపురం, మే 3, ప్రభాతవార్త



శాఖా గ్రంధాలయం రామభద్రపురంలో వేసవి విజ్ఞాన తరగతుల కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థినీ విద్యార్థులు పుస్తక పఠనం చేయడం జరిగింది. తదుపరి విద్యార్థినులకు నృత్య పోటీలను నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెంచే కారమ్స్, లూడో, వైకుంఠ పాళీ వంటి ఆటలు ఆడుకోవటం జరిగింది

## దేశ అవసరాలు తీర్చేలా పరిశోధనలు ఉండాలి

### సెంచూరియన్‌లో పరిశోధన సమావేశం : ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు

నెల్లిమర్ల మే 3 ప్రభాతవార్త



దేశం, సమాజ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పరిశోధనలు జరపాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు పిలుపునిచ్చారు. శనివారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పరిశోధన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తరువాత సమాజంలో అనేక మార్పులు వచ్చాయన్నారు. పరిశోధకులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లపై పరిశోధనలు జరిపితే వారికి మంచి గుర్తింపుతోపాటు సమాజ అవసరాలు తీరుతాయని అన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ప్రతీ నియోజకవర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఈ.పార్క్ : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, మే 3, ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్ర భవిష్యత్తు కోసమే రాష్ట్ర రాజధానిని పునః ప్రారంభించామని, రాజధాని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి 58 వేల కోట్ల రూపాయలతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర రాజధానిని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రతీ నియోజకవర్గంలో గ్రామీణ, అర్బన్ ప్రాంతాలను ఎంపిక చేసి ఒక ఎం.ఎస్.ఎం.ఈ పార్కు ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని, దీని ద్వారా అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

## పొత్తు ధర్మానికి తూట్లు పొడుస్తున్నారు..

### -నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని ఆరోపణ

నెల్లిమర్ల, మే 3, ప్రభాతవార్త



ఎన్డీయే కూటమిలోని ఓ పార్టీకి చెందిన నాయకులు, కౌన్సిలర్లు పొత్తు ధర్మానికి తూట్లు పొడుస్తున్నారని నెల్లిమర్ల నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని ఆరోపించారు. పాలనలో అన్ని విషయాల్లోనూ తనను నియంత్రించేందుకు ఆ పార్టీ పట్టణ నాయకుడు ఒకరు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక బైరెడ్డి సూర్యనారాయణ కల్యాణ మండపంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నాలుగేళ్ళ పాటు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి చెందిన ఒక నాయకుడు పాలనా విషయాల్లో తలదూర్చి, తనను పూర్తిగా నియంత్రించారని ఆవేదన వ్యక్తంచేశారు. తాను జనసేన పార్టీలోకి మారిన తర్వాత కూటమి పార్టీకి చెందిన ఇంకో వ్యక్తి తనపై ఆధిపత్యం చెలాయిస్తున్నారని చెప్పారు. తాజాగా జరిగిన సమావేశంలో ప్రవేశపెట్టిన కల్యాణ మండపం విస్తరణ, పార్కు ప్రహరీ నిర్మాణం అంశాలను మెజారిటీ సభ్యులు వ్యతిరేకించారు కాబట్టి తాను తిరస్కరించినట్లు వివరించారు. వైసీపీ, టీడీపీ సభ్యులు కలిసి తనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతారని ఇటీవల జోరుగా ప్రచారం జరుగుతోందని, కూటమి ప్రభుత్వంలోని తనపై కూటమిలోని వేరే పార్టీ ఎలా అవిశ్వాసం పెడుతుందని సరోజిని ప్రశ్నించారు. పలు విషయాల్లో కమిషనర్‌తో తాను కుమ్మక్కయ్యానన్న ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. జనసేన పార్టీ నాయకులు మజ్జి రాంబాబు, బంగారు భానుప్రకాష్, బంగారు శంకరరావు, పలిశెట్టి దొరబాబు, సారిపల్లి శంకరరావు, పలని పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠ్య పుస్తకాల పంపిణీ

మక్కువ, మే 3, ప్రభాతవార్త



2025 -26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పుస్తకాలు స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శనివారం భద్రపరిచారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా మొత్తం ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు టెక్స్ బుక్స్16759 రాగా, నోట్ బుక్స్23972 వచ్చాయి అని ఎంఈఓ లు తెలిపారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభ తేదీ నాటికి మొత్తం పుస్తకాలు తరగతుల వారీగా పాఠశాలలకు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంఈఓలు సత్య నారాయణ, శ్యామ సుందరరావులు తెలిపారు. ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

## 121 ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు సిద్ధం

పాచిపెంట మే 3, ప్రభాతవార్త



మండలంలో మండలంలో 121 ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు 16, 759 పాఠ్యాంశ పుస్తకాలు, 23,972 నోట్ పుస్తకాలు 2025 26 సంవత్సరం గాను విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయని మండల ఇన్చార్జి విద్యాశాఖ అధికారి 1 పి.సత్యా నారాయన తెలిపారు. మండలంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ప్రాథమిక ఉన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఈ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి సుఫద వేసవి తరగతులు : శ్రీహరి శర్మ

లక్కవరపుకోట, మే 3, ప్రభాతవార్త



మండలములోని ఎల్ కోట మేజర్ పంచాయతీలో గల శ్రీ సీతారామ ఆలయ ప్రాణాంగనములో ఆదివారం నుంచి సుపద ఆశ్రమం ద్వారా వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ తెలిపారు ఈ తరగతులు ఉదయం 5.50 గంటల నుంచి 8.30 గంటల వరకు నిర్వహిస్తున్నామని భారతీయ సంస్కృతి సంప్రదాయ విలువలు మాతృ భాషా పరిరక్షణే ధ్యేయంగా సుపద సృష్టి కర్త ఆచార్య యూ వి ఏ ఎం రాజా మాస్టర్ ఆధ్వర్యములో 21 ఏండ్ల నుంచి ఈ సుపద స్వచ్ఛంద సేవాసంగం పని చేస్తుంది అని, విద్యార్థి దశనుంచే మన దేశం గొప్పదనాన్ని మన సంస్కృతి మన సనాతన ధర్మము యొక్క విశిష్టతను తెలిపి తద్వారా విద్యార్థులలో దేశ భక్తి నైతికతపై దృష్టి సారించి సంస్కారవంతమైన జీవితాన్ని గడిపేలా చేయాలనేది సుపద ఆశ్రమ సంకల్పముగా ఆయన పేర్కొన్నారు ఆదివారం నుంచి 1నుంచి పదవ తరగతి విద్యార్థులకు 4వ తేదీ నుంచి 25వ తేదీ వరకు యోగాసనాలు ప్రార్థన గీతాలు తెలుగు భాష నేర్చుకునే మెళుకువలు నేర్పించడం జరుగుతుంది అన్నారు

## ఘనంగా కామ్రేడ్ రెడ్డి శ్రీరామ్మూర్తి నాలుగో వర్ధంతి

పాచిపెంట, మే 3, ప్రభాతవార్త



మండలంలో గోగాడవలస పాంచాలి గ్రామాల్లో కామ్రేడ్ స్వర్గీయ రెడ్డి శ్రీరామ్మూర్తి నాలుగో వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం మండల సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళ నేత కొత్తకోట పార్వతీ సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు రెడ్డి శ్రీరామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ శ్రీ రామమూర్తి తనజీవితాంతం కార్మికులు పాటుఉద్యోగులు రైతులు వ్యవసాయ కార్మిక వర్గానికి సేవలు అందించారు .చెరకు రైతుల కోసం కృషి చేసారు బడిదేవర కొండ త్రవ్వకాలకు వెతిరేకంగా పోరాటం చేసి గిరిజనులకు జీవనాధారం కలిపించారు. తోటపల్లి పోరాటం ముందు ఉండి పోరాటం చేసి ప్రజలకు సేవ చేశారని అన్నారు. రెడ్డి శ్రీరామ్మూర్తి ఆశయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జోహార్ జోహార్ రెడ్డి శ్రీరామ్మూర్తి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మజ్జి గంగరాజు మహిళా సంఘం నాయకులు. తెలుగు గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సర్వపాడు కొండ కూనేరు రహదారి పరిశీలించిన డిఎఫ్ ఓ

కొమరాడ, మే 3, ప్రభాతవార్త



మండలంలో సర్వపాడు కొండకునేరు రహదారి ని పార్వతీపురం మన్యం జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసూన శనివారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన అటవీ అనుమతులు కోసం ఇంజనీరింగ్ అధికారులు ప్రపోజల్ పంపించి ఉన్నందున పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఈ రహదారి రిజర్వ్ ఫారెస్ట్ లో నిర్మించ వలసి ఉన్నందువల్ల ఉన్నతాధికారులకు నివేదిక అందించి తద్వారా అనుమతులు మంజూరు జరుగుతాయన్నారు. ఈ పరిశీలనలో అటవీ శాఖ సిబ్బంది,తోపాటు ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

4-5pg10ex R.qxd:4-5pg10ex R.qxd 1/1/02 6:02 AM Page 1



## ట్రై సిరీస్‌లో శ్రీలంక తొలి విజయం

### 5 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చిత్తు

**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో శ్రీలంక మహిళల జట్టు బోణీ కొట్టింది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో లంక 5 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేసింది. డెర్క్‌సెన్ (61), లారా (46) ఆ జట్టు ను ఆదుకున్నారు. లంక బౌలర్లలో మల్కి (4/50), విహంగ (3/41) రాణించారు. స్వల్ప ఛేదనను శ్రీలంక 46.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పూర్తి చేసింది. హర్షిత సమరవిక్రమ (77), కవిష (61) నాలుగో వికెట్‌కు 128 పరుగులు జోడించి లంక విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈటోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ



సౌతాఫ్రికాకు ఇది రెండో పరాభవం. మహిళల వన్డేల్లో శ్రీలంక తన నాల్గవ అత్యధిక పరుగుల ఛేజను పూర్తి చేసింది మరియు కొలంబోలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లో దక్షిణాఫ్రికాను వరుసగా రెండవ ఓటమికి గురి చేసింది. కవిషా దిల్హారి మరియు హర్షిత సమరవిక్రమ మధ్య రికార్డు స్థాయిలో 128 పరుగుల భాగస్వామ్యం, ఇద్దరూ అర్ధ సెంచరీలు చేయడంతో, పిచ్ మందగించడం మరియు స్పిన్నర్లు సమస్యలుగా ఇబ్బంది పడుతున్న దక్షిణాఫ్రికా జట్టుపై శ్రీలంక కార్యకలాపాలను నియంత్రించింది. పదిహేడేళ్ల వికెట్ కీపర్ కరాబో మెసో శ్రీలంక ఇన్నింగ్స్‌లో 14 ఓవర్ల తర్వాత అనారోగ్యంతో మైదానం నుండి నిష్క్రమించాల్సి వచ్చింది. ఇక ఎనిమిది ఓవర్లు బౌలింగ్ చేసి 34 పరుగులకు 1 వికెట్ తీసుకున్న సునే లూస్ తన మోకాలిని ట్విస్ట్‌లోకి లాక్కుని గాయాలపాలైంది, దీనితో ఆమె మైదానం నుండి బయటకు వెళ్లాల్సి వచ్చింది. శ్రీలంక జట్టులో అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ దేవ్మి విహంగా తొలి వన్డేలోనే మూడు వికెట్లు తీసిన రెండో ఆఫ్ స్పిన్నర్‌గా రికార్డు సృష్టించింది. రెండో మ్యాచ్ ఆడుతున్న మల్కి మదారా 50 పరుగులకు 4 వికెట్లు పడగొట్టింది.అన్నెరీ డెర్క్‌సెన్ తొలి వన్డే అర్ధ సెంచరీతో నిర్మించిన దక్షిణాఫ్రికా మొత్తం 235 పరుగులు, ఆటలో సగం వరకు పోటీతత్వంతో కనిపించింది, కానీ శ్రీలంక మూడో ఓవర్‌లో చమరి అథపత్తును కోల్పోయినప్పుడు, అది మ్యాచ్ విన్నింగ్ అయ్యే అవకాశం ఉందని అనిపించింది. దిల్హారి మరియు సమరవిక్రమ 21 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని నమోదు చేశారు.

## జింబాబ్వేతో టెస్టుకు ఇంగ్లండ్ జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో ఏకైక టెస్టు మ్యాచ్‌కు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తమ జట్టును ఖరారు చేసింది. ఈ నెల 22 నుండి 25 వరకూ సొంత గడ్డపై ఇంగ్లండ్-జింబాబ్వే మధ్య నాలుగు రోజుల టెస్టు మ్యాచ్ జరగనుంది. ఇదుకు సంబంధించి 13 మందితో కూడిన వివరాలను వెల్లడించింది. ఈ జట్టులో 27 ఏళ్ల పేసర్ సామ్ కుక్‌కు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కడం విశేషం. కుక్‌తో పాటు, జోర్డాన్ కాక్స్‌ను కూడా ఈ మ్యాచ్‌కు ఎంపిక చేసింది ఇంగ్లీష్ జట్టు సెలక్టర్లు జోష్ టంగ్‌ను కూడా తిరిగి తీసుకున్నారు. ఇక కౌంటీ క్రికెట్‌లో సామ్ కుక్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. నిలకడైన ఆటకు మారు పేరైన ఈ ఎస్సెక్స్ పేస్ బౌలర్ కౌంటీల్లో ఇప్పటికే 38 వికెట్లు తీశాడు. అలాగే ఇంగ్లండ్ లయన్స్ తరఫున ఆస్ట్రేలియా ఎ జట్టుతో మూడు మ్యాచ్‌లలో కలిపి సామ్ కుక్ 13 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు జోర్డాన్ కాక్స్ 2024లోనే ఆరంగేట్రం చేయాల్సింది. న్యూజిలాండ్‌తో నవంబర్ నాటి మ్యాచ్‌తో ఆడాల్సి ఉండగా, ప్రాక్టీస్ సెషన్‌లో కుడిచేతి బొటన వేలికి గాయమైంది. దీంతో అప్పుడు అవకాశం కోల్పోయిన అతడికి మళ్లీ సెలక్టర్లు పిలుపునిచ్చారు. జోష్ టంగ్ విషయానికి వస్తే 2023లో ఆస్ట్రేలియాతో యాషెస్ సిరీస్‌లో భాగంగా లార్డ్స్ టెస్టు తర్వాత మళ్లీ జాతీయ జట్టుకు ఆడ లేదు. ఇంగ్లండ్ జట్టులో బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, జామీ స్మిత్ (వికెట్ కీపర్). జోర్డాన్ కాక్స్ (వికెట్ కీపర్), సామ్ కుక్, గస్ అట్కిన్సన్, షోయబ్ బషీర్, మాథ్యూ పాట్స్, జోష్ టంగ్ ఉన్నారు.




### ఆర్టిస్టిక్ ఛాంపియన్‌షిప్‌లో..



## తెలంగాణ అమ్మాయి నిష్కకు రజతం

**న్యూఢిల్లీ:** పుణే వేదికగా జరుగుతున్న జాతీయ జూనియర్, సీనియర్ ఆర్టిస్టిక్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ జిమ్నాస్ట్ నిష్క అగర్వాల్ సత్తాచాటింది. జాతీయ సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ ఆల్‌రౌండ్ విభాగంలో హైదరాబాద్ అమ్మాయి నిషిక అగర్వాల్ రజతంతో మెరిసింది. ఈ పతకంతో ఆసియా జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌కు కూడా నిషిక అర్హత సాధించింది. పుణేలో జరిగిన ఈ పోటీల్లో నిషిక 43.750 స్కోరుతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆసియా చాంపియన్‌షిప్ వచ్చే నెల 12 నుంచి 15వ తేదీ మధ్య కొరియాలో జరగనుంది. ఇదే విభాగంలో సమంత (రైల్వేస్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్, 43.900), స్నేహ తరియాల్ (ఢిల్లీ, 43.750) వరుసగా ఒకటి, మూడు స్థానాలు దక్కించుకున్నారు. జాతీయ టోర్నీలో రాణించడం ద్వారా కొరియా వేదికగా జూన్ 12 నుంచి మొదలయ్యే ఏషియన్ చాంపియన్‌షిప్ టోర్నీకి నిష్క ఎంపికైంది.

# ఐపిఎల్25లో సమ్‌థింగ్ స్పెషల్

### తొలుత సెంచరీ.. ఆపై డకౌట్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025లో 52 మ్యాచ్‌లు పూర్తవడంతో, ప్లేఆఫ్స్‌కు చేరుకునే జట్లపై ఉత్సుకత పెరిగింది. ఇదే సమయంలో ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు నలుగురు ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ సెంచరీలు సాధించడం విశేషం. ఈ 18వ సీజన్‌లో ఇప్పటి వరకూ సెంచరీ సాధించాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 106 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఇది తొలి సెంచరీ. కానీ, తర్వాతి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ గోల్డెన్ డక్‌కు బలయ్యాడు. అలాగే, కిషన్ బాట్ సెంచరీ చేసినప్పటి నుంచి మౌనంగా ఉన్నాడు. పంజాబ్ కింగ్స్ యువ బ్యాట్స్‌మన్ ప్రియాంష్ ఆర్య ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో


జరిగిన మ్యాచ్‌ల్లో యువ భారత క్రికెటర్లు అద్భుతంగా రాణిస్తుండగా, పలు చిరస్మరణీయ సంఘటనలు కూడా జరిగాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 4 సెంచరీలు నమోదయ్యాయి. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే, ఈ నాలుగు సెంచరీలూ వివిధ జట్లకు చెందిన నలుగురు ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్స్ సాధించారు. వారిలో, జీరోతో ప్రత్యేక సంబంధం ఉన్న ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లు కూడా ఉన్నారు. ఈ సీజన్‌లో ఇషాన్ కిషన్, ప్రియాంష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మల సెంచరీలు హైలైట్స్‌గా నిలిచినప్పటికీ, ఈ సెంచరీల తర్వాత లేదా అంతకు ముందు డకౌట్‌గా అవుట్ కావడం యాదృచ్ఛికం. సన్‌రైజర్స్ హైదరాబాద్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మతో పాటు, పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రియాంష్ ఆర్య, రాజస్థాన్ రాయల్స్ 14 ఏళ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కూడా ఈ సీజన్‌లో సెంచరీలు సాధించారు. ఈ ఆటగాళ్ళు సెంచరీ చేయడానికి ముందు లేదా తర్వాత డకౌట్ అయ్యారు. తొలిసారి సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్న ఇషాన్ కిషన్ తన తొలి మ్యాచ్ లోనే ఉన్నాడు. తన తొలి ఐపీఎల్ సీజన్‌లోనే సెంచరీ సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ సీజన్‌లో మూడో మ్యాచ్‌లో, రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రియాంష్ ఆర్య గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన తదుపరి మ్యాచ్‌లో, ప్రియాంష్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి, 42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో 103 పరుగులు చేశాడు. ఈ సెంచరీ తర్వాత కూడా ప్రియాంష్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తూనే ఉంది. ఐపీఎల్‌లో ఆడిన అతి పిన్న వయస్కుడైన క్రికెటర్‌గా రికార్డు సృష్టించిన రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ తన మూడో మ్యాచ్‌లోనే సంచలన సెంచరీ సాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ కేవలం 38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్లతో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీనితో, అతను ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన తొలి భారతీయుడిగా నిలిచాడు. అంతేకాకుండా, ఈ సెంచరీ ఐపీఎల్ చరిత్రలో రెండవ వేగవంతమైన సెంచరీగా కూడా నిలిచింది. కానీ ఈ సెంచరీ తర్వాత, ముంబై ఇండియన్స్‌తో జరిగిన తదుపరి మ్యాచ్‌లో అతను డకౌట్ అయ్యాడు.

# అమెరికాతో భారత్ ఢీ

### అక్టోబరు నుండి చెస్ టోర్నమెంట్

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది భారత్, అమెరికా దేశాల మధ్య చెస్ టోర్నమెంట్ జరగనుంది. ఇరు దేశాలకు చెందిన టాప్ స్టార్ ప్లేయర్లు ఒదరూ ఈ టోర్నీలో పాల్గొనున్నారు. దీనికి సంబంధించిన డ్రా తదితర వివరాలను నిర్వాహకులు వెల్లడించారు. అక్టోబరు 4న అర్లింగ్టన్‌లోని ఇ స్పోర్ట్స్ స్టేడియాంలో ఈ చెస్ టోర్నమెంట్ పోటీలు జరుగనున్నాయి. ఇరు దేశాల నుండి ఐదుగురు ఆటగాళ్లు చొప్పున ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటారు. క్లాసికల్ ఫార్మాట్‌లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ భారత్ జట్టుకు నాయకత్వం వహించి ముందుండి నడిపించనున్నాడు. అమెరికన్ సూపర్ గ్రాండ్ మాస్టర్ హికారు నకమురను గుకేశ్ ఢీ కొంటాడు. గుకేశ్‌తో పాటు, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేసి అర్జున్, సాగర్ షా, ఎథన్ వాజ్‌తో పాటు, భారత్ మహిళా ప్లేయర్, అంతర్జాతీయ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్‌లు బరిలో ఉన్నారు. మొదటి బోర్డులో గుకేశ్, నకమురా తలపడనుండగా, రెండో బోర్డులో అర్జున్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాను ఎదుర్కొంటాడు. ఇక మూడో బోర్డులో సాగర్ షా, లెవి రొజ్మన్ పోటీపడనుండగా, మిగిలిన పోటీల్లో దివ్యతో కారిస్సా యిప్, ఎథన్ వాజ్‌తో టాని టొలువా అద్యూమి తలపడతారు. కాగా టోరఈనన నిబంధనల విషయానికి వస్తే బోర్డులోని ఇరు ఆటగాళ్ల మధ్య ఐదు రౌండ్ల గేమ్‌లు జరుగుతాయి. పది నిముషాల్లో గేమ్‌ను ముగించాల్సి ఉంటుంది. అప్పటికీ డ్రా అయితే మరో 5 నిముషాల ఆటను కొనసాగిస్తారు. షూటౌట్‌కు వస్తే మరో నిముషం అదనంగా కేటాయిస్తారు. అప్పటికీ సమ ఉజ్జీలుగా నిలిస్తే మాత్రం విజేత తేలేంత వరకూ పోటీ కానసాగుతుంది.

# యుపిఐ సేవల్లో మరింత వేగం

**ముంబై, మే 3:** దేశంలో పెరిగిన యూపీఐ లావాదేవీల నేపథ్యంలో వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి, అలాగే జాప్యాలను తగ్గించడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక చర్యలు తీసుకుంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలకు సంబంధించిన రెస్పాండ్ సమయాన్ని కఠినతరం చేసింది. ఇటీవల జారీ చేసిన సర్క్యులర్‌లో జూన్ 16, 2025 నుంచి వివిధ యూపీఐ సేవలలో వేగవంతమైన ప్రాసెసింగ్ ప్రమాణాలను అమలు చేయాలని ఎన్‌పీసీఐ బ్యాంకులు, చెల్లింపు యాప్‌లను ఆదేశించింది. చెల్లింపు ప్రాసెసింగ్, లావాదేవీల ధ్రువీకరణ, రివర్సల్స్‌లో జాప్యాలను తగ్గించడం ఈ చర్య లక్ష్యం. ముఖ్యంగా లావాదేవీ స్థితిని తనిఖీ చేయడానికి గతంలో 30 సెకన్ల సమయం ఉండగా దాన్ని 10 సెకన్లకు తగ్గించారు. లావా దేవీ రివర్స్ చేయడానికి గతం లో 30 సెకన్ల సమయం ఉండగా దాన్ని కూడా 10 సెకన్లకు తగ్గించారు. అలాగే యూపీఐ ఐడీను ధ్రువీకరిం చడానికి గతంలో 15 సెకన్ల సమయం ఉండగా దాన్ని కూడా 10 సెకన్లకు తగ్గించారు. ఏప్రిల్ 12న యూపీఐ లావా దేవీలకు చాలా అంతరాయం కలిగింది. ముఖ్యంగా ఎన్‌పీసీఐ సాంకేతిక సమస్యల కారణంగా పాక్షిక లావాదేవీ వైఫల్యాలను అంగీకరించింది. అలాగే త్వరిత పరిష్కారానికి హామీ ఇచ్చింది.




ఏప్రిల్ నెలలో దేశంలో రోజువారీ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు 600 మిలియన్ల మార్కును చేరుకున్నాయి. ఈ నెలలో 596 మిలియన్ల లావాదేవీలను నమోదు చేసింది. మార్చిలో ఇది 590 మిలియన్లు దాటిందని ప్రభుత్వం తెలుపుతుంది. యూపీఐ మార్చి, ఏప్రిల్ నెలల్లో అనేక అంతరాయాలను ఎదుర్కొంది.అందువల్ల జీపే, ఫోన్‌పే వంటి యాప్‌లలో తీవ్రమైన అంతరాయాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా మార్చి 26, ఏప్రిల్ 1, ఏప్రిల్ 12 తేదీల్లో వినియోగదారులకు పెద్ద అంతరాయాలు సంభవించాయి. నెలవారీ డిజిటల్ లావాదేవీల్లో దాదాపు రూ. 25లక్షల కోట్లను ప్రాసెస్ చేసే వ్యవస్థలోని కొన్ని ఇబ్బందులను ఈ అంతరాయాలు బయట పెట్టా యి.

## ప్రపంచంలోనే పెద్ద బ్యాంకులు ఇవే..

**న్యూఢిల్లీ, మే 3:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మూలం బ్యాంకులే. ఆర్థికపరమైన పరిణామాలన్నీ బ్యాంకుల ద్వారానే జరుగుతాయి. అప్పు కావాలన్నా, సంపాదించిన సొమ్ము దాచుకోవాలన్నా అన్నింటికీ బ్యాంకులే ఆధారం. లక్ష కోట్ల డాలర్ల విలువైన ఆస్తులను నిర్వహించే సంస్థలతో ప్రపంచ బ్యాంకింగ్ పరిశ్రమ ఆధిపత్య ఉనికిని కొనసాగిస్తోంది. స్టాటిస్టా నివేదిక ప్రకారం 2025 నాటికి ఈ రంగం నికర వడ్డీ ఆదాయం 8.94 లక్ష కోట్ల డాలర్లకు పెరుగుతుందని అంచనా. మార్కెట్ కేపిటలైజేషన్ పరంగా అమెరికాకు చెందిన జెపి మోర్గాన్ ఛేజ్ ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు. మొత్తం ఆస్తులపరంగా ఇది అమెరికాలో అతి పెద్ద బ్యాంకు. ఈ ర్యాంకింగ్స్‌లో అమెరికన్ బ్యాంకులు ఆధిపత్యం కొనసాగిస్తుండగా, చైనా బ్యాంకులు టాప్ టెన్‌లో నాలుగింటిని ఆక్రమించాయి. ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా ఆసియాలోనే అతిపెద్దదిగా అవతరించింది. మార్కెట్ కేపిటలైజేషన్ పరంగా టాప్ 10 బ్యాంకులలో ఓ భారతీయ బ్యాంకు కూడా చోటు దక్కించుకుంది. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌తో విలీనం తర్వాత భారత్‌కు చెందిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు భారతదేశంలో అతిపెద్ద బ్యాంకుగా, ప్రపంచవ్యాప్తంగా పదో అతిపెద్ద బ్యాంకుగా మారింది. 2025 మే 2 నాటికి ఇది




184.44 బిలియన్ డాలర్లు అంటే రూ.1,553,706 కోట్లుగా మార్కెట్ టర్నోవర్ కలిగి ఉంది. జెపి మోర్గాన్ ఛేజ్ రూ.57,80,495 కోట్లు, ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా రూ.2,696,421 కోట్లు, బ్యాంకు ఆఫ్ అమెరికా రూ.2,549,084కోట్లు, అగ్రికల్చరల్ బ్యాంకు ఆఫ్ చైనా రూ.2,163,540 కోట్లు, వెల్స్ ఫార్గో రూ.1,968,702 కోట్లు, చైనా కన్‌స్ట్రక్షన్ బ్యాంకు రూ.1,8,24,265 కోట్లు, బ్యాంకు ఆఫ్ చైనా రూ.1,745,070 కోట్లు, హెచ్‌ఎస్‌బిసి రూ.1,660,165కోట్లు, మోర్గాన్ స్టాన్లీ రూ.1,580,581కోట్లు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రూ.1,553,706 కోట్లుగా ఉన్నాయి.

## ఈక్విటీలకు రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత వార్నింగ్!

**ముంబై, మే 3:** స్టాక్ మార్కెట్లలో చాలా మంది పెట్టుబడులు పెడుతుంటారు. డబ్బులు ఎక్కువ సంపాదించాలనే ఆశతో స్టాక్స్‌పై సరైన అవగాహన లేకపోయినా భారీగా డబ్బులు పెట్టుబడిగా పెడుతుంటారు. అలాంటి వారికే కాక.. స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేసే అందరికీ ఒక షాకింగ్ న్యూస్ చెప్పారు రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి. సమీప భవిష్యత్తులో స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతాయని అన్నారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళన చెందకుండా దీన్నో అవకాశంలా భావించాలని కూడా అంటున్నారు. ఇటీవలె ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు అందులో పలు విషయాలపై స్పందించారు.



నిరుద్యోగ భయం ప్రపంచవ్యాప్తంగా వైరస్ లాగా ఎలా వ్యాపిస్తుందో వివరించారు. జాగ్రత్తగా ఉండండి అని చెబుతూ నేటి ప్రపంచ ఆర్థికవ్యవస్థలో నిరుద్యోగ సమస్య వాస్తవికత గురించి చెప్పారు. రానున్న మహా మాంద్యం గురించి హెచ్చరించిన తన మునుపటి పుస్తకాన్ని ప్రస్తావిస్తూ పుస్తకంలో తాను పేర్కొన్నట్లు జరగకపోతే మంచిదని అన్నారు. నా అంచనా ప్రకారం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. స్టాక్ మార్కెట్లు క్రాష్ అవుతాయి. అందుకు భయపడొద్దు.. సిద్ధంగా ఉండాలి. దాన్ని ఒక అవకాశంలా భావించాలని అంటూ వెల్లడించారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని తిప్పికొట్టడానికి, దానిని సంక్షోభం కంటే కూడా ఒక అభ్యాస అవకాశంగా మార్చడానికి తాను ఒక మార్గాన్ని కనుగొన్నానని ఆయన తెలిపారు. సంక్షోభ సమయంలో తెలివిగా పెట్టుబడి పెట్టాలని అన్నారు. మార్కెట్ పతన సమయంలో నిజమైన ఆస్తులు అమ్మకానికి వస్తాయంటూ పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక అంశాలు స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపుతాయి కనుక మార్కెట్‌అల్లకల్లోల స్థితిలో పానిక్ సెల్లింగ్ ఒక సాధారణ విషయం అని అన్నారు. బిట్‌కాయిన్ ధర 300 డాలర్లకు పడిపోతే బాధపడతారా? సంతోషిస్తారా? అని ప్రశ్నిం చారు. అలా జరిగితే అది పెట్టుబడి పెట్టేందుకు ఒక చక్కటి అవకాశం అన్నారు. మీరు కొనుగోలు చేసినప్పుడు లాభంవస్తుంది, అమ్మినప్పుడు కాదు అని అని రాబర్ట్ అన్నారు. అయితే తాను ఈ పోస్ట్ చేయడానికి ఒక కారణం ఉందని రాబర్ట్ వెల్లడించారు. తన ప్రేక్షకులను ఆర్థికమాంద్యం గురించి సిద్ధంగా ఉంచాలని ఈ పోస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఆ మహా ఆర్థిక మాంద్యం ఆల్రెడీ మొదలైంది అని కూడా ఆయన తెలిపారు.

## విద్యుత్ వాహనాల మార్కెట్లో టివిఎస్ హవా

**ముంబై, మే 3:** ఏప్రిల్ 2025 నాటికి భారతదేశ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లో టీవీఎస్ మోటార్ అగ్రగామిగా అవతరించింది. గతంలో అగ్రస్థానంలో బజాజ్ ఆటో, ఓలా ఎలక్ట్రిక్‌లను అధిగమించి మరీ టీవీఎస్ ఈ స్థానానికి చేరింది. గత నెలలో టీవీఎస్ 19,736 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 154 శాతం సూచిస్తుందని, అలాగే పెరుగుదల 22 శాతం మార్కెట్ వాటాతో ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఓలా ఎలక్ట్రిక్ 19,709 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరం కంటే 42 శాతం తగ్గుదల, 21 శాతం మార్కెట్ వాటాతో కలిగి ఉంది. అలాగే బజాజ్ ఆటో 151 శాతం వృద్ధిని సాధించి 19,001 యూనిట్లకు చేరుకుంది. అలాగే 21 శాతం మార్కెట్ వాటాను పొందింది. అలాగే ఇటీవల అమ్మకాల్లో వృద్ధిని చూపుతున్న ఏథర్ ఎనర్జీ ఈవీ స్కూటర్ల అమ్మకాలు 31 శాతం పెరిగి 13,167 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 14 శాతం మార్కెట్‌వాటా ఏథర్ పొందింది. అలాగే హీరో మోటోకార్ప్ 6,123 యూనిట్లు అమ్ముడుపోయి 7 శాతం మార్కెట్ వాటాతో 540 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఓలా ఎలక్ట్రిక్ నెలనెలా తన మార్కెట్ వాటాను పెంచుకున్నప్పటికీ అమ్మకాలు తగ్గడానికి పెరిగిన పోటీ, వ్యూహాత్మక మార్పులే కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్‌అగర్వాల్ నేతృత్వంలోని కంపెనీ మహారాష్ట్రతో సహా అనేక రాష్ట్రాల్లో ట్రేడ్ సర్టిఫికెట్లు, వాహన రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఉల్లంఘనల కారణంగా గణనీయమైన నియంత్రణ పరిశీలనలో ఉంది. ముఖ్యంగా చాలా వరకు షోరూమ్‌లను మూసేసే పరిస్థితికి వచ్చింది. అయితే మహారాష్ట్రలోని 100 కి పైగా షోరూమ్‌లను మూసివేయాలని ఆదేశించిందని వార్తలు గుప్పుమన్నాయి. అయితే అధికారిక నోటీసు గురించి తమకు తెలియదని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. అలాగే టీవీఎస్, బజాజ్, ఏథర్ వంటి ఈవీ స్కూటర్లకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఓలా అమ్మకాల్లో వెనుకబడింది. టీవీఎస్ ఏప్రిల్ నెలలో అత్యుత్తమ అమ్మకాలను సాధించి మొదటిసారిగా మార్కెట్‌లో అగ్రస్థానంలో నిలిచింది. బజాజ్ ఆటోపనితీరు దాని చేతక్ ఈస్కూటర్‌కు సంబంధించిన అమ్మకాలతో బలపడింది. ఈ కంపెనీ క్యూ4 2025ఆర్థిక సంవత్సరంలో అమ్మకాల్లో అగ్రస్థానంలో నిలిచింది.



# వాణిజ్యం


## ఐఒసి స్టాక్‌లో పెట్టుబడితో రాబడుల వెల్లువ..

**ముంబై, మే 3:** అధిక రాబడి అవకాశాల కోసం చూస్తున్న పెట్టుబడిదారులు ప్రభుత్వ మద్దతు ఉన్న స్టాక్‌ను ఎంచుకోవడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కేవలం ఒక నెలలోనే 49 శాతం వరకు రాబడిని అందించిందని వివరిస్తున్నారు. ఈ కంపెనీ మార్చి త్రైమాసికంలో బలమైన పనితీరుతో మెరుగైన రాబడిని అందించింది. ముఖ్యంగా దాని శుద్ధి విభాగంలో ఇది లాభాలను, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని గణనీయంగా పెంచింది. ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌ను 34 మంది విశ్లేషకులు కవర్ చేస్తున్నారు. వారిలో 22 మంది దీనికి కొనుగోల్లు రేటింగ్ ఇచ్చారు. ఏప్రిల్‌లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 10 డాలర్లు తగ్గితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇండియన్ ఆయిల్ ఇన్వెంటరీ నష్టానికి దారితీయవచ్చని ఓ ప్రముఖ పరిశోధన సంస్థ తన నివేదికలో పేర్కొంది. రిఫైనింగ్ మార్జిన్‌లో కొంత బలహీనత ఉన్నప్పటికీ ఈ కంపెనీ మార్కెటింగ్ మార్జిన్‌లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. మార్చి త్రైమాసికఫలితాల తర్వాత నిర్వహణ లాభం అంచనాలు వరుసగా 15 శాతం నుంచి 17 శాతం వరకు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ కూడా ఈ స్టాక్‌కు కొను గోలు రేటింగ్ ఇచ్చి దాని ప్రస్తుత ధర కంటే దాదాపు 49శాతం ఎక్కువ ధరను రూ.205గా నిర్ణయించింది. ఇండియన్ ఆయిల్ స్టాక్‌ను వ్యూహాత్మక ఆట్టగా మోర్గాన్ స్టాన్లీ కంపెనీ అభివర్ణించింది. ఈ స్టాక్ రాబోయే 30 రోజుల్లో గణనీయమైన లాభాలను అందిస్తుందని పేర్కొంటుంది.



## స్కైప్ సేవలకు మైక్రోసాఫ్ట్ స్వస్తి..

**న్యూఢిల్లీ, మే 3:** ప్రముఖ టెక్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్‌కు చెందిన వీడియో కాలింగ్ ప్లాట్‌ఫామ్ స్కైప్ సేవలకు శాశ్వతంగా నిలిచిపోతున్నాయి. ఈ నెల 5 నుంచి స్కైప్ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది.ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన స్కైప్‌కు కరోనా తర్వాత ఆదరణ తగ్గడం, మార్కెట్లో పోటీగా మెరుగైన ఇతర ప్రత్యామ్నాయాలు రావడంతో సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దీనిని వాడుతున్న యూజర్లు టీమ్స్‌కు మారాల్సి ఉంటుందని తెలిపింది. 2003లో తొలుత తన సేవలను ప్రారంభించిన స్కైప్, వీడియో కాలింగ్ ఇన్ స్టంట్ మెసేజింగ్‌లో విప్ల వాత్మక మార్పులు తీసుకొచ్చింది. 2011లో దీనిని మైక్రోసాఫక్ట్ కొనుగోలు చేసింది. 2017లో మైక్రోసాఫ్ట్ టీమ్స్‌ను లాంచ్‌చేసింది. నాటి నుంచి స్కైప్ అంతర్గతంగా పోటీ ఎదుర్కొంటుంది. అలాగే మెసేజింగ్, వీడియో కాల్స్ ఇతర సర్వీసుల కోసం టీమ్స్‌ను ప్రాథమిక కేంద్రంగా సంస్థ పూర్తిగా దృష్టిపెడుతోంది. స్కైప్ నుంచి టీమ్స్‌కు మైగ్రేట్ అయ్యేందుకు మైక్రోసాఫ్ట్ యూజర్లకు చాలా నెలల సమయం ఇచ్చింది. టీమ్‌ల్లోకి లాగిన కావడానికి ఇప్పటికే ఉన్న స్కైప్ ఐడీలను ఉపయోగించవచ్చని తెలిపింది. ఇది యూజర్ ట్రాన్స్‌పర్మేషన్‌ను సులభరతం చేసింది. చాట్ హిస్టరీలు, కాంటాక్ట్‌లను నిరాటంకంగా టీమ్స్‌కు బదిలీ చేస్తామని మైక్రోసాఫ్ట్ హామీ ఇచ్చింది. కాగా మార్కెట్లో టీమ్స్‌కు కూడా ప్రత్యామ్నాయాలున్నాయి. యూజర్లు వీడియో కాలింగ్ ఫీచర్లను




అందించే గూగుల్ మీట్, జూమ్ లేదా వాట్సాప్ వంటి సర్వీసులు ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.